


www.voodyam.com
Estd :1999

# వృదయం

సోమవారం, నవంబర్ 10, 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :246 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal




## 2034 వరకు
# మాదే అధికారం

- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌దే విజయం
- అక్కడ బీజేపీకి డిపాజిట్ గల్లంతవుతుంది
- గుజరాత్‌కు గులాంగిరీ చేస్తోన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- కేసీఆర్ పాలన అన్నింటిలోనూ విఫలమైంది
- మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సీఎం రేవంత్
- బీఆర్ ఎస్, బీజేపీపైన తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు



హైదరాబాద్, నవంబర్ 09 (వృదయం ప్రతినిధి): తెలంగాణలో 2034 వరకు తమదే అధికారమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2029లో జమిలీ ఎన్నికలు వస్తాయంటూ ఆయన జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ ఎస్ ఓడిపోవటం ఖాయమనీ, అక్కడ బీజేపీకి డిపాజిట్ గల్లంతవుతుందని హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను అడ్డుకుంటూ గుజరాత్‌కు గులాంగిరీ చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆయన బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సావాసం చేస్తున్నారనీ, ఈ సావాస దోషం వల్ల కిషన్ రెడ్డి రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలన అన్నింటిలోనూ విఫలమైందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమానికి సీఎం రేవంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్, బీజేపీలపైన ఆయన నిప్పులు చెరిగారు. మాజీ సీఎం కేసీఆర్ పైన, ఆయన కుమారుడు, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పైన, మాజీ మంత్రి హరీష్‌రావుపైన, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపైన... రేవంత్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి విధానాలను తాము కొనసాగిస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఐటీ, ఫార్మా రంగాలను వారు ఎంతో ప్రోత్సహించారని చెప్పారు. "జీసీసీలు, డేటా సెంటర్లకు హైదరాబాద్ హబ్‌గా మారింది. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి పునాది వేసిన ఐటీ రంగం నగర అభివృద్ధికి కీలకంగా మారింది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వచ్చిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్‌ఆర్ కూడా కీలకంగా మారాయి. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల నిర్ణయాలు హైదరాబాద్ అభివృద్ధికి బాటలు వేశాయి. గతంలో కాంగ్రెస్ హయాంలోనే అనేక కేంద్ర సంస్థలు నగరంలో ఏర్పాటయ్యాయి. దేశానికి వచ్చిన వాటిలో 70 శాతం ఇక్కడికే వచ్చాయి. ప్రపంచాన్నే శాసించే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి. నగరం నాలెడ్జ్ సిటీగా మారిందంటే అందుకు గతంలో కాంగ్రెస్ సీఎంలు తీసుకున్న నిర్ణయాలే కారణం. అభివృద్ధి మాత్రమే కాదు.. సంక్షేమంలోనూ వారు తమదైన ముద్ర వేశారు. 2004-2014 మధ్య కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉంటూ హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేశాయని తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసిందని సీఎం తెలిపారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి 4 కోట్ల మంది ప్రజలకు ఇచ్చింది. భారత రాష్ట్ర సమితి హయాంలో రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారు. వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా అన్ని రంగాల్లోనూ విఫలమయ్యారు. కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా? కాళేశ్వరం లేకుండానే మా ప్రభుత్వం అత్యధికంగా వరి పంటను ఉత్పత్తి చేసింది. గత పాలకులు ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులన్నీ పెండింగులోనే పెట్టారు. ఎలాంటి ప్రయోజనం లేని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం మాత్రమే కేసీఆర్ పూర్తిచేశారు. కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతివ్వలేదని వివరించారు. కేటీఆర్ జీవితంలోనే అధికారం అనే రేఖ లేదని రేవంత్ ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. కుమారుడి విషయంలో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని వ్యాఖ్యానించారు. కేటీఆర్ దశే బాగాలేకపోతే కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ఏం లాభం? కేటీఆర్ ఎన్నికల ప్రచారం పుష్ప సినిమాలో శ్రీలీల ఐటమ్‌సాంగ్‌ను గుర్తుకు తెస్తోంది. 3 నెలలు అవుతున్నా కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వలేదు. కేసీఆర్ పెట్టిన ఏ పథకాన్ని కూడా నేను రద్దు చేయలేదు. వాటిని కొనసాగిస్తూ అదనంగా అనేక కొత్తపథకాలు తీసుకొచ్చాను. ఎస్సీ వర్గీకరణపై ఎవరూ చేయని సాహసం చేశాను. వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపాను. దేశంలో ఎవరూ చేయని కులగణనను రాష్ట్రంలో చేసి చూపించాను. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించాను. మహిళలకు ఉచిత ప్రయాణం సహా అనేక ఎన్నికల హామీలు నెరవేర్చానని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు గుజరాత్ తరలి వెళ్లేందుకు భాజపా నేతలు కృషి చేస్తున్నారని సీఎం విమర్శించారు. సెమీ కండక్టర్ల కంపెనీ ఆ రాష్ట్రానికి తరలించేందుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి యత్నిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి, భాజపాది ఫెవికాల్ బంధం. కాళేశ్వరం విచారణను సీబీఐకి అప్పగించాం. ఇప్పటి వరకు విచారణ ఎందుకు ప్రారంభించలేదు? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో డిపాజిట్ తెచ్చుకుంటే భాజపా దేశం మొత్తం గెలిచినట్లే. మరో 8 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. నేను చెప్పేది రాసి పెట్టుకోండి.. 2034 జూన్ వరకూ కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది"అని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు.

# కొల్లూరు కాలనీవాసులకు 24గంటల్లో హామీలు నెరవేర్చాం

- త్వరలో మరిన్ని సమస్యల పరిష్కారం
- కాంగ్రెస్ పాలనకు ఇది నిదర్శనం
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్‌లి : కొల్లూరు కాలనీ వాసులకు వారం రోజుల క్రితం ప్రభుత్వ పక్షాన ఇచ్చిన హామీలను 24 గంటలు తిరక్కముందే అమలు చేయడం ప్రారంభించామని ఇది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనాదక్షతకు నిదర్శనమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు సంగారెడ్డి జిల్లా కొల్లూరు కాలనీలో సుమారు 16 వేల కుటుంబాలకు చెందిన 48 వేలకు పైగా ప్రజలు నివసిస్తున్నారు. వారం రోజుల క్రితం ఈ కాలనీని సందర్శించిన మంత్రి పొంగులేటి , ఇతర మంత్రుల ఇచ్చిన హామీ నేపథ్యంలో ఆదివారం నాడు మరో సమావేశం నిర్వహించారు సమావేశంలో సహచర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్,ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ్ సహాయం రఘుకుమార్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి ,హౌ కౌన్సిలర్ భరత్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కొల్లూరు 2 బిహెచ్‌కే కాలనీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని వారం రోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం కాలనీ వాసుల చాలా సమస్యలను 24 గంటల్లోనే పరిష్కరించామని వివరించారు. కాలనీలో సన్నబియ్యం తీసుకునే లబ్ధిదారుల కోసం రేషన్ షాపు, కాలనీలోపలకి ఆర్టీసీ బస్సులు వచ్చేలా ఏర్పాటు చేశామన్నారు. కాలనీవాసుల రక్షణ కోసం శాశ్వత పోలీస్ స్టేషన్ నిర్మాణం నిర్మాణం చేపట్టాం. అంతేగాక 24 గంటల్లోనే తాత్కాలికంగా ఔట్ లెట్ పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలోనే ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నాం. అత్యవసర కోసం రెండు అంబిలెన్స్ లను అందించామని తెలిపారు. కాలనీలో స్పీడ్ బ్రేకర్లు, సెంట్రల్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేస్తామని , శ్మశానవాటిక ఏర్పాటుకు చర్యలు మొదలయ్యాయని తెలిపారు. కాలనీలో అరులైన పేదలందరికీ గృహ జ్యోతి పథకం కింద 200 వరకు యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తామని వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ తీసుకునే విధంగా వచ్చే నెల నుంచి ఇక్కడే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కాలనీలో షాపుల ఏర్పాట్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని చెబుతూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే కాలనీవాసులు కమిటీని వేసుకోవాలని మంత్రి పొంగులేటి పునరుద్ఘాటించారు.



# టెలివిజన్ కార్మికులకు అండగా ఉంటాం

## సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం - మంత్రి శ్రీధర్ బాబు




హైదరాబాద్, నవంబర్ 09 (వృదయం ప్రతినిధి): టెలివిజన్ కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఆదివారం బేగంపేట్ లోని హరిత ప్లాజా హెూటల్ లో "తెలంగాణ టెలివిజన్ డెవలప్ మెంట్ ఫోరం" ఆధ్వర్యంలో నిర్వహించిన "కార్తీక మాస ఆత్మీయ సమ్మేళనం''కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు "ఎంటర్‌టైన్‌మెంట్ రంగం" కీలక చోదక శక్తిగా మారిందని, ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించేందుకు టెలివిజన్ కార్మికులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ రంగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ సమయం, సందర్భం లేకుండా ఎంతో కష్టపడతారని, వారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. రాష్ట్రంలో టెలివిజన్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ముఖ్యంగా కార్మికుల ఆర్థిక, సామాజిక భద్రతా సమస్యలపై తమ ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉందన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని, వారి పట్ల సీఎం రేవంత్ రెడ్డి అత్యంత సానుకూలంగా ఉన్నారని వివరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సంఘం ప్రతినిధులు సురేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి

౦-ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను దారి పొడవునా ప్రజలను కలుస్తూ.. వారితో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. మోతినగర్ వీధుల్లో తిరుగుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు ఆయన వివరించారు.

ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ప్రజలతో మాట్లాడుతూ మీరు వేసే ఓటుతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యం అవుతుందని చెప్పారు.

మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారం చూపిస్తాన్నారు. తాము వేసే ప్రతి అడుగు భావితరాల భవిష్యత్తు, రాష్ట్రాభివృద్ధి కోసమేనని భట్టి విక్రమార్క చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న నవీన్ యాదవ్ ను ఇక్కడ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉప ఎన్నిక రోజు తప్పని సరిగా ప్రతి ఓటరు.. తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# చికెన్ నెక్ సమీపంలో 'ఐఏఎఫ్' విన్యాసాలు.

ఈశాన్య భారత్‌లో వాయుసేన మొట్టమొదటి పూర్తిస్థాయి వైమానిక ప్రదర్శన నిర్వహించింది. అస్సాంలోని గువాహటి గగనతలంపై ఐఏఎఫ్ యుద్ధ విమానాలు గర్జించాయి. ఈస్ట్రన్ ఎయిర్ కమాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎయిర్ షోను అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, సీఎం హిమంత బిశ్వశర్మ, సైనిక ఉన్నతాధికారులు వీక్షించారు. చికెన్ నెక్ కారిడార్ (సిలీగుడీ కారిడార్) సమీపంలో వాయుసేన శక్తిసామర్థ్యాల ప్రదర్శన శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగులుస్తుందని ముఖ్యమంత్రి హిమంత పేర్కొన్నారు."ఈశాన్య ప్రాంతంలో నిర్వహించిన ఈ మొట్టమొదటి ఎయిర్ షో.. వైమానిక దళ సామర్థ్యాలు, నైపుణ్యాలు, స్ఫూర్తిని కళ్లకు కట్టింది. చికెన్ నెక్, నాలుగు అంతర్జాతీయ సరిహద్దులకు దగ్గరగా నిర్వహించిన విన్యాసాలు.. దేశం లోపల, వెలుపల ఉన్న శత్రువులకు నిద్రలేని రాత్రులను మిగులుస్తుంది. 1962 యుద్ధం సమయంలో దాదాపు వదిలేసిన ప్రాంతం నుంచి నేడు వైమానిక దళ పరాక్రమ సందేశాన్ని చేరవేయడం వరకు.. ఈశాన్య భారతం చాలా అభివృద్ధి చెందింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఇది సాధ్యమైంది" అని సీఎం హిమంత ట్వీట్ చేశారు.



వాయుసేన 93వ వార్షికోత్సవం పురస్కరించుకుని 'ఫ్లయింగ్ డిస్‌ప్లే 2025' పేరిట ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రఫేల్, సుఖోయ్-30, మిగ్-29, మిరాజ్, ఐఎల్-78 రీఫ్యూయలర్, సీ-17 గ్లోబ్‌మాస్టర్, ఆంటనోవ్ ఏఎన్-32, సీ-130 హర్క్యులస్ వంటి సైనిక విమానాలు, అపాచీ, ఎంఐ-17, ఏఎల్‌హెచ్-ఎంకే1 వంటి హెలికాప్టర్లతో నిర్వహించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శన వీక్షించేందుకు నగరవాసులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఎయిర్ షో అనంతరం ఏర్పడిన ట్రాఫిక్ రద్దీలో సీఎం హిమంత, గవర్నర్ కూడా చిక్కుకున్నారు.



తన వరంగల్ పర్యటనలో భాగంగా కాశీబుగ్గలో తెలంగాణ జానపద కళాకారులతో సమావేశమైన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

# దమ్మపేటలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన



దమ్మపేట నవంబర్ 9 (వృదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో సంఘ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో వన సమారాధనలో భక్తి భావంతో వాసవి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి, భజనలు, శివకేశవ నామస్మరణతో ఆధ్యాత్మికతను చాటారు. అనంతరం సభ్యులు వివిధ ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రోజంతా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కార్తీకమాసం ఆధ్యాత్మిక పరంగా ఎంతో ప్రాధాన్యత గలదని, వన సమారాధన వంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంఘ ఐక్యత, స్నేహభావం, సేవాస్ఫూర్తిని పెంపొందించుకునే అవకాశం ఇలాంటి వేడుకలతో కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధారా ప్రసాద్, దారా యుగంధర్, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరావు, దారా మల్లికార్జున రావు,మాడా లక్ష్మి నారాయణ, పైడి సాయి,పోసి, ప్రదీప్, వినోద్, సాయిరాం, సురేష్, సతీష్,రవి, వెంకటేశ్వరావు, యశ్వంత్,

# న్యాయవాదులకు రక్షణ చట్టం కొరకై చలో హైదరాబాద్ కు పాదయాత్ర



అలంపూర్ నవంబర్ 9 (వృదయం ప్రతినిధి): న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా న్యాయవాదు లు జోగులాంబ నుండి హైదరాబాద్ వరకు ఆదివారం పాదయాత్ర చేపట్టారు. ముందుగా న్యాయవాదుల బృందం శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అక్కడినుండి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాదయాత్ర నిరంతరాయంగా వారం రోజుల పాటు కొనసాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో దేశంలో ఉన్న లాయర్లకు రక్షణ కల్పిస్తూ రక్షణ చట్టాలు అమలు చేయాలనే డిమాండ్ తో పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ చేరుకుని రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, హైకోర్టు జడ్జిలకు తమ సమస్యలు డిమాండ్లకు సంబంధిం చిన వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.

# పేటలో ఘనంగా మాతా మాణికేశ్వరి 7వ వార్షికోత్సవ వేడుకలు

**-మహిళలచే ఓంకారం త్రిశూలాకార దీపోత్సవం**



నారాయణపేట నవంబర్ 09( వృదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్ర సమీపంలోని పగడి మారి రోడ్డు లో గల శ్రీ శ్రీ శ్రీ సద్గురు రూపరహిత అహింసా యోగేశ్వరి వీరధర్మజ మాతా మాణికేశ్వరి ఏడవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు ధ్వజారోహణము, 7 గంటలకు గోమాత పూజ, 8 గంటలకు నాగ సింహాసన అభిషేకము,9 గంటలకు అమ్మవారి పాదుకల అభిషేక పూజలు,మహా గాయత్రి యజ్ఞము, 12 గంటలకు మంగళహారతి, మహిళలచే ఓంకారం త్రిశూలాకార కార్తీక దీపాలంకరణోత్సవము, ఒంటిగంటకు తీర్థ ప్రసాద అన్న దాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, మాధవరెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,నారాయణపేట మాత మాణికేశ్వరి ఆశ్రమ కమిటీ సభ్యులు ఏవి మందార,ఏవి లత, బండి శివరాం రెడ్డి, బండి రాజేశ్వరి, వాల్వేకర్ నికేతన్, దశరథ్, విటల్ బిలాల్, తమ్మలి సత్యనారాయణ,కొండల శ్రీనివాస్,భూపాల్ రెడ్డి, సుజాత, వాసవి లతో పాటు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఓంకారం త్రిశూలాకారంలో దీపోత్సవం మాత మాణికేశ్వరి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మహిళలు ఓంకారం,త్రిశూలాకారం చే దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఈ దీపాలంకరణలు చేశారు.

# మృతురాలి కుటుంబానికి బాసటగా నిలిచిన ఉప్పల వెంకటేష్



వెల్దండ నవంబర్ 9 (వృ దయం ప్రతినిధి): మండలం పరిధిలోని అజిలాపురం గ్రామం లాలు తండా చెందిన నేనావత్ చౌలి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది ఈ సమాచారాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి బాసటగా నిలిచారు తక్షణ ఆర్థిక సాయం అందజేశారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్ , కొప్పు కృష్ణయ్య, కేషమోని గణేష్ గౌడ్, ఆంబోతు వెంకటేష్ , రత్లవత్ దాముల నాయక్ ,బాలు , లాలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారు

**-సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో వరి ధాన్యం పోసి రైతులు ఎదురుచూపులు**



ఖానాపురం, నవంబర్ 09 (వృదయం ప్రతినిధి):ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతులు సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో వరి ధాన్యం పోసి కొనుగోలు కేంద్రాలను ఎప్పుడు ప్రారంభిస్తారని రైతులు ఎదురుచూస్తున్నారు. మండల కేంద్రంలోని కొంతమంది రైతులు సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలోని సిమెంట్ గద్దెలపై వరి ధాన్యం ఆరబోసి 5, 6 రోజులు అవుతున్న నేటి వరకు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం గమనహారం. ఇట్టి విషయమే పలువురు రైతులు మాట్లాడుతూ (ఖరీఫ్) వర్షాకాలం సీజన్లో రైతులు వరి పంటలు వేసి ఆగమయ్యారని తెలుపుతూ ప్రభుత్వం సకాలంలో యూరియాను సరఫరా చేయలేక పోయిందని రాత్రి పగలు ఎండ వాన తేడా లేకుండా లైన్లో నిలబడితే అరాకొర దొరికిన యూరియాను పంటలకు వేయగా నాసిరకంగా పంటలు పండగ తీరాకోసే సమయంలో వర్షుడు కన్నెర్ర చేయడంతో తీరా పంటలు చేతికి వచ్చే సమయంలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని మిగిలిన కొద్ది పంటలను హార్వెస్టర్లతో కటింగ్ చేయించుకుని తీసుకువచ్చి సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో వరి ధాన్యం పోస్తే నేటి వరకు అతి గతి లేదని పలువురు రైతులు తెలిపారు. ఇట్టి విషయంపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఆంజనేయులును వివరణ కోరగా మండలంలోని సొసైటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చాయని తెలుపుతూ, ఒకటి, రెండు రోజుల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు సీఈవో తెలిపారు.

# ఘనంగా ఏటి ఏ 14వ ఆవిర్భావ దినోత్సవం



దమ్మపేట నవంబర్ 9 (వృదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో ఏటిఏ 14 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏటిఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీ కారం రాందాస్ మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం చట్టాల కోసం జాతి కోసం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ముందుండి అనేక కార్యక్రమాలు చేస్తుందని జాతి పక్షాన జాతి సంక్షేమ ధ్యేయంగా ఆదివాసుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ పోరాటం చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర ఎటిఎ కార్యవర్గ సభ్యులు కొమరం వెంకటేశ్వర్లు తెల్లం వీరభద్రం తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా కేంద్రంలో చౌక ధర దుకాణాలను తనిఖీ

**-రెవెన్యూ అదనపు కలెక్టర్**




మహబూబ్ నగర్ ,నవంబర్ 09 (వృదయం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పలు చౌకధర దుకాణాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదివారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలో బండ్లగేరి, వీరన్నపేట్, టి. డి. గుట్ట ప్రాంతాలలో మహబూబ్ నగర్ పట్టణ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రాజీవ్ రెడ్డి తో కలిసిగల చౌకధర దుకాణంలు (FP shop) నెంబర్ 12, 19, 21, 34, 42 ఆయన తనిఖీ చేశారు. షాప్ నెంబర్ 34 లో డీలర్ కాకుండా వేరే వ్యక్తి తో షాప్ నిర్వహించడం గమనించి షాప్ అసలు డీలర్ కు షోకాస్ నోటీసు ఇవ్వాలని మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ ను ఆయన ఆదేశించారు. అలాగే అన్ని చౌక ధర దుకాణాలు సమయానుకులముగా ఉదయం సాయంత్రం తప్పనిసరిగా తెరిచి ఉంచాలని ఆదేశించారు.

# ఆలయ అభివృద్ధికి 50వేల విరాళం అందజేత



నాగర్ కర్నూల్ నవంబర్ 09(వృదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (గోవింద క్షేత్రం) ఆలయ అభివృద్ధికి 50వేల రూపాయలు ఎండబెట్లకు చెందిన వంగ వేణు గౌడ్, విరాళం ను గోవింద క్షేత్ర దేవాలయ చైర్మన్ మలిశెట్టి నరసింహకు ఆదివారం నాడు ఆలయ ఆవరణలో అందజేశారు. స్వామివారి కృప కటాక్షాలు ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని కోరారు. దాతలు ఆలయ కమిటీ సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మలిశెట్టి నరసింహ,నర్సిని దత్తాత్రేయులు, ఆకారపు ఓంకార్, బాలరాజ్, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సత్యసాయి పూజలు



నాగర్ కర్నూల్ నవంబర్ 09(వృదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినెపల్లి మండలం లోని పాలెం గ్రామమంలో గల శ్రీ సత్యసాయి దేవాలయం లో శ్రీ సత్యసాయి బాబా శతజయంతి జన్మదినోత్సవ సందర్భంగా ఆదివారం నాడు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పాలెం గ్రామంలో నగర సంకీర్తన, పతకావిష్కరణ,అనంతరం సామూహిక సత్య సాయి వ్రతాలను నిర్వహించారు. దేవాలయ కన్వీనర్ వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఊయల సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి మహిళా సభ్యులు వరమ్మ, ప్రభావతమ్మ,శ్రీలక్ష్మి, వేణుగోపాల శర్మ, జగత్ రెడ్డి, శివారెడ్డి, సుధాకర్, నర్సింహా,వెంకట్ స్వామి, ప్రవీణ్,సురేష్,ప్రమోద్, సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సదిశ స్వచ్ఛంద సంస్థ టాలెంట్ టెస్ట్



గద్వాల నవంబర్ 09 (వృదయం ప్రతినిధి): సదిశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ కు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థుల సంఖ్య 765, మాథ్స్ టాలెంట్ టెస్ట్ కు హాజరైన విద్యార్థులు 492 సదిశ స్వచ్ఛంద సంస్థ వారి ఈ టాలెంట్ టెస్ట్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ ఉచిత విద్య కార్పొరేట్ కళాశాలలో అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సదిశ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జి ప్రవీణ్ కుమార్ వాలంటీర్స్ మహేష్ గంగయ్య బాబు నిస్సార్ అహ్మద్, వీరశేఖర్ బి. హెచ్. వీరేష్, విజేంద్ర గౌడ్ వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జన్మదిన వేడుకలు

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



శాయంపేట,ఌ09 (వృదయం ప్రతినిధి): అవినీతి లేని నియోజకవర్గంగా భూపాలపల్లిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పని చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే గారి జన్మదినం సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో బాణసంచా కాలుస్తూ.. కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మండల ప్రజల తరుపున ఎమ్మెల్యే గారికి శు భాకాంక్షలు తెలిపి, మాట్లాడుతూ... పదవి ఉన్న లేకున్నా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి..రెండు పర్యాయాలు ఓటమి చెందినా మొక్కవోని ధైర్యంతో పోరాడి మూడోసారి అధికారంలోకి వచ్చి, విద్య, వైద్యం ప్రధాన ఎజెండా గా పనిచేస్తూ భూపాలపల్లి ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రజాసేవే వ్యాపారం గా ఎంచుకుని భూపాపల్లి ప్రజల సంక్షేమ కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు గారు రాబోయే రోజుల్లో ప్రజా ఆశీర్వాద బలంతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చక్రపాణి శ్రీనివాస్ రెడ్డి బుజ్జన్న మైనాల కుమారస్వామి చిందం రవి రఘుపతి రెడ్డి కృష్ణమూర్తి ప్రకాష్ రెడ్డి మామిడిపల్లి సాంబయ్య నిమ్మల రమేష్ శానం కుమారస్వామి హైదర్ రాజకుమార్ శంకర్ హింగే భాస్కర్ సుధాకర్ భాస్కర్ శ్రీనివాస్ రమేష్ రజినీకాంత్ చిరంజీవి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పట్టణంలో మిస్టరీగా మారిన లక్ష్మి అనే మహిళ హత్య!



గద్వాల నవంబర్ 09 (వృదయం ప్రతినిధి): పట్టపగలు గద్వాల పట్టణ నడిబొడ్డున జరిగిన మహిళ హత్య కేసులో రోజు రోజుకు ఊహించని మలుపులు తిరుగుతున్నాయి ఈ దారుణ హత్యకు బెట్టింగ్ కు బానిసైన యువకుడి పాత్రపై అనుమానాలు బలపడుతున్నాయి. పోలీసుల విచారణలో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే మృతురాలికి పరిచయం ఉన్న గద్వాల పట్టణానికి చెందిన అంతకు ముందు ఆ మహిళతో అప్పు తీసుకుని తిరిగి చెల్లించిన ఆ యువకుడు బెట్టింగ్ ల కారణంగా భారీగా అప్పులపాలయ్యాడు. అప్పులు తీర్చలేక తీవ్ర ఒత్తిడికి లోనైన యువకుడు మళ్ళీ ఆ మహిళ వద్దే అప్పు అడిగాడని తెలుస్తోంది. ఆ మహిళ కొంత సమయం కావాలని చెప్పడంతో అప్పుల వాళ్ల వేధింపులు భరించలేక ఆ యువకుడు క్షణికావేశంలో మహిళపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమికంగా సమాచారం. హత్య చేసినట్లు ప్రాథమికంగా సమాచారం. హత్య అనంతరం యువకుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు అయితే మహిళ చనిపోయింది కదా ఆమె మెడలో ఉన్న బంగారం తీసుకుంటే దొంగలపైన కేసు మళ్లుతుంది అనే దురాలోచనతో తిరిగి వచ్చి మృతురాలి మెడలో ఉన్న బంగారాన్ని దోచుకెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు పోలీసుల దర్యాప్తు వేగవంతం! మిస్టరీగా మారిన ఈ మహిళ హత్య కేసును ఛేదించేందుకు పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో ఇప్పటివరకు 180 మందికి పైగా అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు బెట్టింగ్ అప్పుల కోసం చేసిన ఈ దారుణ హత్య, ఆపై బంగారాన్ని దోచుకెళ్లడం వెనుక ఉన్న వాస్తవాలను త్వరలోనే వెలికితీస్తాం అని దర్యాప్తు బృందం తెలిపింది. ఈ కేసును ఛేదించడంలో గద్వాల సీఐ శ్రీనివాస్ బృందం గద్వాల పట్టణ, రూరల్ ఎస్సైలు కళ్యాణ్ కుమార్, శ్రీకాంత్, మల్దకల్ ఎస్సై నందికర్ కీలకపాత్ర పోషిస్తున్నారు.

# లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందజేత



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 08(వృదయం ప్రతినిధి): మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో గల నూతనంగా నిర్మించిన శ్రీ వినాయక పెట్రోల్ బంకు యజమాని తడకల కిరణ్ తన కస్టమర్ల కోసం పెట్రోల్ కొనుగోలు చేసిన వారికి "లక్కీ డ్రా" ను ప్రకటించారు. అందులో భాగంగా ఆదివారం నిర్వహించిన "లక్కీ డ్రా" లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. కాగా లక్కీ డ్రాలో మొదటి బహుమతిగా గ్రాము బంగారం సోదరి మల్లయ్య, రెండవ బహుమతి రూ. ఆండ్రాయిడ్ మొబైల్ రత్న లచ్చి రెడ్డి, సూరారం,మూడవ బహుమతి మిక్సర్ గ్రైండర్ సల్ల అనిల్ రాపెల్లికోట గెలుపొందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడక ప్రతాప్ రెడ్డి,బీజేపీ నాయకుడు సూరం మహేష్ రెడ్డి లతోపాటు పెట్రోల్ బంక్ వినియోగదారులు ప్రజలు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో జాజాపూర్ దేవాంగ్ సంఘం మహిళలు



నారాయణపేట టౌన్ నవంబర్ 09(వృదయం ప్రతినిధి): పవిత్ర శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధిలో నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ దేవాంగ్ సమాజ మహిళలు,సభ్యులు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. మల్లన్న సన్నిధిలో గత మూడు రోజుల నుండి మహిళలు వివిధ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై తరిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు స్వామివారి ఆలయంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతూ పలువురి మన్ననలు పొందుతున్నారు. జాజాపూర్ దేవాంగ్ సమాజ మహిళా సభ్యులు గత కొన్నేళ్ల నుండి శ్రీశైల మల్లికార్జున స్వామి సేవలో పాల్గొంటున్నారు.

# భూమి భుక్తి దేశ విముక్తి కోసం పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించారు

**-ఘనంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ.**

**-ఉమ్మడి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోడి సోమన్న.**



ఖానాపురం, నవంబర్ 09 (వృదయం ప్రతినిధి): భూమి భుక్తి దేశ విముక్తి కోసం అనేక పోరాటాలు చేసి ప్రాణాలు అర్పించిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సభను ఘనంగా నిర్వహించినట్లు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కోడి సోమన్న తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నర్సంపేట డివిజన్ కమిటీ కార్యదర్శి కామ్రేడ్ షేర్ మధు అధ్యక్షతన వర్ధంతి సభను ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ భూమి భుక్తి దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించి అమరులైన విప్లవయోధుకులకు జోహార్లు అర్పిస్తున్నట్లు తెలుపుతూ, కామ్రేడ్ పుల్లారెడ్డి 1967 లో రివిజనిస్టులతో పార్టీ విషయాలను పూర్తిస్థాయిలో లేకుండా చేసుకొని దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు విప్లవ పార్టీని స్థాపించారన్నారు. వీరి మార్గదర్శకంలో గోదావరిలోయ రైతాంగపోరాటం ఉధృతంగా సాగిందన్నారు. అనంతరం జరిగిన పరిణామాలలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీగా పార్టీ అవతరించిందన్నారు. కామ్రేడ్ పుల్లారెడ్డి జీవితం ప్రజల కోసం పోరాటాలు చేసి అమరుడయ్యారన్నరు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దండగుల సంపత్ కుమార్, నారగాని శ్రీను, గుండగాని హేమంత్, చిర్ర క్రాంతికుమర్, కోడి అయిలయ్య, గట్ల సతీష్, కొమ్ము రాజు, బొమ్మకంటి ఉప్పలయ్య, వేల్పుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులుగా తక్దీర్ అలీ నియామకం



పెద్దపల్లి నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): అసోసియేషన్ ఫర్ పబ్లిక్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మహమ్మద తక్ధీర్ అలీని నియమించినట్లు ఏ పి హెచ్ ఆర్ సి ఫౌండర్ అండ్ చైర్మన్ నడిమింటి చంద్రకళ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడం, పలు సేవా కార్యక్రమాల్లో తక్దీర్ ముందుండడంతో పాటు, చేస్తున్న సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా తక్దిర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం తనపై మరింత భారం పెరిగిందన్నారు. రాష్ట్రంలో ఏపీ హెచ్ఆర్సీ సంస్థను బలోపేతం చేయడంతో పాటు పేద, మధ్య తరగతి ప్రజలు, యువత, వయోవృద్ధులు పడుతున్న సమస్యలను ప్రభుత్వం, అధికార, అనధికారుల, రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన అసోసియేషన్ ఫౌండర్ చైర్మన్ చంద్రకళా రెడ్డికి, అసోసియేషన్ నేతలు, సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరనేని నవీన్ సంతాపసభ



మధిర,నవంబర్ 9(వుదయం ప్రతినిధి): మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరనేని నవీన్ కి మధిర చెరువు ఘాటు వద్ద సంతాప సభ ఏర్పాటు చేశారు. జంగా నరసింహారెడ్డి, కొలగాని ప్రసాద్,ఊటుకూరు భాస్కర్,లింగంపల్లిఅప్పారావు,పల్లబోతుల ప్రసాద్,ఆళ్ల ప్రసాద్,ఆదూరి అబ్రహం పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా మంచి సేవలు అందించిన వ్యక్తిగా,వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసేవారని,ఎవరిని నొప్పించక అందరి తలలో నాలుక ల వ్యవహరించే వారని వారు అనారోగ్యానికి గురై మరణించడం మదిర స్విమ్మర్స్ అసోసియేషన్ కి లోటని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వెలివెల శ్రీధర్,వేముల ఆంజనేయులు, తూములూరి రాజా,గండూరి రాంబాబు, చల్లా సత్యనారాయణ కొంక నారాయణ ఇన్నాల్ రాము,శీలం శ్రీనివాస రెడ్డి కొండూరి యల్లమందరావు,కళ్యాణపు పున్నయ్య మేకల ఉపేంద్ర నంబూరి మురళి, షేక్ జానీ,సముద్రాలు ఉపేందర్ షేక్ సుకుర్ గద్దల కోటయ్య ఎల్ఐసి కృష్ణారెడ్డి ఎల్ వి రెడ్డి,వందనపు శ్రీనివాసరావు,కొల్లి నరసింహారావు ఏలూరు దుర్గాప్రసాద్,శాఖమూడి బ్రహ్మయ్య, వై నాగేశ్వరరావు, ఆలా ప్రసాద్ యాసాల శ్యామ్, కె వెంకట్ కొత్తూరు వెంకటేశ్వరరావు దాచేపల్లి రాము, ఒట్టే సైదులు యూనియన్ బ్యాంక్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# బిసిల చైతన్య సద్దస్సును విజయవంతం చేసిన బిసి బహుజన సంఘాల నాయకులు



గద్వాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): బిసిలకు 42% రిజర్వేషన్ ను సాధించడానికి గద్వాల నుండే ఉద్యమ ప్రారంభం అయిందని రాష్ట్రం నుండి వచ్చిన వక్తలు పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్ సాధనకై రాష్ట్ర బిసి జేఏసీ, బహుజన ఉద్యమాలతో కలిసి పని చేస్తామని తీర్మానించారు. ఈ సదస్సులో జిల్లా వ్యాప్తంగా బిసిలు బహుజన ఉద్యమ పార్టీలు సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర అధికార పార్టీల మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకొని రావాలని ప్రతినబునారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, బహుజన విద్యావేత్త అక్కల బాబు గౌడ్ బిసి చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సదస్సుకు ముఖ్య కార్య నిర్వాహకులు బహుజన ఉద్యమ నాయకులు బిఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ఏసి మధుసూదన్ బాబు,అవాజ్ కమిటీ అతికూర్ రహిమాన్,బహుజన రాజ్య సమితి వాల్మీకి, వినోద్ కుమార్ బిఆర్ఎస్ వి కుర్వ పల్లయ్య, శంకర ప్రభాకర్, కృష్ణయ్య, రహిమతుల్లా,అచ్చన్న గౌడ్, నాగన్న, కిరణ్,చాకలి ఆంజనేయులు, ఐజ వీరేష్, తదితరులు తమ కార్యాచరణను వివరించారు జేఏసీ నాయకుడు మధుసూదన్ బాబు అధ్యక్షత వహించిన ఈ సదస్సులో వక్తలు ఆధిపత్య అధికార ప్రతిపక్ష పార్టీల అగ్రవర్ణ నాయకుల కుట్రలను తప్పులను ఎత్తి చూపారు. రాజ్యాంగంలో 10% ఈడబ్లు ఎస్ రిజర్వేషన్ లను అమలు చేసిన నాయకులు బిసి రిజర్వేషన్ లను ఎందుకు అడ్డుకొంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి రిజర్వేషన్ ల ప్రస్తావన రాజ్యాంగంలో ఎక్కడా లేదని పేర్కొన్నారు. అగ్రవర్ణ పేదలను ఆర్థికంగా ఆదుకోలేని అగ్రవర్ణ ఆధిపత్య పెట్టుబడిదారీ ఆర్థిక దోపిడి పాలకులు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ డబ్లు రిజర్వేషన్ లతో ఎప్పుడో 50% లిమిట్ కూడా దాటిపోయిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర అగ్రవర్ణ పాలకులు తాము హామీ ఇచ్చిన 42% రిజర్వేషన్ లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి, రాష్ట్రపతి ఆమోదంతో గ్యారంటీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అగ్రవర్ణ పాలకులను ఓటు ఆయుధము ద్వారా రాజకీయ భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ప్రపంచంలో 60 bc లు అంటే 140 కోట్ల జనాభాలో దాదాపు 84 కోట్ల మందిని మోసం చేసే ఆధిపత్య పార్టీలు మన దేశంలోనే కొనసాగడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఎన్నో వేల సంవత్సరాలుగా ఆధిపత్య కులాల అణచివేతకు, సామాజిక అన్యాయానికి గురి అయిన బిసిలు శూద్ర కులాలు రాజ్యాంగ ప్రకారం సమానత్వం ను సాధించడానికి అంబేద్కర్ లాంటి బహుజన మేధావులు, రాజ్యాంగ ప్రధాతలు రిజర్వేషన్ లను అమలు చేస్తే దాన్ని కూడా ఇష్టం వచ్చినట్లుగా అడ్డుకోవడం సిగ్గుచేటు అని నిందించారు. జనాభా మేరకు రిజర్వేషన్ లను, అవకాశాలను కల్పించకపోతే అగ్రవర్ణ పాలకుల ఇళ్లను ముట్టడించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడుతుందని హిచ్చరించారు. 1931 సంవత్సరం లో బిసిల కులగణనను మళ్ళీ ఇప్పటిదాకా చేపట్టకపోగా బిసి మండల్ కమీషన్ సిఫార్సులను కూడా తుంగలో త్రోక్కారు. కనుక దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టి, అన్ని పార్టీలు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే 42% బిసి రిజర్వేషన్ లను అమలు చేయడానికి చర్యలు చేపట్టాలి. లేదంటే మా ఉద్యమాలు తప్పవు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఆంజనేయులు సిపిఎం ఉప్పేరు నర్సింహ డి.ఎస్.పి రాంబాబు, భీమ్ ఆర్మీ బుడకల ప్రకాష్, మేడికొండ ఈశ్వర్, బుచ్చన్న, కృష్ణారెడ్డి, గోపాల్ యాదవ్,కోళ్ల హుస్సేన్, కృష్ణ, వీరేష్, స్వామిదాసు, గంజిపేట రాజు,ఆటో మక్ బూల్, దానయ్య, నాగిరెడ్డి, తాహేర్, రంగు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల్లో కిష్టాపూర్ విద్యార్థుల విజయకేతనం



జన్నారం, నవంబర్ 9(వుదయం విలేకరి) వారధి ఫౌండేషన్ హైదరాబాద్,రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవి విరమణ పొందిన మోహన్ కంద ఐఏఎస్,ఫౌండర్ చైర్మన్ గా వ్యవహరిస్తూ రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ,జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్,ఇతర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆంగ్లంపై పట్టు సాధించాలని అదే రకంగా కమ్యూనికేషన్ స్కిల్స్ పైన విద్యార్థులను ప్రగతి సాధించాలనే సంకల్పంతో ప్రతి ఏటా నిర్వహిస్తున్న వ్యాసరచన, డిబేట్ పోటీలలో రాష్ట్రస్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ విద్యార్థులు పాల్గొని విజయకేతనం ఎగరవేశారు. ఇండియా ర్యాంక్స్ 130 అవుట్ ఆఫ్ 193 కంట్రీస్ హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్ రిపోర్ట్ 2025" అనే అంశంపై వ్యాసరచన పోటీలలో కట్ల సాకేత,ఈర్ల రిషిక,దుంపటి అక్షిత లు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే సామాజిక మద్దతు,జీవన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ముఖ్యమైనవి అనే అంశం పై డిబేట్ పోటీలలో పాల్గొన్న సేపూరి అరవింద రాణి, కొలిమికుంట వర్షిత, కొత్తపల్లి త్రివేద మూడో స్థానం సాధించారు. వీరికి నగదు బహుమతితో పాటు ప్రశంస పత్రాలను ఆన్లైన్ ద్వారా అందజేశారు. గత మూడు సంవత్సరాల నుండి వరుసగా ఇదే పాఠశాల విద్యార్థులు విజయం సాధిస్తున్నారని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండ రాజన్న,గైడ్ టీచర్స్ దాముక కమలాకర్, గోవర్ధన చారి, ప్రకాష్ లు ఉన్నారు.

# యూసుఫ్‌గూడ వెంకటగిరి డివిజన్ బీఆర్ఎస్ అడ్డా!



ములుగు నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): ఈరోజు మధ్యాహ్నంజూబ్లీహిల్స్ బైఎలక్షన్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్‌షో సందర్భంగా ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో భారీ జన సమీకరణ చేసి రోడ్ షో విజయవంతం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా లక్ష్మణ్ బాబు సైన్యం యూసఫ్ గూడా వెంకటగిరి డివిజన్ ప్రజలు, మాజీ ఎంపీ మలోత్ కవిత పాల్గొనడం జరిగింది.

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్సై రాజేందర్



రాయపర్తి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి): ఈనెల 15న నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చిటింగ్ రోడ్డు ప్రమాదాలు సహా రాజు పడదగిన అన్ని క్రిమినల్ సివిల్ కేసులకు లోక్ అదాలత్ ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందని తెలిపారు. వివరాల కోసం స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్ ను సంప్రదించాలనీ కోరారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ

**-మాజీ ఎంపీటీసీ జ్యోతివేణుగోపాల్ రావు.**



ఖానాపురం, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన సుతారి మేస్త్రి నాగిల్లి పుల్లయ్య ఇటీవలే మృతిచెందగా మృతిని కుటుంబాన్ని మాజీ ఎంపీటీసీ దంపతులు జ్యోతివేణుగోపాల్ రావు సందర్శించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతిని కుటుంబానికి 50 కేజీలు బియ్యాన్ని పంపిణీ చేశారు.

# గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



జన్నారం, నవంబర్ 9(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామ శివారులో ఉన్న గోదావరి నదిలో గల్లంతైన గుండా శ్రావణ్ మృతదేహం లభ్యమయింది. శనివారం గోదావరిలో స్నానానికి వెళ్లి ఫోటో దిగుతూ ప్రమాదవశాత్తు అందులో పడిపోయి గల్లంతయ్యారు. ఆదివారం ఉదయం బాదంపల్లి గ్రామ శివారులో శ్రావణ్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి బయటకు తీశారు. అక్కడికి చేరుకున్న స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష పంచనామా చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. శ్రావణ్ జన్నారంలో వ్యాపారిగా గుర్తింపు పొందారు. శ్రావణ్ మృతితో ఆయన కుటుంబంతో పాటు పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శ్రావణ్ మృతికి సంతాపకంగా వ్యాపారులు బంద్ పాటించారు.

# ప్రతి ఆదివారం పేదలకు అన్నదానం



మధిర,నవంబర్,9(వుదయం ప్రతినిధి): ప్రతి ఆదివారం అన్నదానం కార్యక్రమాన్ని మధిరలోని వైరా రోడ్డు నందు గల వనమా సూరి పెట్రోల్ బంకు వద్ద నందిగామ పురుషోత్తమరావు ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. మేడిశెట్టి రాజమ్మ తృతీయ వర్ధంతి సందర్భంగా కొలగాని శ్రీనివాసరావు,ధర్మపత్ని శ్రీమతి కళావతి ఆర్థిక సహకారం తో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజుల,పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ జగన్మోహన్రావు గారు,నందిగామ నీలిమ లక్ష్మి,గొండేల శబరిగణేష్ స్వామి,కటకం నరసింహారావు గారు,జల్లా రాధాకృష్ణమూర్తి, వి. చారి,పల్లపోతు లీలావతి, చలువాది కృష్ణమూర్తి (ఆర్టిసి) గారు పాల్గొన్నారు.

# వనభోజనాల్లో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు




గద్వాల నవంబర్ 9 (వుదయం ప్రతినిధి): ఐక్యతను సాన్నిహిత్యాన్ని పెంపొందించేందుకు వనభోజన వేదికలు దోహదపడతాయని మున్నూరు కాపు సంఘం ప్రజాప్రతినిధులు నాయకులు అన్నారు కార్తీకమాసం పురస్కరించుకుని మున్నూరు కాపు సంఘం గద్వాల వారి ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల పట్టణంలోని మున్నూరుకాపు వసతీగృహం నందు వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా శివాలయంలో అభిషేకాలు నిర్వహించిననంతరం ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో వనభోజనాల్లో పాల్గొని ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆహ్లాదంగా గడిపారు. ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్తీక మాస వనబోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పటేల్ గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ అమెరికా కన్వీనర్ సంఘని రజినీకాంత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజీవ్ రెడ్డి, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఎంసీ నల్లారెడ్డి, శేషంపల్లి నర్సింహులు, మున్నూరు కాపు పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, రాష్ట్ర హై కోర్టు ఏజీపీ ఆనంద్ రెడ్డి సంఘం జిల్లా నాయకులు హాజరై మాట్లాడారు. మున్నూరు కాపులు సంఘటితంగా ఉంటారని ఎవరికి ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాలలో మున్నూరు కాపులు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయపరంగా అగ్రగామిగా ఉంటున్నారని, ప్రతి ఒక్కరూ అన్ని రంగాల్లో రాణించి మున్నూరు కాపుల ఐక్యతను చాటాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతిసారి నిర్వహిస్తూ అందరం ఒక దగ్గరికి వచ్చి కలుసుకునే విధంగా చేసిన మున్నూరు కాపు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకటుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత శ్రీనివాస్ రెడ్డి భరత్ సింహ్మారెడ్డి నక్కశేఖర్‌రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పెద్దొడ్డి నారాయణ, బాలు, శ్రీనివాస్ రెడ్డి వీరారెడ్డి, శేషంపల్లి విజయ్, కొత్త గణేష్, అనిల్, రాఘవేంద్ర, ఆనంద్ రెడ్డి, వెంకటేష్, సుదర్శన్,మధు, పవన్, శ్రీనివాస్, భాస్కర్, యువత పాల్గొన్నారు.

## సిరిపురంలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



మధిర,నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): మండలం సిరిపురంలో కెవిఆర్ జనరల్ ఎమర్జెన్సీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు డా. కోట రాంబాబు తెలిపారు. స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స, ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు డా. యు.హర్షిత మరియు డా.అరుణ కుమారి వైద్య సేవలు అందించగా గర్భిణి స్త్రీలు, వివిధ సమస్యలతో బాద పడుతున్న మహిళలు దాదాపు 150 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ తీసి రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కెవిఆర్ హాస్పిటల్ నందు గైనకాలజిస్ట్ వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారని కావున మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీదిరాల వెంకటేశ్వరరావు,వనమా విచ్చయ్ కంటసాని అప్పారావు, బలవంతపు రాజేష్,కారుమంచి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# మేళ్లచెరువు శంభులింగేశ్వర స్వామి దేవాలయము నందు ఘనంగా కోటి దీపోత్సవం




మేళ్లచెరువు/ హుజూర్నగర్, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో వేంచేసినటువంటి శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయము నందు కార్తీక సోమవారం పర్వదినం సందర్భంగా10 వ తారీఖున తెల్లవారుజామున స్వామివారికి మహన్యాస రుద్రాభిషేకం జరుగునని మరియు సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు కోటి దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ శాగంరెడ్డి. శంబిరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేల్ల. శంబిరెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

# ఘనంగా నాగుపల్లి కౌండిన్య గౌడ సంఘం వనసమారాధన

**-దమ్మపేట మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా కందిమళ్ళ సర్వేశ్వరరావు**



దమ్మపేట నవంబర్ 9 (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం, నాగుపల్లి గ్రామంలో నాగుపల్లి కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఆదివారం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కందిమళ్ళ లక్ష్మీనారాయణ, కమలమ్మ దంపతుల పామాయిల్ తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట, సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు తదితర ప్రాంతాల నుండి గౌడ బంధువులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు తులసి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి, పిల్లలకు ఆట పాట కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం నిర్వహించిన సమావేశంలో గౌడ కుల పెద్దలను సత్కరించి, గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏ విధంగా కృషి చేసి వాటిని పరిష్కరించుకోవాలని పలువురు సలహాలు సూచనలు ఇచ్చారు. తదనంతరం దమ్మపేట మండల పెద్దల సమక్షంలో మండల గౌడ సంఘం కమిటీనీ ప్రకటించారు. ప్రెసిడెంట్ కందిమళ్ళ సర్వేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ యార్లగడ్డ బాబు, ప్రధాన కార్యదర్శి బొల్లికొండ ప్రభాకర్, సెక్రెటరీ కందుల సుబ్బారావు, కార్యనిర్వహక సభ్యులుగా పెద్దగౌండ్ల నరసింహారావు, వంగాల నాగేశ్వరావు, చిలుకబత్తుల సత్యనారాయణ మండల కమిటీ లో ఏకగ్రీవంగా చప్పట్లు ద్వారా మండల గౌడ కులస్తులు తమ ఆమోదం తెలిపారు. నాగుపల్లి గ్రామంలో గౌడ సంఘం కార్యాలయ స్థలసేకరణ మరియు నిర్మాణం నిమిత్తం దమ్మపేట మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ కీ.శే పానుగంటి సత్యం జ్ఞాపకార్థం పదివేల రూపాయలు వితరణ చేయనున్నట్లు కుమారుడు లక్ష్మణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళ కృష్ణారావు, యార్లగడ్డ ఈశ్వరరావు, చల్లారి వెంకటేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, బజ్జూరి వెంకటేశ్వరరావు, కట్టా శివాజీ, ఆరేపల్లి సాంబశివరావు, కొనకళ్ళ లక్ష్మీనర్సు, బొర్రా వెంకటేశ్వర్లు, పానుగంటి రామారావు, మిడత లక్ష్మీనారాయణ, జయమ్మ, కాసాని నాగప్రసాద్, రాజులపాటి మల్లయ్య, కొప్పుల నాగరాజు, చిలుకబత్తుల లక్ష్మణరావు, బైగాని కృష్ణ, పానుగంటి చెన్నారావు, గొల్లపల్లి సత్యనారాయణ, కొనకళ్ళ సత్యనారాయణ, నాయుడు బాబురావు, సూదగాని శివ, కందిమళ్ళ వాసు, శోభనాద్రి నాగ ప్రసాదు మార్గాన్ని నాగేశ్వరావు చీపు బాలకృష్ణ, మేక శ్రీనివాసరావు, కొనకళ్ళ వెంకట్రావు, గౌడ యూత్, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



నారాయణపేట టౌన్ నవంబర్ 09(వుదయం ప్రతినిధి): భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక ఎస్ఆర్ గార్డెన్ లో సోమవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా నియోజకవర్గంలో సామాజిక సేవలో పాల్గొంటూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటూ కోరిన వారికి తోచినంత సహాయం చేస్తూ వారి సేవలో నిమగ్నమైన ఆయన జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నందుకు ఈ జన్మదిన వేడుకలను ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గంలోని ఆయన అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

# సంపాదకీయం

## చికిత్స కన్న నివారణే మిన్న జీవితకాల టీకా ఔషధం

"చికిత్స కన్న నివారణే మిన్న" అనే నినాదం అనాదిగా వింటూనే ఉన్నాం. ప్రాణాంతక వ్యాధులను జీవితకాలం పాటు తరిమేయగల దివ్య రక్షణ కవచంగా టీకా ఔషధాలను ప్రయోగిద్దాం, అందరికీ టీకాలను వేయించే ప్రయత్నాలు చేయడం మన కనీస భాద్యత. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం, ప్రతి ఏట 2 నుంచి 3 మిలియన్ల పిల్లలు చనిపోవడం గమనించారు. 1974 నుంచి నేటి వరకు టీకాలు వేయడం వల్ల కనీసం 154 మిలియన్ల ప్రాణాలు రక్షించబడ్డాయి. చిన్నతనంలోనే టీకాలు వేయించడం వల్ల డిప్తీరియా, టెటనస్, పోలియో, మీసిల్స్, కోవిడ్-19, న్యుమోనియా, రోటావైరస్ డయోరియా లాంటి పలు ప్రమాదకర వ్యాధులకు జీవితకాల అడ్డుకట్ట వేయబడింది. సులభంగా ప్రయోగించే చవకైన, అత్యంత ప్రభావిత టీకాలతో పౌర సమాజానికి జీవితకాల సురక్ష కవచం ఏర్పడుతుంది. ప్రపంచ రోగనిరోధకత దినోత్సవం-2025 ఇతివృత్తం: టీకా ఔషధాలతో వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం, ప్రపంచ మానవాళి అనేక వ్యాధులను కట్టడి చేయడం నిరంతర ఉద్యమంగా కొనసాగుతున్న తరుణంలో టీకాల ప్రాధాన్యాన్ని సామాన్య జనులకు వివరించడానికి ప్రతి ఏట 10 నవంబర్ రోజున "ప్రపంచ రోగనిరోధకత దినోత్సవం" లేదా "వరల్డ్ ఇమ్యునైజేషన్ డే" పాటించుట 1974 నుంచి కొనసాగుతున్నది. తీవ్ర ప్రభావాలను చూపే అనేక భయంకర అంటువ్యాధులను కట్టడి చేయడానికి వినియోగించే అత్యంత సమర్థవంతంగా పని చేయగల టీకా ఔషధాలు చవకగా లేదా ప్రభుత్వం చేత ఉచితంగా కూడా పంపిణీ చేయబడుతున్నాయి. 2025 ప్రపంచ రోగనిరోధకత దినోత్సవ ఇతివృత్తంగా "అందరికీ టీకాలు అందించడం మానవ సుసాధ్యం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది. మారుమూల ప్రాంతాలకు సహితం టీకా ఔషధాలు అందించడం, పౌర సమాజ చేతనం, అంతర్జాతీయ స్థాయి సహాయ సహకార సమన్వయాలు కలిపించడం నిత్యం కొనసాగాలి. "అందరికీ టీకాలు సుసాధ్యం" అనే నినాదాన్ని నిజం చేసి చూపడం జరగాలి. భారత్‌లో ఇమ్యునైజేషన్ ఉద్యమం : భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సవాలుగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పోలియో నిర్మూలనకు దేశవ్యాప్తంగా "పల్స్ పోలియో ప్రోగ్రామ్" ఫలితంగా భారతాన్ని పోలియో రహిత దేశంగా కూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2014లో ప్రకటించడంతో జరిగింది. ఇదే స్ఫూర్తితో దేశ సరిహద్దుల నుంచి హెపటైటిస్, టిబి, డిప్తీరియా, పెర్ట్యుసిస్, టెటనస్, పోలియోమైలిటిస్, రోటావైరస్య, జపనీస్ ఎన్‌సిఫలైటిస్, రుబెల్లా, న్యూమోకోకల్ వ్యాధి, మీసిల్స్ లాంటి వ్యాధులను తరిమేయడానికి భారత ప్రభుత్వం టీకాలను ఉచితంగా పిల్లలకు, గర్భిణి స్త్రీలకా అందుబాటులో ఉంచడం హర్షదాయకం. జాతీయ టీకా దినం వేదికగా టీకా ఔషధాల పట్ల అవగాహన, టీకాల పట్ల భయాలను లేదా అపార్థాలను తొలగించడం, టీకా ఉద్యమంలో భాగం కావడం, ప్రభుత్వ టీకా కార్యక్రమాలకు ప్రచారం నిర్వహించడం, టీకా ఉద్యమానికి తమ సేవలను అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యకర్తలను సన్మానించుకోవడం నిరంతరం కొనసాగాలి. ప్రతి ఏట 2.67 కోట్ల శిశువులకు, 2.9 కోట్ల గర్భిణి స్త్రీలకు "యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్" మాధ్యమంగా అవసర టీకాలు అందించడం కొనసాగుతున్నది.

2014లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక "మిషన్ ఇంద్రధనుస్సు" కార్యక్రమంలో భాగంగా టీకాలు దేశవాసులు అందరి ముంగిట ప్రత్యక్షం అవుతున్నాయి. ప్రమాదకర అంటురోగాల కట్టడి, శిశు మరణాలను తగ్గించడం, సామాజిక ఆరోగ్య భాగ్యాలను పెంచడం, చవకగా టీకాలను అందుబాటులో ఉంచడం, సమాజ రోగనిరోధకా శక్తిని పెంచడం లాంటి ప్రధాన లక్ష్యాలతో కొనసాగుతున్న టీకా ఉద్యమాలను ప్రోత్సహించడం, సమాజ చైతన్యానికి పూనుకోవడం లాంటి పలు కార్యక్రమాలను నిర్వహిద్దాం, టీకాస్త్రంతో పౌర సమాజ వ్యాధినిరోధకత పెంచుతూ ప్రాణాంతక వ్యాధులను తరిమేద్దాం.

# రాజకీయాలలో చెరగని ముద్ర వేసిన పిడతల

ఆయన ఒక అరుదైన నాయకుడు. ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికైన వ్యక్తి. శాసన సభ, శాసన మండలి రెండింటికీ అధ్యక్షునిగా ఎన్నికైన అరుదైన, అపూర్వ రికార్డును సొంతం చేసుకుని సమర్థ వంతంగా ఉభయ సభలను నడిపి, సామర్థ్యాన్ని చాటి చెప్పిన ఘనుడు. పలు మార్లు జైలు శిక్ష అనుభవించిన ఉద్యమ కారుడు. ప్రొవెన్షియల్ పార్లమెంటేరియన్. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ తొలి అధ్యక్షుడు. బహుభాషా కోవిదుడు. పాత్రికేయుడు. ఆయనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన పిడతల రంగారెడ్డి.పిడతల రంగారెడ్డి (నవంబర్ 10, 1917 - జూలై 1, 1991), ఆంధ్రప్రదేశ్ కు చెందిన రాజకీయ నాయకుడు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకరు, శాసనమండలి అధ్యక్షుడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండు సభలకు (శాసనసభ, శాసనమండలి) అధ్యక్షుడిగా పనిచేసిన ఏకైక వ్యక్తి. గిద్దలూరు శాసనసభ నియోజక వర్గం నుండి నాలుగుసార్లు శాసనసభకు ఎన్నికయ్యాడు. గిద్దలూరు శాసనసభ నియోజవర్గం ఏర్పడక ముందు 1952లో తొలిసారిగా కంభం శాసనసభ నియోజవర్గం నుండి గెలిచి శాసనసభ సభ్యుడయ్యాడు.

పిడతల రంగారెడ్డి... ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన పిడతల వెంగళరెడ్డి, పిచ్చమ్మలకు 1917, నవంబర్ 10న రంగారెడ్డి జన్మించాడు. 1937లో కొత్తపట్నంలో కాంగ్రేసు పార్టీ సోషలిష్టు విభాగం నేతృత్వంలో జరిగిన రాజకీయ పాఠశాలలో శిక్షణ పొందాడు. 1939లో గిద్దలూరులో వ్యక్తిగత సత్యాగ్రహంలో పాల్గొని ఐదు వందల రూపాయల జరిమానా చెల్లించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష అనుభవించాడు. 1940 కర్నూలు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, సత్యాగ్రహంలో పాల్గొని చెల్లించటంతో పాటు ఒక జైలు శిక్షను కూడా అనుభ వించాడు. 1941లో కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, 500 రూపాయలు జరిమానా తో బాటు 3సంవత్సరముల జైలు శిక్ష అనుభవించాడు. 1950వ సంవత్సరములో మద్రాసు శాసనసభ నుండి ప్రొవెన్షియల్ పార్లమెంట్‌కు ఎన్నికైనాడు. విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత పిడతల రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తొలి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. 1952-1959 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా వ్యవహరించాడు. పిడతల 1952వ



సంవత్సరములో ఉమ్మడి మద్రాసు శాసనసభకు నేటి ప్రకాశం జిల్లా కంభం నియోజకవర్గం నుండి ఎన్నికైనాడు. 1955వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం మండి ఆంధ్ర శాసనసభకు శాసనసభ్యుడిగా ఎన్నికైనాడు. ఆయన దామోదరం సంజీవయ్య మంత్రివర్గంలో 1960వ సంవత్సరం జనవరి 11వ తేదీ నుండి 1962వ సంవత్సరం మార్చి 11వ తేదీ వరకు ప్రణాళిక అభివృద్ధి, పంచాయతీరాజ్, సమాచార, ప్రచారం, పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసారు. ప్రణాళిక శాఖా మంత్రిగా ఆయన చేపట్టిన కార్యక్రమాలు, ఆ శాఖను ఆయన నడిపించిన తీరు తెన్నులు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొంది ఆంధ్రప్రదేశ్ గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేసాయి. ఒకప్పటి పాత్రికేయుడిగా, ప్రతిరోజూ ఒక ప్రెస్‌నోట్‌తో పాత్రికేయులకు బాగా పని కల్పించేవాడు. భాషావేత్త అయిన రంగారెడ్డి ఇంగ్లీషు, తమిళం, తెలుగు, హిందీ, ఉర్దూలలో అనర్గళంగా మాట్లాడేవాడు. 1968వ సంవత్సరములో స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి విధాన పరిషత్తుకు పోటీ లేకుండా ఎన్నికైన రంగారెడ్డి 15.07.1968 నుండి 13.03,1972 వరకు విధాన పరిషత్తు చైర్మన్ గా పనిచేశాడు. వీరు విధాన పరిషత్తు చైర్మన్ గా సభా కార్యక్రమాలను నడిపించిన తీరు, అవలంభించిన విధానాలు, అన్ని పక్షాల సభ్యుల మన్ననలు, ప్రశంసలను పొందాయి. 1970వ దశకపు చివర్లో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రేసు మూడు వర్గాలుగా చీలిపోయినప్పుడు, ఇందిరా గాంధీకి ససేమిరా మద్దతును ఇవ్వకూడదని నిశ్చయించుకొని పిడతల రంగారెడ్డి తన వర్గంతో అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న జనతా పార్టీలో చేరాడు. 1972వ సంవత్సరములో గిద్దలూరు నియోజకవర్గం నుండి ఐదవ శాసనసభకు ఎన్నికైన ఆయన, 1972-1974 సంవత్సరాల మధ్యకాలంలో స్పీకరుగా పనిచేసి ఆ పదవికి కీర్తి ప్రతిష్టలు తీసుకు వచ్చాడు. జలగం వెంగళరావు మంత్రి వర్గంలో రంగారెడ్డి ఆర్థిక, వాణిజ్య పన్నులు గృహనిర్మాణం, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రిగా పనిచేసాడు. ఆయన 1978వ సంవత్సరము ఆరవ శాసనసభకు, 1985వ సంవత్సరము ఎనిమిదవ శాసన సభకు గిద్దలూరు నియోజకవర్గం మండి ఎన్నికైనాడు. 1985 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ ఆయనకు మద్దతునిస్తూ గిద్దలూరు శాసనసభా నియోజక వర్గంలో అభ్యర్థిని నిలబెట్టలేదు. ఆ ఎన్నికలలో గెలిచిన రంగారెడ్డి, ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి, మరణించే దాకా తెలుగుదేశం లోనే కొనసాగాడు. 1985వ సంవత్సరములో ప్రోటెం స్పీకరుగా బాధ్యతలను నిర్వహించాడు. శాసనసభకు మంత్రి మండలి సమిష్టి బాధ్యత వహించే పేరుతో ఒక మంత్రి తరపున వేరొక మంత్రి సమాధానాలు ఇవ్వడం, ముఖ్య మంత్రి పేరున వున్న సభా కార్యక్రమాన్ని ఇతర మంత్రులు నిర్వహించడం ఒక అలవాటుగా మారకూడదని అనివార్య కారణాల వల్లనో లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల కారణంగానే ఆ విధంగా చేయాలని పేర్కొంటూ 1974 జనవరి 23వ తేదీన శ్రీ పిడతల రంగారెడ్డి స్పష్టంగా రూలింగు ఇచ్చి తమ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పాడు. రంగారెడ్డి, 1969లో ట్రినిడాడ్, టుబాగో, 1971లో మాల్నాయ్ దేశాలలో జరిగిన కామన్ వెల్త్ పార్లమెంటరీ సదస్సులలో పాల్గొన్నాడు. అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ రష్యా మొదలైన దేశాలలో పర్యటించాడు. విధాన పరిషత్తు చైర్మన్ గా, శాసనసభ స్పీకరుగా ఎంతోమందికి ఆదర్శప్రాయులైన పిడతల రంగారెడ్డి 1991 సంవత్సరము జూలై ఒకటవ తేదీన మరణించాడు.

# "ఎన్నికల సంస్కర్త శేషన్"



భారత దేశ ఎన్నికల వ్యవస్థనే సమూలంగా ప్రక్షాళన చేసి, రాజకీయ నాయకులకు, స్వార్థ అధికారులకు సింహ స్వప్నంగా నిలిచారు దివంగత భారత ఎన్నికల చీఫ్ కమిష న్ శేషన్.

భారత ఎన్నికల వ్యవస్థలో భారీ సంస్కరణలు తీసుకొచ్చిన కొన్ని అసాధారణ నిర్ణయాలు భారత ఎన్నికల వ్యవస్థనే మార్చేసి ఎన్నికల కమిషన్ కు ఉన్న అధికారాలు ఏమిటో సామాన్య ప్రజలకు సైతం కనువిప్పు కలిగించిన సంస్కర్త ఆయన. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశంలో ఎన్నికలకు క్రమం, న్యాయం, సమగ్రతను తీసుకు రావడానికి ఆయన చేసిన కఠిన చర్యలకు గుర్తింపుగా 1996 లో ప్రతిష్టాత్మక రామోన్ మాగ్సేసే అవార్డు పొందారాయన. భారత దేశ ఎన్నికలలో బూత్ , ప్రభుత్వ యంత్రాల దుర్వినియోగానికి రిగ్గింగ్ పర్యాయ పదంగా ఉన్న సమయంలో టిఎన్ శేషన్ భారత ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించారు. 1990 నుండి 1996 వరకు దేశంలోని 10 వ ముఖ్య ఎన్నికల కమిషనర్‌గా ఉన్న కాలంలో దేశ ఎన్నికల వ్యవస్థపై తన అధికారాన్ని ముద్రించ గలిగారు. తిరునెల్లాయ్ నారాయణ అయ్యర్ శేషన్ కేరళలోని పాలక్కాడ్ జిల్లా తిరునెల్లైలో డిసెంబర్ 15, 1932 న జన్మించాడు. ఆయన పాఠశాల విద్యను బాసెల్ ఎవాంజెలికల్ మిషన్ హయ్యర్ సెకండరీ స్కూల్ నుండి, పాలక్కాడ్ లోని ప్రభుత్వ విక్టోరియా కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. అతను మద్రాస్ క్రిస్టియన్ కాలేజీ నుండి భౌతిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ సాధించాడు. ఐఎఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించినప్పుడు మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో 3 సంవత్సరాలు ప్రదర్శన కారుడిగా పనిచేశాడు. శేషన్ మొట్టమొదటి పోస్టింగ్ తమిళనాడులోని మదురై జిల్లాలోని దిండిగల్ లో సబ్ కలెక్టర్ గా. ఈ ప్రారంభ పోస్ట్‌లోనే, రాజకీయ నాయకుడి జోక్యం ఉన్నప్పటికీ చట్టాన్ని అమలు చేయడం ద్వారా శేషన్ మొదట తన ధృఢ సంకల్ప పాత్రను చూపించాడు. 1958 లో, శేషన్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్‌గా, గ్రామీణాభివృద్ధి సచివాలయంలో డిప్యూటీ సెక్రటరీగా మద్రాస్‌కు తరలించబడి, 4 సంవత్సరాలు పదవి నిర్వహించాడు. తరువాత, శేషన్ డిసెంబర్ 1964 లో తమిళనాడు లోని మదురై జిల్లా కలెక్టర్‌గా చేరాడు. తర్వాత కాలక్రమంలో ప్రధాన మంత్రి కార్యాలయంలో అటామిక్ ఎనర్జీ విభాగంలో 1969 లో భారత ప్రభుత్వ సీనియర్ పదవులలో మొదటి స్థానానికి శేషన్ నియమితుడయ్యాడు. అక్కడ అటామిక్ ఎనర్జీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. 1972 - 1976 మధ్య పనిచేసిన సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని అంతరిక్ష విభాగంలో జాయింట్ సెక్రటరీ పదవికి 1976 లో బదిలీ అయినప్పుడు ప్రజలను, డబ్బును, వనరులను నిర్వహించడంలో తనదైన శైలి ప్రదర్శించాడు.

తర్వాత శేషన్ తమిళనాడుకు తిరిగి వచ్చి, రాష్ట్ర పరిశ్రమల మరియు వ్యవసాయ కార్యదర్శిగా పనిచేశాడు. తమిళనాడు ముఖ్యమంత్రితో " గొడవ" తరువాత (శేషన్ స్వయంగా గుర్తుచేసుకున్నట్లు), రాజీనామా చేసి, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ సభ్యునిగా ఢిల్లీకి తిరిగి నియమించ బడ్డాడు,

ప్రధాని రాజీవ్ గాంధీ ఆహ్వానం మేరకు, అతను 1985 నుండి 1988 వరకు పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ కార్యదర్శి అయ్యాడు. అలా కొనసాగడంతో పాటు, 1988 తరువాత రక్షణ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా 1989 వరకు తాను నిర్వహించిన అంతర్గత భద్రతా కార్యదర్శిగా శేషన్‌ను రాజీవ్ నియమించు కున్నాడు. పది నెలల తరువాత, ప్రధాని గాంధీ తనపై ఉంచిన నమ్మకానికి రుజువుగా శేషన్ కేబినెట్ కార్యదర్శిగా ఎంపికయ్యాడు. కొద్దికాలానికే, అప్పటి ప్రధాని చంద్ర శేఖర్‌కు న్యాయ మంత్రిగా ఉన్న మిత్రుడు సుబ్రమణ్యం స్వామి చొరవతో, శేషన్‌కు ముఖ్య ఎన్నికల కమిషనర్ పదవిని ఇచ్చాడు. శేషన్ మొదట ఈ ప్రతిపాదనను తిరస్కరించి, రాజీవ్ గాంధీని సంప్రదించి, అంగీకరించాలని నిర్ణయించుకుని, 1990 డిసెంబరులో పదవిని చేపట్టాడు. శేషన్ ఎన్నో ఎన్నికల దుర్వినియోగాలను గుర్తించాడు. సరికాని ఎన్నికల జాబితాల తయారీ, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంలో తప్పిదాలు, బలవంతపు ఎన్నికలు, ప్రచారం చేయడానికి చట్టపరమైన పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయడం, పోలింగ్ బూత్‌లను లాక్కోవడానికి గూండాలను ఉపయోగించడం, అధికారాన్ని సాధారణంగా దుర్వినియోగం చేయడం వంటివి ఉన్నట్లు కనుగొన్నాడు. వెంటనే రాజకీయ ఒత్తిళ్లను ధిక్కరించి ఎన్నికల సంస్కరణలను ప్రవేశపెట్టాడు, తన రాజ్యాంగ అధికారాన్ని ప్రశ్నించమని ప్రభుత్వాన్ని సవాలు చేసే స్థాయికి కూడా వెళ్ళాడు. శేషన్ సంస్కరణలు ముఖంగా... ఎన్నికల సంఘం స్వయం ప్రతిపత్తి, సమగ్రతను కల్పించడం, ఓటర్లకు స్వేచ్ఛ అధికారం ఇవ్వడం, ఎన్నికల విధానాలను సంస్కరించడం, ఎన్నికల చట్టాలను మార్చడం. దేశంలో జాతీయ ఎన్నికలను అమలు చేసే అద్భుతమైన పనిలో, సిబ్బంది, ఉద్యోగులలో అధిక సంఖ్యాకులు విధులను తేలికగా తీసుకున్నారని శేషన్ గమనించాడు. 1992 లో కఠిన నిర్ణయాలు ప్రారంభించాడు. 1993 లో తమిళనాడులో జరిగిన ఎన్నికలపై బ్యూరోక్రసీతో శేషాన్ కు గొడవలు తలెత్తాయి. తమిళ నాడులో భద్రతా దళాలను మోహరించాలని శేషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాడు. వాటిని పూర్తిగా ఉపయోగించు కోవాలని రాష్ట్రాన్ని ఆదేశించాడు. ఈ ఉత్తర్వు ద్వారా శేషన్ దేశ హోంమంత్రితో విభేదించాడు. శేషన్ ఆదేశాన్ని అమలు చేయడానికి నిరాకరించి నప్పుడు, ఎన్నికల కమిషన్ అధికారాన్ని ప్రభుత్వం గుర్తించే వరకు దేశంలో ఎన్నికలు జరగవని శేషన్ నిర్ణయించారు. మళ్ళీ, ఈ సమస్యను సుప్రీం కోర్టుకు పంపారు. తన అభిప్రాయాన్ని చెప్పిన తరువాత, ఈ వ్యూహాత్మక ఉపసంహరణ అతనికి ఓటర్ల దృష్టిలో ఘనతను సంపాదించింది. శేషన్ అధికారాలను తగ్గించడానికి, అక్టోబర్ 1993 లో, పార్లమెంట్ రాజ్యాంగాన్ని సవరించింది. ముఖ్య ఎన్నికల కమిషనర్‌తో అధికారాన్ని పంచుకోవడానికి ఇద్దరు అదనపు కమిషనర్లను చేర్చింది. ఎంఎస్ గిల్ మరియు జివిసి క్రిష్ణ మూర్తి, ఇద్దరూ ఘనులే. సుప్రీంకోర్టులో కొత్త నియామకాలను సవాలు చేస్తూ శేషన్ తిరిగి పోరాడాడు. ప్రత్యేకంగా ఎన్నికల కమిషన్ పనులపై చీఫ్ కమిషనర్‌కు పూర్తి నియంత్రణ ఇస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. ఓటర్ల హక్కుల గురించి ప్రజలలో అవగాహన కల్పించడంలో శేష న్ సఫల మైనాడు. చట్టబద్ధమైన ఓటర్లందరికీ ఫోటో ఐడెంటిఫికేషన్ కార్డులను జారీ చేయాలని 1992 లో శేషన్ ప్రభుత్వానికి పిలుపు నిచ్చారు. ఈ చర్య అనవసరమని, ఖరీదైనదని రాజకీయ నాయకులు తీవ్రంగా నిరసించారు. ప్రభుత్వం చర్యల కోసం 18 నెలలు వేచి ఉన్న తరువాత, ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే, జనవరి 1, 1995 తరువాత ఎన్నికలు జరగవని శేషన్ ప్రకటించారు. శేషన్ పట్టు బట్టడంతో, ప్రభుత్వం ఐడి కార్డులు ఇవ్వడం ప్రారంభించింది. ఎన్నికల ప్రక్రియలో చట్టం అమలులో కఠినమైన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేశాడు. అర్హత కలిగిన ఓటర్లందరికీ ఓటరు ఐడిల జారీ, ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుపై పరిమితి, ప్రగతిశీల, స్వయంప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్... ఎన్నికలను నిర్వహించే రాష్ట్రాలు కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ఓటింగ్ యంత్రాలు, ఎన్నికల అధికారులను వినియోగించాడు. ఓటర్లకు లంచం ఇవ్వడం లేదా బెదిరించడం, ఎన్నికల సమయంలో మద్యం పంపిణీ, ప్రచారం కోసం అధికారిక యంత్రాల ఉపయోగం, ఓటర్ల కుల లేదా మత భావాలకు విజ్ఞప్తి, ప్రార్థనా స్థలాలను ప్రచారానికి ఉపయోగించడం, ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్లు, అధిక వాల్యూమ్ స్పీకర్లు ఉపయోగించడం, తదితరాలను నియంత్రించే కఠిన చర్యలు గైకొన్నాడు. 1997 లో భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసి కేఆర్ నారాయణన్ చేతిలో ఓడిపోయాడు. 10 నవంబర్ 2019న (వయసు 86) చెన్నైలో మరణించాడు.

# సాటిలేని మేటి ప్రజా సేవకుడు తెన్నేటి

తెన్నేటి విశ్వనాథం ఆంధ్ర ప్రదేశ్ చరిత్రలో ప్రత్యేక స్థానం పొందిన మహనీయుడు. స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడు, విద్యావేత్త, సంఘ సేవకుడు, రచయితగా ఆయన వివిధ రంగాల్లో తన సేవలను అందించారు. ఆయన జీవితం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణగా నిలిచి పోయింది.

తెన్నేటి విశ్వనాథం 1895లో ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో జన్మించారు. విద్యకు అతి పెద్ద ప్రాధాన్యం ఇచ్చిన విశ్వనాథం, మద్రాస్ విశ్వ విద్యాలయంలో బి.ఎ., ఎం.ఎ. పూర్తిచేసి, తిరువనంత పురంలో న్యాయవాద విద్యను కూడా అభ్యసించారు. న్యాయవాదిగా కెరీర్ ప్రారంభించినప్పటికీ, స్వాతంత్ర్యోద్యమం పట్ల ఉన్న ఆసక్తి ఆయనను రాజకీయాల్లోకి తీసుకెళ్లింది. మహాత్మా గాంధీ ప్రభావంతో తెన్నేటి విశ్వనాథం స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. అనేక సార్లు జైలు శిక్షను అనుభవించినప్పటికీ, తాను నడిపిన పోరాటానికి వెనుకడుగు వేయలేదు. ఆయన ప్రజలకు స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం విశ్వనాథం నిరంతరం శ్రమించారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని స్థాపించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో ఉక్కు కర్మాగారం స్థాపన కోసం పోరాడ్డ, అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడే విధంగా చూడమన్నారు. అలాగే రాష్ట్రంలో వివిధ సాంఘిక మరియు ఆర్థిక సంస్కరణలను అమలు చేశారు. విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు తెన్నేటి విశ్వనాథం గారి కృషి ప్రధాన పాత్ర పోషించింది. ఈ కర్మాగారం ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో ఉద్యోగ అవకాశాలను సృష్టించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసింది. ఈ కర్మాగారం స్థాపనలో ఆయన చేసిన కృషి రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతమిచ్చింది. తెన్నేటి విశ్వనాథం రచనా రంగంలోనూ కృషి చేశారు. ఆయన రాసిన భగవద్గీత పై వ్యాఖ్యానం, కలవరింతలు, నవజీవనము వంటి పుస్తకాలు ప్రాచుర్యం పొందాయి. ఈ రచనల్లో భారతీయ సంస్కృతిని, విలువలను గౌరవిస్తూ, జీవితాన్ని సానుకూల దృష్టితో చూసేలా ప్రజలను ప్రేరేపించారు. విశ్వనాథం పేదల, దళితుల, బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. సంఘ సేవకుడిగా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అనేక కార్యక్రమాలు నిర్వహించారు. గాంధేయ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల హక్కుల రక్షణ కోసం అన్ని రంగాల్లో తమకు తోచిన మార్గాల్లో పనిచేశారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని స్థాపించేందుకు ఆయన చేసిన కృషి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతికి పునాది వేసింది. 1965 నవంబర్ 10న తెన్నేటి విశ్వనాథం పరమపదించారు. అయితే ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాలలో ఎప్పటికీ నిలిచి పోయాయి. ఆయన దేశభక్తి, సాహిత్యం, సాంఘిక సేవలు, మరియు రాజకీయ దృక్పథం తరతరాలకు స్ఫూర్తిగా నిలిచాయి.



## ప్రపంచ సైన్స్ దినోత్సవం - విజ్ఞాన శాస్త్రానికి పర్వ దినం

ప్రపంచ సైన్స్ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 10న జరుపు కుంటారు. ఈ రోజు సైన్స్ ప్రాముఖ్యతను గుర్తించడం ద్వారా మానవాళి అభివృద్ధికి దోహదం చేసే విజ్ఞాన శాస్త్రంపై అవగాహన పెంచుతుంది. సైన్స్ ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, సమస్యలను పరిష్కరించడానికి, జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచ సైన్స్ దినోత్సవం ప్రధానంగా నాలుగు ప్రధాన కారణాల కోసం జరుపుకుంటారు. సైన్స్ మన ఆరోగ్యం, ఆహారం, శక్తి, పర్యావరణం వంటి అనేక రంగాలలో కీలక పాత్ర పోషిస్తుంది. సైన్స్ వినియోగం ఎలా జరుగుతుందో, అది ప్రజలకు ఎలా ఉపయోగ పడుతుందో ఈ రోజుతో అవగాహన కలుగుతుంది. వివిధ రంగాల్లో పరిశోధనలు, కనుగొనడాలు చేసిన శాస్త్రవేత్తలు విజ్ఞాన శాస్త్రానికి అసాధారణ చేసిన కృషిని గౌరవించడానికి ఈ రోజు ఒక మంచి అవకాశం. సైన్స్ ఆవిష్కారాలు, పురోగతులు సాంఘిక జీవనానికి ప్రయోజనం చేకూరుస్తాయి. సైన్స్ లోని కొత్త ఆవిష్కారాలను సొంతంగా మన జీవనంలో అనుసంధానించడం, వాటిని సమాజానికి సమర్పించు కోవడం ఈ రోజు ప్రాధాన్యత. యువతలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడం, పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వడం, తద్వారా కొత్త శాస్త్రవేత్తలను తయారు చేయడం కోసం ఈ రోజు ఒక ప్రేరణ. ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజును పలు రకాల కార్యక్రమాలతో జరుపు కుంటారు. పాఠశాలలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు విద్యార్థులకు తమ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించే అవకాశం ఇస్తాయి. ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొనే సదస్సులు నిర్వహించ బడతాయి. యువతలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు అనేక రకాల సైన్స్ పోటీలు నిర్వహించ బడతాయి. సైన్స్ రంగానికి సంబంధించిన డాక్యుమెంటరీలు, చిత్రాలు ప్రదర్శించ బడతాయి. సందర్శకుల కోసం సైన్స్ మ్యూజియంలు ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తాయి. ప్రపంచ సైన్స్ దినోత్సవం విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యతను గుర్తించే ఒక ప్రత్యేకమైన రోజు. సైన్స్ మన జీవితాలను మెరుగుపరిచే ఒక సాధనం మాత్రమే కాదు, అది సమాజానికి, ప్రపంచానికి పురోగతిని అందించే ఒక గొప్ప శక్తి. అందుకే, మనం ఈ రోజును జరుపుకోవడం ద్వారా సైన్స్ పట్ల గౌరవాన్ని, యువతకు సైన్స్ పై ఆసక్తిని పెంచడానికి కృషి చేయాలి.

# పదోన్నతులు పొందిన తోటి స్నేహితులకు ఘన సన్మానం



జన్నారం, నవంబర్ 9(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలోని 1986–87 లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో పదోన్నతి పొందిన నలుగురు పూర్వ విద్యార్థులను తోటి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించుకున్నారు. ఆదివారం రోజున వారు జన్నారం మండల కేంద్రంలోని పీ ఆర్ టీ యూ భవన్ లో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జగిత్యాలలో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ వెల్ఫర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఆర్. చిత్రు పటేల్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా, ఉట్నూర్ మండలం లో ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయునిగా పదోన్నతి పొందిన సీ హెచ్. లక్ష్మణ్, మంచిర్యాల మహిళ పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ గా దస్తగిరి, జగిత్యాలలో ఏ ఆర్ ఎస్ ఐ గా జీ నర్సయ్య, ఎస్ జి టి గా పనిచేస్తున్న గుండి నరహరిశర్మ స్కూల్ అసిస్టెంట్ గా పదోన్నతులు పొందారు. అనంతరం వీరిని పీ ఆర్ టీ యూ మండల అధ్యక్షులు కట్టా రాజమౌళి, సంఘం నాయకులు అనుముల రాజన్న, రాజా రావ్ లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుమారు ముప్పై మంది తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న ఆరుగురిని పట్టుకున్న పోలీసులు




బెజ్జూర్ నవంబర్ 9 (వుదయం ప్రతినిధి) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం కాగజ్‌నగర్ మండలంలోని బోరిగావ్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వారి నుండి రూ. 2,890 నగదు మరియు 52 ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకొని కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా పేకాట, మరియు ఇతర అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజు కందూరి, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, పోలీస్ కానిస్టేబుల్స్ విజయ్, రమేష్ మరియు హోంగార్డ్ శేఖర్ లు పాల్గొన్నారు.

# కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చింది



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 09(వుదయం ప్రతినిధి): కాకతీయులు నిర్మించిన కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చిందని సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారులు తెలిపారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారుల బృందం12 మంది అనురాగ్ రంజన్, వటాస్ రాజ్, కృష్ణ ఝా విపశయన తన్వర్ కృష్ణ సి విశేష్ సింగ్ తుషార్ సింగ్ ఆదిత్య సింగ్ మయాంక్ ఖండేల్వాల్ మణిమాల ఎన్ విశాల్ సింగ్ అక్షయ్ విలాస్, రితికా రాత్ కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సాంప్రదాయబద్ధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ విశిష్టతను తాళ్లపల్లి యాదగిరి గౌడ్ వివరించారు. ఆలయ చరిత్రను తెలుసుకొన్న అధికారుల బృందం సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారులు మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం చాలా ఆనందంగా ఉందని, ఇక్కడి ఆలయాలు తమను ఎంతో ఆకట్టుకుందని తెలిపారు. రాతి కట్టడాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్, మహా ముత్తారం డీటీ సందీప్, గణపురం ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల తిరుపతి రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాల తనిఖీ



మహబూబ్ నగర్ నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని బండ్లగేరి, వీరన్నపేట, టి డి గుట్ట లోని పలు రేషన్ దుకాణాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ రాజీవ్ రెడ్డితో కలిసి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భగా ఆయన పట్టణంలోని షాప్ నంబర్ 34లో డీలర్ కాకుండా మరొక వ్యక్తితో షాపును నడిపిస్తున్న కారణంగా డీలర్ కు షోకేస్ నోటీసు ఇవ్వాలని అర్బన్ తహశీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అయిన మాట్లాడుతూ డీలర్లు రేషన్ దుకాణాలు సమయానికి అనుగుణంగా ఉదయం సాయంత్రం వేళల్లో తప్పనిసరిగా తెరిచి ఉంచాలని ఆదేశించారు.

# ఐద్వా మహిళా సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి



మధిర, నవంబర్9(వుదయం ప్రతినిధి): జనవరి 25 నుండి 28 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి హైదరాబాద్ నగరంలో జరగనున్నాయి. 14వమహిళా సంఘం జాతీయ మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ మహిళా సంఘం మధిర నియోజకవర్గ కార్యదర్శి పయ్యావుల ప్రభావతి అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత మండల కార్యదర్శి గౌడరాజు ధనలక్ష్మి మండల నాయకులు తేజావత్ శ్రీదేవి మాలావత్ బాలి కృష్ణకుమారి మరియు మహిళా సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు

# నో డ్రగ్స్ సేవ్ లైఫ్

**–గంజాయి బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు**

**–రూరల్ ఎస్సై సిహెచ్ గోపాల్ రెడ్డి**



కోదాడ ,నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): కోదాడ మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్ లో జిల్లా ఎస్పీ కే నరసింహా ఆదేశాల మేరకు రూరల్ ఎస్సై సిహెచ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గంజాయి డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి మత్తులో చిత్తుకావద్దని కుటుంబాలకు దూరం కాకుండా విద్యపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మండలంలోని గోరంట్ల గ్రామం ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ పాల్గొని యువత గంజాయి డ్రగ్స్ బానిసలు కావడం వల్ల కలిగే అనర్థాలను విచిత్ర వేషధారణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏఎస్ఐ మల్లయ్య పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

**–జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్**



బెజ్జూర్ నవంబర్ 9 (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని బెజ్జూర్ ,బారెగూడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు వసతులు కల్పించాలని ఐకెపి సిబ్బంది కి సూచించారు. రైతులు పండించిన వారి ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాల్లో విక్రయించాలని అన్నారు. దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ధి పొందాలన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం మమోహన్ దాస్ సిసి జంగిటి రంగయ్య ,వివోఏ పెద్దల సంతోష్ తదితరులున్నారు.

# రోడ్డెక్కిన లింగయ్యపల్లి గ్రామస్తులు



జన్నారం, నవంబర్ 9(వుదయం విలేకరి) అటవీ అధికారులు దౌర్జన్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ జన్నారం మండలంలోని లింగయ్యపల్లి గ్రామస్తులు ధర్నా చేశారు. ఆదివారం జన్నారంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వాగు వంతెన వద్ద వారు రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. గొర్రె పిల్లల కోసం తాము మేత తీసుకుని వెళ్తుంటే అటవీ అధికారులు తమ వాహనాన్ని సీజ్ చేసి ఎఫ్ డి వో కార్యాలయానికి తరలించాలని మండిపడ్డారు. ఎస్సై అనూష అక్కడ చేరుకొని వారికి సర్ది చెప్పారు. దీంతో గ్రామస్తులు శాంతించారు.

# గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు




బెజ్జూర్ నవంబర్ 9 ( వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆసిఫాబాద్ మండలం లోని ఎప్పల్ నావేగావ్ బస్ స్టాప్ వద్ద అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకున్నారు. ఎప్పల్ నావేగావ్ గ్రామానికి చెందిన టేకం చిలుకయ్య అక్రమంగా గుడుంబా తరలిస్తున్న సమయంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు. ఈ దాడిలో మొత్తం 10 లీటర్ల గుడుంబా మరియు బజాజ్ డిస్కవర్ బైక్ స్వాధీనం చేసుకొని, ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హానికరమైన అక్రమ గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ చర్యలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్సై రాజు కందూరి, హెడ్ కానిస్టేబుల్ మహ్మూద్, కానిస్టేబుల్స్ సంజీవ్, దేవేందర్ లు పాల్గొన్నారు.

# నీట మునిగి యువకుడు మృతి



పాపన్నపేట,నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): నీట మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని చెక్ డ్యాం సమీపంలో చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు... మండల పరిధిలోని నార్సింగి గ్రామానికి చెందిన వడ్ల మహేష్ (33), అదే గ్రామానికి చెందిన నర్సింలు అనే స్నేహితుడితో కలిసి బుధవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా ఏడుపాయల ఆలయానికి వెళ్లారు. అక్కడి నుంచి మహేష్ హైదరాబాద్ లో బంధువుల ఇంటికి వెళ్తానని చెప్పడంతో నర్సింలు ఒక్కడే తిరిగి గ్రామానికి వెళ్లాడు. కాగా మరుసటి రోజు బంధువులకు వాకబు చేయగా మహేష్ తన వద్దకు రాలేదని చెప్పారు. దీంతో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసం గాలించారు. శనివారం ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఏడుపాయల చెక్ డ్యాం సమీపంలో నీటిలో తెలియాడుతున్న యువకుడి మృతదేహం స్థానికులకు కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఆనవాళ్లను బట్టి మృతి చెందినది మహేష్ గా నిర్ధారించారు. కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి తల్లి వజ్రమ్మ ఫిర్

# పుల్లూరి రమేష్‌కు ఘన సన్మానం



పెద్దపల్లి జిల్లా: నవంబర్ 9 (వుదయం ప్రతినిది) .:మీర్జంపేట గ్రామానికి చెందిన పుల్లూరి రమేష్ ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా డా. పోశాల సదానందం గౌడ్, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. రమేష్ తన విద్యా ప్రయాణంలో కష్టపడి సాధించిన విజయాన్ని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన సదానందం గౌడ్ విద్య ద్వారా గ్రామ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. యువత విద్యలో ముందుకు రావాలని, సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వల వెంకట్ రెడ్డి, కేక్కర్లా తిరుపతి, ఉల్లి మల్లేష్, పుల్లూరి సాగర్, పుల్లూరి రాజు, పుల్లూరి సదయ్య, పుల్లూరి సమ్మయ్య, సిరికొండ కొమురయ్య, పుల్లూరి రాజయ్య, పుల్లూరి కనకరాజు, సిరికొండ సతీష్, పుల్లూరి ప్రవీణ్, కోడిదల రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలంటే ప్రచారం



జయశంకర్ భూపాలపల్లి నవంబర్09(వుదయం ప్రతినిధి): రాజీ మార్గమే రాజమార్గం అంటూ మహాదేవపూర్ మండలంలో ఎస్సై పవన్ కుమార్ నేతృతంలో పోలీస్ లు గ్రామాలలో ఆదివారం ప్రచారాన్ని నిర్వహించారు ఈనెల 15వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటుచేసి కేసుల పరిష్కారం కొరకు మహాదేవపూర్ మండలం లోని ప్రజలు ఎవరైతే కేసులు నమోదు అయ్యి ఉండి కక్షి దారులు రాజీ మార్గం ద్వారా పరిస్కరించుకోగలరని,లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం ప్రజలకు లాభదాయకమైన అవకాశంఅని, రాజీ మార్గమే రాచ మార్గం అని, అందువల్ల సంబంధిత కేసుల పార్టీలు తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే విధంగా ముందుకు రావలసిందిగా కోరుతున్నట్లు ఎస్సై పవన్ కుమార్ పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది గ్రామాలలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పెద్దవంగర, నవంబర్ 9 (వుదయం ప్రతినిధి):వారంతా చిన్ననాటి స్నేహితులు, అంతా కలిసి మెలిసి చదువుకున్నారు. పెరిగి పెద్దయ్యాక, ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు మృతి చెందాడని తెలుసుకునిహొ చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పంతో, బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపారు. తమకు చేతనైన సాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సేకరించిన నగదు మొత్తాన్ని స్నేహితుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పోచారం శివారు భద్రు తండాకు చెందిన ధరావత్ సోమాని (41) ఇటీవల గడ్డి మందు తాగి మృతి చెందాడు. 1997–98 పదో తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు కలిసి రూ. 21 వేలు



స్నేహితుడి భార్య అనిత, కుమారుడు వేణు కు అందజేశారు. స్నేహితుడితో ఉన్న జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో కొమరమల్లు, సంపత్, రాము, సోమన్న, శ్రీనివాస చారి, లక్ష్మణ్, మేనక, రోజా, లలిత, కళ్యాణి, నాగమణి, ఉదయ్, కుమార్, నరేష్, రమేష్, చంద్రశేఖర్, శ్రీను, సతీష్, శ్రీను, మురళి, సుధాకర్, రమేష్, రామకృష్ణ, గోపాల్, స్వామి, ఎర్రన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు భారీ స్పందన

మహబూబ్ నగర్ నవంబర్ 9 (వూదయం ప్రతి నిధి): మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో, మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ (NMMS) మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు మంచి స్పందన లభించింది. మహబూబ్నగర్ పట్టణంలోని వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థి విద్యార్థులు 600 మంది విద్యార్థులు ఈ మెరిట్ స్కాలర్ షిప్ స్క్రీనింగ్ పరీక్షలో పాల్గొన్నారు. స్థానిక మాడ్రన్ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 400 మంది విద్యార్థులు, హన్వాడ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 200 మంది విద్యార్థులు పరీక్ష వ్రాశారని మహబూబ్ నగర్ ఫస్ట్ కోఆర్డినేటర్ గుండా మనోహర్ ఈ వివరాలు వెల్లడించారు. ఈ పరీక్షలో మెరిట్ సాధించిన 100 మంది విద్యార్థులకు జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి శ్రీ లలితాంబికా అమ్మవారి ఆలయం ప్రాంగణంలో పది రోజులపాటు ఈనెల 12 నుంచి 22 వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణను నిష్ణాతులైన



అధ్యాపకులు ఆధ్వర్యంలో అందించనున్నట్లు ఆయన చెప్పారు. ఫైనల్ పరీక్ష ఈ నెల 23 వ తేదీన జరగనుందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరీక్షా కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, వందేమాతరం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి , హన్వాడ మండల ఎంఇఓ గోపాల్ నాయక్, తాటికొండ ప్రధానోపాధ్యాయులు బాలు యాదవ్, మాడ్రన్ స్కూల్ హెచ్ ఎం దత్తు రవి, హన్వాడ మండల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సత్యసాయి మందిరంలో అఖండ భజన

నాగర్ కర్నూల్ నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): భజనలు,ఆధ్యాత్మిక అలవాటు తో మానసిక ఉల్లాసం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు 23 నవంబర్ 2025 సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు 24 గంటల పాటు నిర్విఘ్నంగా ప్రత్యేక అఖండ భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో ప్రస్తుత కాలానికి ఆధ్యాత్మికను అలవాటు చేసుకుంటేనే మానసిక ప్రశాంతత, ఉల్లాసం, మానసిక ఉత్సాహం గా ఉండుటకు ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు సూచించిన సేవా, ప్రేమ, హానియేతర తత్వాలను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఆదివారం నాడు సాయి బాబా మందిరంలో బాల వికాస్ విద్యార్థులచే జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. నాగర్ కర్నూల్ పట్టణంలోని అన్ని జోన్



ల భజన మండలి బాధ్యులు,సభ్యులు, బాలవికాస్ గురువులు, సత్యసాయి యువత, సేవాదళ్,భజన,మహిళమండలి,అన్ని విభాగాల బాధ్యులు, సభ్యులు ,భక్తులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేడు గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మందిరంలో సోమవారం నాడు ఉదయం జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేసిన గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు మరియు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు మందిరంలో నిర్వహిస్తున్నట్లు సత్య సాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వప్రసాద్ తెలిపారు.

# అందరం కలిస్తేనే బీసీలకు రిజర్వేషన్లు సాధ్యం



మహబూబ్ నగర్ నవంబర్ 9 (వుదయం ప్రతి నిధి): బీసీ సమాజ్ చాయ్ పే చర్చ లో మోదల శ్రీనివాస్ సాగర్ బీసీ సమాజ్ మహబూబ్ నగర్ జిల్లా ఆధ్వర్యంలో క్రిస్టియన్ పల్లి లోని ఎం వి ఎస్ కళాశాల మైదానంలో ఆదివారం చాయ్ పే చర్చ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోదల శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు అమలు కావాలంటే అన్ని పార్టీల నాయకులు కలిసి పనిచేస్తేనే సాధ్యమవుతాయని అన్నారు.తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితేనే తప్ప బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత వస్తుందని, బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలని లేనిపక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందన్నారు. వివిధ కుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ బీసీ భావజాలాన్ని నియోజకవర్గాలకు మండలాలకు గ్రామస్థాయికి విస్తరించినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని మన ఓటు మనకే వేసుకుని బీసీలను అత్యధిక మందిని చట్టసభల్లోకి పంపేందుకు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం గౌరవ అధ్యక్షుడు రామచంద్రయ్య, రిటైర్డ్ సబ్ రిజిస్టర్ వెంకటయ్య, రిటైర్డ్ జిహెచ్ఎం శ్రీనివాసులు,రిటైర్డ్ టీచర్ భగవంతు,రిటైర్డ్ ఎంఈఓ కురుమూర్తి,BTF జిల్లా అధ్యక్షుడు పట్నం చెన్నయ్య, BTF జిల్లా ప్రధాన కార్యదర్శి బాల శంకర్, రిక్వైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం.ఎన్. విజయకుమార్, ఇంటలెక్చువల్ ఫోరం జుర్రు నారాయణ యాదవ్,కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, సగర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, జాంధ్ర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మహేందర్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా యూత్ ప్రెసిడెంట్ పాలమూర్ వెంకటేష్ గౌడ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్నగర్ నియోజకవర్గ కన్వీనర్ దుర్గేష్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ ఆంజనేయులు, టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ పట్టణ ఉపాధ్యక్షుడు టి .కృష్ణ, ఉమాపతి, బీరయ్య, వెూహన్, వెంకటయ్య ,భాస్కర్,రాఘవేంద్ర, టీచర్ కృష్ణ, వెల్డర్ నరేందర్, రఘు,సాయి శంకర్, జగన్, బీసీ నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల మంత్రి వివేక్ తో కలిసి ప్రచార నిర్వహించిన జువ్వాడి బ్రదర్స్



కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న షేక్ పేట డివిజన్ లో మంత్రి వివేక్ తో కలిసి ఆదివారం ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆయన సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఆదిశగా కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయం

## -ధీమా వ్యక్తం చేసిన జువ్వాడ బ్రదర్స్





కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడ నరసింహారావు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న షేక్ పేట లో ఆదివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆయన సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని కావున ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమన్నారు ఇట్టి ప్రచారంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆయన సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వాసవి మాత భక్తులు ఆధ్యాత్మిక కుటుంబం పాదయాత్ర

## -పాదయాత్రను జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ వాసవి మాతా భక్తులు ఆధ్యాత్మిక కుటుంబం ధర్మశాల దగ్గర నుంచి పెంబట్ల వాసవి మాతా ఆలయం వరకు పాదయాత్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో వైశ్య సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగిందని వాసవి మాతా ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలని ప్రపంచంలోనే అత్యధిక యువ శక్తి భారత దేశంలో ఉందని యువత దేశానికి వెన్నెముక అని యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు నేటి యువత భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని భక్తి భావనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగిందని మన మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలన్నారు ఈ కార్యక్రమంలో జంబర్తి రాజ్ కుమార్ కోటేశ్వర రావు చంద్రమౌళి అర్వపల్లి శ్రీనివాస్ సురేష్ వాసవి మాతా భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా సుధా బ్యాంకు ఎన్నిక



సూర్యాపేట ,నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట పట్టణంలోని సుధా బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సుధా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారి మురళీ రమణా ఆధ్వర్యంలో గత పది రోజులుగా కొనసాగిన ఎన్నిక ప్రక్రియ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. బ్యాంక్ చైర్మన్ గా మీరా మహదేవ్, వైస్ చైర్మన్ గా కక్కిరేణి చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఎన్నికైన పాలకవర్గ సభ్యులతో ఎన్నికల ప్రధాన అధికారి ప్రమాణస్వీకారం చేయించారు. ఏడుసార్లు ఏడుసార్లు పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికవ్వటం సహకార బ్యాంకుల చరిత్రలో రికార్డు అని ఎన్నికల అధికారి చెప్పుకొచ్చారు. వాటాదారులందరూ మా ఉపయోగించిన విశ్వాసాన్ని మెరుగైన ఫలితాలతో నిరూపించుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.

# లింగపాలెం రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


సత్తుపల్లి నవంబర్ 9 (వుదయం ప్రతినిధి ) వేంసూరు మండల పరిధిలోని లింగపాలెం గ్రామంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రక్కును కారు వెనుక నుంచి ఢీకొని వ్యక్తి మృతి చెందాడు . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి రాత్రి సుమారు 11:30 గంటల సమయం లో ఏపూరు గ్రామం పెద్దప్పాడు మండలం ఏలూరు జిల్లాకీ చెందిన కుటుంబ సభ్యులు ఒకరు బెజవాడ వెంకటేశ్వరావు అతని భార్య సావిత్రమ్మ కుమారుడు అజయ్ మరియు బంధువు జయమ్మ కలిసి ఏపీ 39 జెకె 1567 నుంబరు గల కారు లో భద్రాచలం వెళ్లి స్వామి వార్ని దర్శనం చేసకొని తిరిగి స్వగ్రామం వెళ్తుండగా మార్గమధ్యలో వేంసూరు మండలము లింగపాలెం గ్రామం వద్దకు వచ్చేసరికే కారు నడుపుతున్న అజయ్ అజాగ్రత్తగా అతివేగం గా కారును నడపడంతొ కారు అదుపు తప్పి రోడ్ ప్రక్కన పార్కింగ్ చేసి వున్న ట్రాక్టర్ ట్రాక్కు కు ఢీకొనడంతో ఈ ప్రమాదం లో బెజవాడ వెంకటేశ్వరరావు (63 )తలకు తీవ్ర గాయం పడడంతో ప్రమాద స్థలం లోనే మృతిచెందిన్నాడని. మృతుని భార్య సావిత్రమ్మ. వారి బంధువు జయమ్మ లు తీవ్రంగా గాయపడగా సత్తుపల్లి శ్రీనిధి హాస్పిటల్కి తరలించి ప్రధమ చికత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏలూరు మహా లక్ష్మి హాస్పిట్లకి తరలించిన్నారని మృతుని అన్న కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు



బొల్లారం,నవంబర్9 (వుదయం ప్రతినిధి): బొల్లారం మున్సిపల్ పరిధిలోని కేబీఆర్ కాలనీ శ్రీ సాయిబాబా ఆలయంలో సమర్థ సద్గురు సాయినాథ ద్వాదశ వార్షికోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డీ కుటుంబ సభ్యులతో కలిసి సాయినాధుడి సన్నిధిలో 108 కళాశాలతో అభిషేక పూజలు పంచామృత అభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ద్వాదశ వార్షికోత్సవాలను రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. సాయినాథుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలలో పాల్గొన్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి నాయకులు నరేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

# గ్యార్మీ ఉత్సవాల్లో పాల్గొన్న యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి



బొల్లారం,నవంబర్ 9(వుదయం ప్రతినిధి): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోనీ గౌస్ ఈ ఆజామ్ గార్మి సందల్ షరీఫ్ ఉత్సవాలను ఆదివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హజ్రత్ గౌస్ ఈ ఆజాద్ దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మున్సిపల్ యువజన నాయకుడు వి ప్రవీణ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అల్లా అందరిని చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు గార్మి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు వెంకటయ్య, నాని, శ్రీనివాస్, విశ్వనాధ్, మైనార్టీ సోదరులు షరీఫ్, గౌస్, అఫ్రోజ్, అన్వార్, ఫాజిల్, అబ్దుల్, అతిక్, షేఫీ, కరీం, పాషా తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి గారు మామిడిపల్లి గ్రామ స్మశాన వాటికనుకొంచెంపట్టించుకోండి

## -వర్షపు నీళ్లతో నిండిన స్మశాన వాటికవిషసర్పాలకునిలయంగామారింది.

## -పట్టించుకోని మున్సిపల్ అధికారులు



హైదరాబాద్,నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని రంగా నాయకుల కాలనీ బాలాపూర్ మండల్ మామిడిపల్లి గ్రామ స్మశాన వాటిక ను పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా సబిత ఇంద్రారెడ్డి ఉన్నారని రంగనాయకుల కాలనీ బాలాపూర్ మండలం మామిడిపల్లి గ్రామంలో ఉన్న స్మశాన వాటిక లో విపరీతంగా చెట్లు పెరిగాయని విష సర్పాలకు నిలయం గా మారిందని ప్రజలను ప్రాణ నష్టం జరగకముందే మున్సిపల్ అధికారులతో తక్షణమే స్మశాన వాటిక లో నిలిచిన నీటిని తీసివేయాలని అలాగే దట్టంగా పెరిగిన చెట్లను తొలగించాలని మామిడిపల్లి గ్రామ ప్రజలకు ప్రాణహాని జరగకుండా కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పేటలో షార్ట్ సర్క్యూట్ తో పేలిన ఫ్రిజ్



నారాయణపేట నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రూట్ లో మోనప్ప గుట్ట సమీపంలో షార్ట్ సర్క్యూట్ తో ఫ్రిడ్జ్ పేలిన సంఘటన ఒకటి ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి ఇంటి యజమాని కురువ వెంకటప్ప అందించిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఇంటికి తాళం వేసి అశోక్ నగర్ వీధిలో ఒక కార్యక్రమానికి వెళ్లినట్టు తెలిపారు. కాగా సాయంత్రం తాళం వేసిన ఇంటి నుండి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి తమకు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నట్లు ఆయన తెలిపారు. అప్పటికే ఇంటి లోపల పొగలు కమ్ముకోవడంతో ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించినట్లు వారు తెలిపారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని లోపలికి వెళ్లడానికి దారి లేకపోవడంతో వెనుక నుండి కిటికీ బద్దలు కొట్టి పైపుల ద్వారా నీటితో మంటలను పొగను ఆర్పినట్లు ఆయన తెలిపారు. దీనితో ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్ ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమైనట్టు ఆయన తెలిపారు.

# వీరభద్రుడి సన్నిధిలో భక్తుల తాకిడి



గుమ్మడిదల నవంబర్ 9(వుదయం ప్రతినిధి): గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్న గ్రామం భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయానికి కార్తీకమాసం ఆపై ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. క్యూలైన్లు బారులు తీరాయి. భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో శశిధర్ గుప్త పర్యవేక్షకులు సోమయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు. సెలవు దినం కావడంతో ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది.

# పాలమూరులో మూఢ విశ్వాసాలపై సదస్సు



మహబూబ్ నగర్ నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో అయ్యన్న గారి యాదిలో అనే కార్యక్రమాన్ని నాస్తిక సమాజం బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సైన్సు మూడవ విశ్వాసాలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షులు చింతకింది జనార్ధన్ అధ్యక్షత వహించగా బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పట్నం చెన్నయ్య అయ్యన్న గురించి వారితో తమకున్న సన్నిత్యాన్ని వారు చేసిన పోరాటాలను చైతన్య కార్యక్రమాలను అయ్యన్న యాదిని గుర్తు చేస్తూ పాలమూరు నరేంద్ర దబోల్ కరగా అభివర్ణించారు. అనంతరము ఈ సదస్సు ముఖ్య వక్తగా అంబటి నాగయ్య, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు, మతము- చరిత్ర అనే అంశంపై మాట్లాడుతూ ఆదిమ కాలము నుండి మతాలు ఏ విధంగా ప్రతిఘటన ఎదుర్కొంటున్నాయో స్థూలంగా వివరించారు.అందులో భాగంగా వేదాల కాలం నుండి ప్రతి మతంలో ఉన్న లోపాలను, అమానవీయ అంశాలను ఎదుర్కోవడానికి అదే మతంలో ప్రతిఘటన ఎదురు కావడం ద్వారా మార్పు చెందుతు మనుగడ సాగించిందో, అదే భాగంగా ఉపనిషత్తులు తర్వాత బుద్ధిజం, జై నిజం, అద్వైతం, ద్వైతం, తర్వాత చార్వాకులు, లోకాయుతులు, ఈ విధంగా ప్రతిఘటనను ఎదుర్కొంటూ, ప్రస్తుతం సనాతన ధర్మ రూపంలో కొనసాగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం భారత సమాజంలో ఆర్ఎస్ఎస్ చరిత్రలో నీ అవలక్షణాలను సనాతన ధర్మం రూపంలో కొనసాగిస్తూ ప్రజలను విడదీస్తూ మెజారిటీ మతోన్మాదాన్ని ఎక్కిస్తూ పాసిజాన్ని సమాజంపై రుద్దుతున్నారు.వారి ఆధిపత్యం చెలాయిస్తూ ఇదే ప్రజా చైతన్యం అని ఇదే దేశభక్తి అని చాటుతున్నారు.మధ్యాహ్నం రెండో సెషన్లో ఏ భాస్కర్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ప్రొఫెసర్ జయ కుమార్ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై ఉపన్యసించారు.అనంతరం వాటిపై సభ్యుల యొక్క ప్రశ్నలకు సమాదానాలు తెలుపుతూ ప్రజలు ఎందుకు మూఢ విశ్వాసాన్ని నమ్ముతున్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రవికుమార్ కార్యదర్శి విజయకుమార్,నసిక సమాజం యువనాయకుడు బాలరాజు,మహబూబబ్ నగర్ కార్యదర్శి చెన్నయ్య, డీటీఫ్ నాయకులు వామనకుమార్ పాలమూరు అధ్యయనవేదిక కార్యదర్శి రాఘవచారి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలెం వెంకన్న దేవాలయ ఆవరణలో కార్తీక మాస కోటి దీపోత్సవం



నాగర్ కర్నూల్ నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ ఆలార్మెల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో కార్తీక మాసం పురస్కరించుకొని కార్తీకమాస కోటి దీపోత్సవం కార్యక్రమం కార్తిక సోమవారం నాడు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి తెలిపారు. భక్తులకు దీపాలు వెలిగించుటకు సంబంధిత పూజా సామాగ్రి ఆలయ ఆవరణలో దాతలు ఉచితంగా అందజేస్తారని ఆయన తెలిపారు. కార్తీక మాసం వశిష్టం కార్తిక దీప విశిష్టతను ఆధ్యాత్మిక ప్రవచనకర్త కుడుముల రవీంద్రనాథ్ ఉపన్యాసం ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రాంత భక్తులు,మహిళలు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# నక్సల్స్ మూమెంట్ అంతరించే దశకు వచ్చింది

**ఢిల్లీ :** వందేమాతరాన్ని యువత స్ఫూర్తిగా తీసుకొని భారతదేశ అభివృద్ధి కోసం పని చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. ఇండియా ఎదుగుదలను చూసి పక్క దేశాలు అసూయ పడుతున్న తరుణంలో, భారతదేశ యువత మరింత మెరుగ్గా పని చేసి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితాను సరి చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిది మాత్రమే కాదని.. ఆయా రాజకీయ పార్టీలది కూడా అని సూచించారు. ఓటర్ల జాబితాలో కూడికలు, తీసివేతలు సహజమేనని.. వాటిని రాజకీయ పార్టీలు పరిశీలించుకోవాలని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. శనివారం బీజేపీ సీనియర్ నాయకుడు ఎల్కే అద్వానీ జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు ఈక్రమంలో ఢిల్లీలోని ఎల్కే అద్వానీ నివాసానికి వెంకయ్య నాయుడు వెళ్లి కలిశారు. ఈ నేపథ్యంలో ఎల్కే అద్వానీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో వెంకయ్య నాయుడు మాట్లాడారు. భారత రాజకీయాల్లో మహోన్నత వ్యక్తి, ఉక్కు మనిషి శ్రీ లాల్ కృష్ణ అద్వానీ పుట్టినరోజు ఈరోజు అని తెలిపారు. ఎల్కే అద్వానీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానికి తాను ఢిల్లీ వచ్చానని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. అద్వానీకి ఉన్న దేశభక్తి, క్రమశిక్షణ, అంకితభావం యువతకు ఆదర్శప్రాయమని కీర్తించారు. దేవుడు ఆయనకు పరిపూర్ణ ఆరోగ్యాన్ని



ప్రసాదించాలని ప్రార్థించారు. ఎల్కే అద్వానీ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. నక్సల్స్ మూమెంట్ దాదాపు అంతరించిపోయే దశకు వచ్చిందని.. ఇది మంచిదేనని చెప్పుకొచ్చారు. నక్సల్స్‌పై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. నక్సల్స్ మూమెంట్ వీక్ అయిపోయిందని విమర్శించారు. నక్సల్స్‌లో ఎవరికీ వాళ్లు తమ సిద్ధాంతాలు చెబుతారని అన్నారు. కమ్యూనిస్టుల మధ్యే ఎన్నో విబేధాలు ఉన్నాయని ఆరోపించారు వెంకయ్య నాయుడు. మొదట్లో నక్సల్‌కు ప్రజల మద్దతు ఉండేదని తెలిపారు. అయితే, బుల్లెట్ కంటే బ్యాలెట్ పవర్ ఫుల్ అని ఉద్ఘాటించారు. సోషల్ మీడియాని నియంత్రించాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఎల్కే అద్వానీ క్రౌడ్ పుల్లర్‌గా ఉండే వారని అభివర్ణించారు. 2014లో నరేంద్రమోదీ శకం మొదలు పెట్టాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అప్పటికే గుజరాత్ మోడల్‌పై దేశవ్యాప్తంగా చర్చ జరిగిందని తెలిపారు. గుజరాత్‌లో ఆ సమయంలో నరేంద్ర మోదీ సక్సెస్ ఫుల్ చీఫ్ మినిస్టర్‌గా ఉన్నారని నొక్కిచెప్పారు. ప్రపంచంలో మల్టీనేషనల్ కంపెనీలను భారతీ యులు కొనసాగిస్తున్నారని వివరించారు. అమెరికాలో పరిస్థితి దాదాపుగా మారిందని అన్నారు. ఆయా ఎన్నికల్లో భారతీయ సంతతి వాళ్లు గెలుస్తున్నారని తెలిపారు. ఇండియా ఇతర దేశాలతో పోలిస్తే చాలా తెలివైనదని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

# బీహార్‌లో పోల్ స్లిప్స్ రోడ్డుపై పారవేత..

# ఎన్నికల అధికారి సస్పెండ్

**పాట్నా:** పెద్ద సంఖ్యలో పోల్ స్లిప్స్‌ను రోడ్డుపై పడేశారు. దీంతో ప్రతిపక్ష పార్టీలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో ఒక అధికారిని సస్పెండ్ చేశారు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నవంబర్ 6న ఆ రాష్ట్రంలో తొలి విడత అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. సరైరంజన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కేఎస్ఆర్ కాలేజీ సమీపంలోని రోడ్డు వద్ద పెద్ద సంఖ్యలో వీవీపీఏటీ స్లిప్పులు పడేశారు. కాగా, ఈ వీడియో క్లిప్‌ను ఆర్జేడీ షేర్ చేసింది. ఈ స్లిప్పులను ఎవరు, ఎప్పుడు, ఎవరి ఆదేశాల మేరకు పడేశారు? అని ప్రశ్నించింది. ప్రజాస్వామ్య దోపిడీదారులు ఈ చర్యకు పాల్పడినట్లు ఆరోపించింది. దీనిపై సమాధానం చెప్పాలని ఈసీని నిలదీసింది. అలాగే ఈవీఎంలు ఉంచే స్ట్రాంగ్ రూమ్‌లకు భద్రతను పెంచాలని ఆర్జేడీ ఎంపీ మనోజ్ కె ఝా కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు ఆయన లేఖ రాశారు. మరోవైపు ఈ సంఘటనపై ఈసీ స్పందించింది. పోలింగ్‌కు ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఈవీఎం) పరీక్షించేటప్పుడు మాక్ పోలింగ్ కోసం వినియోగించిన స్లిప్స్ అని తెలిపింది. సమస్తిపూర్ జిల్లా






మేజిస్ట్రేట్ సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ జరిపినట్లు పేర్కొంది. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్వో)ను సస్పెండ్ చేసినట్లు వివరించింది. ఈ సంఘటనపై కేసు కూడా నమోదైనట్లు ఈసీ వెల్లడించింది.

# నన్నే దోచేశారు..ఇక సామాన్యుల గతేంటి? టీఎంసీ ఎంపీ ఆవేదన

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై పశ్చిమ బెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) ఎంపి కళ్యాణ్ బెనర్జీ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు, తనలాంటి ప్రజా ప్రతినిధులు కూడా ఇలాంటి మోసాలకు బలైపోతే సాధారణ పౌరుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారిని ఎవరు రక్షిస్తారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేవీసీ అప్‌డేట్‌తో పేరుతో స్కామర్లు రూ. 57 లక్షలు మాయం చేసిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వెస్ట్ బెంగాల్‌లోని సెరంపోర్ ఎంపి తనకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఖాతా ఉందని, దానిని తాను చాలా కాలంగా దాన్ని పట్టించుకోవడం లేదని చెప్పారు. అయితే నకిలీ



అప్‌డేట్ పేరుతో తన ఫోటోను సూపర్ ఇంపోజ్ చేసి, పాన్ ,ఆధార్‌ను తప్పుగా ఉపయోగించి మోసానికి పాల్పడ్డారని తెలిపారు. అయితే ఏదో అంతర్గత లోపం వల్ల జరిగిందని చెప్పిన తన ఖాతాలో రూ. 57 లక్షలు జమ చేసిందని చెప్పారు. అయితే తనలాంటి వ్యక్తుల ఖాతాలే బ్యాంకు మోసాల బారిన పడితే, ఇక, సామాన్యులెలా ఎదుర్కొంటారు? ఆర్థిక మంత్రిత్వ శాఖ సైబర్ మోసాల నిరోధక విభాగాన్ని ఎందుకు ఏర్పాటు చేయడం లేదని కళ్యాణ్ బెనర్జీ ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ఎస్‌బీఐ కోల్‌కతా పోలీసుల సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు చేసింది. ఈ కేసును పూర్తిగా దర్యాప్తు చేయాలని కోల్‌కతా పోలీసు సీనియర్ అధికారులను ఆదేశించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## మహారాష్ట్రలో

## భారీ కుంభకోణం

మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయని విమర్శించారు. ఈ భూమికి సంబంధించి ఏదైనా ఫిర్యాదు అందితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, రూ. 18,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్‌కు చెందిన సంస్థకు రూ. 300 కోట్లకే విక్రయించినట్లు కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై దర్యాప్తునకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది. దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంత్రిపై కూడా ఆరోపణలు రావడం గమనార్హం.

# ట్రంప్ రాడా?.. అయితే మోదీ కచ్చితంగా వెళ్తారు

దక్షిణాఫ్రికాలో జరగబోయే టీ20 సదస్సును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిష్కరించారు. తాను మాత్రమే కాదు.. అమెరికా తరపున ప్రతినిధులెవరూ ఆ సదస్సుకు హాజరు కాబోరని స్పష్టం చేశారాయన. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను నవంబర్ 22-23 తేదీల్లో సౌతాఫ్రికాలో జరగబోయే జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి తనను తాను విశ్వగురుగా ప్రకటించుకున్న వ్యక్తి కచ్చితంగా ఆ సదస్సుకు వెళ్లి తీరతారు అంటూ మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ శనివారం ఓ ట్వీట్ చేశారు. ఇక.. 2014లో మోదీ ప్రధానిగా తొలిసారి ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటిదాకా జీ20 సదస్సులన్నింటికీ హాజరవుతూ వస్తున్నారు మోదీ. బ్రిస్బేన్, అంటాల్యా, హాంగ్‌జౌ, హాంబర్గ్, బ్యూనస్ ఎయిర్స్, ఒసాకా, రియాద్ (కరోనా కారణంగా వర్చువల్), రోమ్, బాలి, న్యూఢిల్లీల్లో జరిగిన జీ20 సదస్సుల్లో పాల్గొన్నారు. అయితే.. ట్రంప్ నేపథ్యంతో మోదీని ఇలా జైరాం టార్గెట్ చేయడం తొలిసారేం కాదు. భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగించాక.. ఈ ఇరు దేశాధినేతలు ఎదురుపడింది లేదు. మొన్నీ మధ్యే కౌలాలంపూర్(మలేషియా)లో జరిగిన ఏషియన్ సదస్సు మోదీ గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా తప్పుబట్టారాయన. రష్యా చమురు వాణిజ్యంపై ట్రంప్ అభ్యంతరాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. ట్రంప్‌కు ఎదురు పడడం ఇష్టం లేకనే మోదీ హాజరు కాలేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఎద్దేవా చేశారు. అయితే.. అక్టోబర్ 26-28 తేదీల నడుమ కౌలాలంపూర్ వేదికగా ఏషియన్ సదస్సు జరిగింది. దీపావళి పండుగ నేపథ్యంతో ఈ సదస్సుకు మోదీ హాజరు కాలేకపోయారు. వర్చువల్‌గా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. అయితే.. ఏషియన్ సదస్సుకు అనుబంధంగా జరిగిన ఈస్ట్ ఏషియా సదస్సుకు మాత్రం భారత్ తరపున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరై ప్రసంగించారు. అంతకు ముందు.. అక్టోబర్ 13వ తేదీన ఈజిప్ట్ నగరం శర్మ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి సదస్సుకు కూడా మోదీ గైర్హాజరయ్యారు. చివరి నిమిషంలో ఆహ్వానం అందినందువల్ల రాలేకపోతున్నాంటూ వివరణ ఇచ్చారు. అంతేకాదు.. తన తరపున ప్రత్యేక ప్రతినిధిగా విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్‌తో సందేశాన్ని పంపించారు. ఈ సదస్సు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసీ ఆధ్వర్యంలో జరిగిందన్నది తెలిసే ఉంటుంది. ఇదే వేదికగా ట్రంప్‌పై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసలు గుప్పిస్తూ.. భారత్-పాక్ యుద్ధాన్ని ఆపారంటూ ప్రకటించారు కూడా.

ట్రంప్ ఆరోపణలపై సౌతాఫ్రికా స్పందన

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దక్షిణాఫ్రికాపై చాలాకాలంగానే సంచలన ఆరోపణలు చేస్తున్నారు. రెండోసారి అధ్యక్షుడైన కొన్నిరోజులకు.. ఆ దేశ అధ్యక్షుడు సిరిల్ రామఫోసాను వైట్‌హౌజ్‌కు రప్పించుకుని మరీ శ్వేత జాతీయుల్ని ఊచకోత కోస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ఇప్పుడేమో.. ఆ దేశంలో ఉన్న తెల్లజాతీయుల్ని నల్లజాతీయుల్ని హత్యలు చేస్తూ.. వాళ్ల భూములు, పొలాలు లాక్కుంటున్నారని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో దక్షిణాఫ్రికాలో జీ20 సదస్సు నిర్వహించడం సిగ్గుచేటు అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు.

## మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు



**సీతామర్హి:** "మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు.. బిహార్‌కు తుపాకుల ప్రభుత్వం అక్కర్లేదు" అంటూ ఆర్జేడీపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బిహార్‌లోని సీతామర్హిలో శనివారం.. ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ.. బీహార్‌కు స్టార్టప్‌లు అవసరం.. 'హ్యాండ్స్ అప్' గ్యాంగ్ కాదంటూ విమర్శలు గుప్పించారు. ఆర్జేడీ, ఇతర ప్రతిపక్ష పార్టీల టార్గెట్‌గా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ.. రాష్ట్ర యువతను గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఎన్డీఏ యువతకు కంప్యూటర్లు, క్రీడా సామగ్రి అందిస్తుండగా.. ఆర్జేడీ మాత్రం తుపాకులు ఇవ్వాలనుకుంటోందంటూ మండిపడ్డారు. ఇవాళ్టి నాయకులు తమ పిల్లలను ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు చేయాలనుకుంటున్నారు. కానీ మీ పిల్లలను మాత్రం గూండాలుగా తయారు చేయాలనుకుంటున్నారు. బీహార్ దీన్ని ఎప్పటికీ అంగీకరించదు. జంగిల్ రాజ్ అంటే 'తుపాకులు, క్రూరత్వం, అవినీతి, శత్రుత్వం'గా మోదీ అభివర్ణించారు. బిహార్‌లో నవంబర్ 11న రెండవ దశ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ విమర్శల దాడి మరింత పెంచారు. ఆర్జేడీ ప్రచార గీతాలు, నినాదాలు వినగానే ఒళ్లు గగుర్పాటుకు గురవుతుంది. ఆ పార్టీ నాయకుల ప్రచారంలో బీహార్ పిల్లల కోసం వారు ఏం చేయాలనుకుంటున్నారో స్పష్టంగా కనిపిస్తోంది. ఆర్జేడీ వేదికలపై అమాయక పిల్లలను గ్యాంగ్‌స్టర్లుగా మారాలనుకుంటున్నట్లు చెప్పిస్తున్నారు" అంటూ మోదీ ఆరోపించారు.

## డిసెంబర్ 1 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ :** భారత పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 19వ తేదీ వరకు జరగనున్నాయి. మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి. ఈ తేదీలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజూ శనివారం అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం తెలిపారని కేంద్రమంత్రి తెలిపారు. దీనికి సంబంధించి రిజిజూ తన ఖాతాలో వెల్లడించారు. మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సాగే నిర్మాణాత్మక, అర్థవంతమైన సమావేశాల కోసం తాను ఎదురుచూస్తున్నానని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి. ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. గత సమావేశాల్లో లాగానే ఈసారీ రాజకీయ వేడి రగిలే అవకాశం ఉంది. ఈ శీతాకాల సమావేశాలు 18వ లోక్‌సభకు మరింత కీలకమని, ప్రజా సమస్యలు, దేశ అభివృద్ధి అంశాలపై చర్చ జరిగి, కొత్త చట్టాలు రూపొందే అవకాశం ఉందని రిజిజూ చెప్పారు. పార్లమెంట్ సమావేశాలు సఫలం కావాలని, ప్రజలకు మేలు చేకూర్చాలని ఆశిస్తున్నామని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి తన సందేశంలో పేర్కొన్నారు.

## 12 చోట్ల ఎన్ఐఏ దాడులు..


## కీలక పత్రాలు స్వాధీనం




**దంతేవాడ:** ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ, సుక్మా జిల్లాల్లోని 12 ప్రదేశాలలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ఏకకాలంలో దాడులు నిర్వహించింది. 2023 అరన్‌పూర్ ఐఈడీ పేలుడుకు సంబంధించిన కేసు దర్యాప్తులో భాగంగా ఈ దాడులు జరిగాయి. నాడు జరిగిన పేలుళ్లలో 11 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. ఈ దాడులకు కుట్ర పన్నడం, లెవీ వసూలు చేయడం, ఆర్థిక నెట్‌వర్క్‌ను నిర్వహించడం తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న నిషేధిత సంస్థ సీపీఐ (మావోయిస్ట్)క్రియాశీల సభ్యులు, మద్దతుదారులపై ఎన్ఐఏ దాడులు నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో ఎన్ఐఏ అధికారులు పలు నేరారోపణ పత్రాలు, చేతితో రాసిన లేఖలు, లెవీ రసీదులు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఐఏ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. అలాగే మావోయిస్టు పరిచయాలకు సంబంధించిన ఆధారాలు కూడా లభించాయని సమాచారం. కాగా ఇప్పటివరకు ఈ కేసులో 27 మంది అనుమానితులను అరెస్టు చేశారు. రెండు ఛార్జిషీట్లు దాఖలు చేశారు. దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా మరిన్ని అరెస్టులు చేయనున్నామని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. 2023, ఏప్రిల్ 26న, దంతేవాడ జిల్లాలోని అరన్‌పూర్ ప్రాంతంలో నక్సలైట్లు.. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్(డీఆర్‌జీ)సిబ్బంది ప్రయాణిస్తున్న వాహనాన్ని పేల్చివేశారు. ఈ దాడిలో పది మంది సైనికులతో పాటు ఒక డ్రైవర్ అమరులయ్యారు. రోడ్డు పక్కన 50 కిలోలకు పైగా పేలుడు పదార్థాలను అమర్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ పేలుడు అత్యంత శక్తివంతంగా ఉండటంతో రోడ్డుపై ఏడు అడుగుల లోతున గుంత ఏర్పడింది. ఈ కేసును ఎన్ఐఏ చేపట్టి, ఉగ్రవాద కుట్ర, నిధుల నెట్‌వర్క్‌పై దర్యాప్తు ప్రారంభించింది.

# బిజినెస్

## లక్ష దాటిన సాఫ్ట్‌వేర్ కొలువుల తొలగింపులు




అమెజాన్, ఇంటెల్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్, యాక్సెంచర్ వంటి సంస్థలు వేలాది ఉద్యోగా లకు మంగళం పాడుతున్నాయి. అమెజాన్ తన చరిత్రలోనే అతిపెద్ద ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ఆపరేషన్స్, హెచ్ఆర్, విభాగాల్లోని 14 వేల కార్పొరేట్ ఉద్యోగాలు సహా మొత్తం 30 వేల మందిని తొలగిస్తోంది. కంపెనీని 'ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లా' నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నామని సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. చిప్‌మేకర్ ఇంటెల్ కూడా 24 వేల ఉద్యోగాలను అంటే మొత్తం సిబ్బందిలో 22 శాతం తగ్గించనుంది. పీసీలకు డిమాండ్ తగ్గడంతో ఎన్వీడియా, ఏఎండీ వంటి పోటీదారులతో ఇంటెల్ ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఖర్చులను తగ్గించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. భారత ఐటీ దిగ్గజం టీసీఎస్ సైతం తన చరిత్రలోనే అత్యంత భారీ ఉద్యోగాల కోతను ప్రకటించింది. సెప్టెంబర్ 2025తో ముగిసిన త్రైమాసికంలో 19,755 మందిని తొలగించింది. దీంతో కంపెనీ ఉద్యోగుల సంఖ్య 2022 తర్వాత మొదటిసారిగా 6 లక్షల దిగువకు చేరింది. ఏఐ ఆధారిత ఆటోమేషన్‌పై దృష్టి సారించడమే దీనికి కారణం. యాక్సెంచర్, మైక్రోసాఫ్ట్ కూడా వేలాది మందిని తొలగించాయి. ఏఐ, క్లౌడ్ సేవలపై పెట్టుబడులను పెంచేందుకు మైక్రోసాఫ్ట్ 9 వేల మందిని, కస్టమర్ సేవలను ఏఐ ఆటోమేట్ చేస్తుండటంతో సేల్స్‌ఫోర్స్ 4 వేల మందిని తొలగించాయి. సిస్కో, గూగుల్, మెటా, ఒరాకిల్ కూడా ఏఐని కేంద్రంగా చేసుకుని పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగులను తగ్గించాయి. ఈ లేఆఫ్స్ ట్రెండ్ కేవలం టెక్ కంపెనీలకే పరిమితం కాలేదు. కంపెనీలు ఏఐ టూల్స్‌పై బిలియన్ల కొద్దీ డాలర్లు పెట్టుబడి పెడుతుండగా, మరోవైపు సంప్రదాయ ఉద్యోగాలను తగ్గించుకోవాల్సి వస్తుండటం టెక్ రంగంలో కొత్త సవాలుగా మారింది.

## నవ లిమిటెడ్‌కు రూ.177.5 కోట్ల లాభం




నవ లిమిటెడ్ ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.989.7 కోట్ల ఆదాయం, రూ.177.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. వాటాదార్లకు కంపెనీ యాజమాన్యం 300 శాతం (రూ.3) మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ సొంత అవసరాల కోసం ఒడిశాలో ఉన్న 60 మెగావాట్ల విద్యుత్తు కేంద్రం (క్యాప్టివ్ పవర్ ప్లాంట్), ఈ నెల 1వ తేదీ నుంచి స్వతంత్ర విద్యుత్తు కేంద్రం (ఐపీపీ) గా మారినట్లు, దీనివల్ల ఆదాయం పెరిగే అవకాశం ఏర్పడినట్లు కంపెనీ వివరించింది. జాంబియాలో కంపెనీకి చెందిన అనుబంధ సంస్థ, ఎంఈఎల్ (మాంబా ఎనర్జీ లిమిటెడ్) నుంచి ఈ రెండో త్రైమాసికంలో 30 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.260 కోట్లు) లభించినట్లు పేర్కొంది. దీంతో పెండింగ్ బకాయిలు 55.5 మిలియన్ డాలర్లకు తగ్గిపోయాయి. జాంబియాలో చేపట్టిన అవకాడో ప్లాంటేషన్ నుంచి ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో ఆదాయాలు కనిపిస్తాయని కంపెనీ తెలియజేసింది.

# మెటాకు దండిగా దగా ఆదాయం!

సోషల్ మీడియా, టెక్ దిగ్గజం మెటా ఆదాయంలో దండిగా మోసపూరిత ఆదాయం ఉంటుంది. మోసపూరిత, నిషేధిత ఉత్పత్తుల ప్రకటనల ద్వారా 2024 వార్షిక ఆదాయంలో 10 శాతానికి సమానమయ్యే 16 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.40 లక్షల కోట్లు) ఆదాయం వస్తుందని ఆ సంస్థ అంచనా వేసింది. దీనికి సంబంధించిన అంతర్గత పత్రాలు లీకు అయ్యాయని రాయిటర్స్ ఓ కథనంలో ధృవీకరించింది. మెటా నిర్వహిస్తోన్న ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా వేదికల్లో ప్రతిరోజూ వినియోగదారులకు 15 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.33 లక్షల కోట్ల) విలువ చేసే అధిక రిస్క్ స్కామ్ ప్రకటనలను చూపుతున్నాయని మెటా 2024 డిసెంబర్ డాక్యుమెంట్స్ చూపుతున్నాయి. కేవలం అధిక రిస్కు ప్రకటనలతో ఆ సంస్థకు ఏడాదికి 7 బిలియన్ల (రూ.62వేల కోట్లు) ఆదాయం వస్తోందని అంచనా. మెటా వేదికల్లో వచ్చే ప్రకటనల్లో మోసం 95 శాతం ఖచ్చితత్వం ఉందని నిర్ధారణ అయితేనే ప్రకటనదారులను బ్లాక్ చేస్తుంది. అంతకంటే తక్కువ ఖచ్చితత్వం ఉన్న సందర్భాలలో కంపెనీ వారి నుంచి జరిమానాలు వసూలు చేస్తుంది. ఇది ఆ సంస్థ లాభాలను మరింత పెంచుతుంది. మోసగాళ్లను నిరుత్సాహప రచాలనే ఉద్దేశ్యంతో జరిమానాలు వేస్తున్నట్లు డాక్యుమెంట్లు చెబుతున్నాయి. వినియోగదారుడు ఒక స్కామ్ యాడ్‌పై క్లిక్ చేసిన యూజర్‌కు మరిన్ని మోసం ప్రకటనలు చూపిస్తుందని మెటా అడ్ పర్సనలైజేషన్ సిస్టమ్ ఆధారంగా తేలింది. 2024లో 10.1 శాతంగా ఉన్న స్కామ్ యాడ్స్ ఆదాయాన్ని 2025 చివరి నాటికి 7.3 శాతానికి, 2026 నాటికి 6 శాతానికి, 2027 నాటికి 5.8 శాతానికి తగ్గించుకోవాలని మెటా తన లక్ష్యంగా నిర్ణయించుకుంది. కొన్ని దేశాల మార్కెట్లలో 50 శాతం వరకు ఉన్న స్కామ్ ప్రకటనలను




తగ్గించాలని ప్లాన్ చేసుకుందంటే ఆ ప్రాంతాల్లో ప్రజలను ఎంత మోసానికి గురి చేస్తోందో స్పష్టం అవుతోంది. మెటాలోని మోసం ప్రకటనలపై అమెరికా ఎస్ఇసి దర్యాప్తు చేస్తోంది. బ్రిటన్‌లో 2023లో చెల్లింపు స్కామ్ నష్టాల్లో 54 శాతం మెటా వేదికలతోనే సంబంధం కలిగి ఉన్నాయని తేలింది. ప్రపంచ వ్యాప్తంగా తప్పుడు ప్రకటనలు, సెలబ్రిటీ ఆకర్షణల ద్వారా ప్రతీ రోజు 220 కోట్ల మంది యూజర్లను మెటా వేదికలు టార్గెట్ చేస్తోన్నాయని అంచనా. సింగపూర్ పోలీసులు ఇచ్చిన 146 స్కామ్ ఫిర్యాదుల్లో కేవలం 23 మాత్రమే మెటా పాలసీ ఉల్లంఘనల కింద వస్తాయని పేర్కొంది. మిగితా 77 స్కామ్‌లు ఉల్లంఘన కింద రావని చెప్పడం ద్వారా ఆ స్కామర్లను కాపాడినట్లయ్యింది. 2023లో వారానికి లక్ష స్పామ్ మెసెజ్ రిపోర్టులు రాగా.. అందులో 96 శాతం ఫిర్యాదులను తిరస్కరించింది. గత అక్టోబర్‌లో రాయల్ కెనడియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూటర్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్ అయ్యింది. అందులో స్కామర్లు ఫేక్ క్రిప్టో స్కామ్ పోస్టులు పెట్టారు. దీనిపై 100 పైగా రిపోర్టులు వచ్చినప్పటికీ మెటా స్పందన లేదు. ఫలితంగా వినియోగదారులు 40,000 పైగా కెనడియన్ డాలర్లు (రూ.25 లక్షలు) నష్టపోయినప్పటికీ మెటా ఈ కేసుపై కామెంట్ చేయడానికి నిరాకరించింది. వివిధ రూపాల్లో యూజర్లు భారీ ఎత్తున నష్టపోతునప్పటికీ మెటా నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనార్హం.

# కొత్త వివాదంలో మెటా

ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ సంస్థ మెటా కొత్త వివాదంలో చిక్కుకుంది. గతేడాదిలో కంపెనీ మొత్తం ఆదాయంలో దాదాపు 10 శాతం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి యాప్‌లలో స్కామ్‌లు, నిషేధిత వస్తువులు, మోసపూరిత కంటెంట్‌తో సంబంధం ఉన్న యాడ్స్ నుంచి వస్తున్నట్టు కంపెనీ తెలిపింది. ఈ మేరకు కంపెనీ అంతర్గత డాక్యుమెంట్లలో పొందుపర్చినట్టు రాయిట్స్ కథనం పేర్కొంది. 2024, డిసెంబర్ నాటి డాక్యుమెంట్‌లో మెటా తన ప్లాట్‌ఫామ్‌లు ప్రతిరోజూ 15 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 1.33 లక్షల కోట్లు) 'అధిక రిస్క్' స్కామ్ యాడ్స్‌ను చూపిస్తుంది. అవి మోసపూరితమైనవని స్పష్టంగా ఉంటాయి. కేవలం ఇలాంటి స్కామ్ యాడ్స్ నుంచే మెటా ప్రతి సంవత్సరం సుమారు 7 బిలియన్ డాలర్ల(రూ. 62 వేల కోట్లకు పైనే) వార్షిక ఆదాయాన్ని సంపాదిస్తున్నట్టు వివరించింది. ఇదే సమయంలో మెటా ఇంటర్నల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిస్టమ్స్ అనుమానిత స్కామ్ యాడ్స్‌తో ఎలా వ్యవహరించాయనే విషయాలు కూడా ఈ డాక్యుమెంట్లలో ఉన్నాయి. చాలా ఎక్కువ రిస్క్ (95 శాతం లేదా అంతకంటే ఎక్కువ మోసం జరిగే అవకాశం) ఉన్న యాడ్స్‌ను మెటా పూర్తిగా నిషేధిస్తుంది. కానీ, అంతకంటే తక్కువగా ఉంటే, సదరు యాడ్స్‌ను ప్లాట్‌ఫామ్‌లో కొనసాగేందుకు అనుమతి ఉంటుంది. వాటికి అధిక ఛార్జీలను మెటా వసూలు చేస్తుంది. 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా 13.4 కోట్లకు పైగా స్కామ్ ప్రకటనలను తొలగించామని, గత 18 నెలల్లో స్కామ్ యాడ్స్‌పై వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులు 58 శాతం తగ్గించామని కంపెనీ చెబుతోంది. ఇదే సమయంలో స్కామ్, నిషేధిత ప్రకటనల నుంచి వచ్చే ఆదాయంలో వాటాను 2024లో 10.1 శాతం నుంచి 2025 చివరి నాటికి దాదాపు 7.3 శాతానికి, ఆపై 2026లో 6 శాతానికి, 2027 నాటికి 5.8 శాతానికి తగ్గించే లక్ష్యాకు నిర్దేశించినట్టు మెటా వెల్లడించింది.




# స్పోర్ట్స్

# ఐదో మ్యాచ్ వర్షార్పణం..
# టీ20 సిరీస్ విజేతగా టీమిండియా!

ఆసియా కప్ ఛాంపియన్ భారత జట్టు మరో పొట్టి సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాతో జరగాల్సిన చివరి టీ20 వర్షార్పణం కావడంతో 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం.. ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది. పొట్టి క్రికెట్‌లో తమకు తిరుగులేదని భారత జట్టు మరోసారి చాటుకుంది. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ (2-1) చేజారినా.. తమకు కొట్టినపిండి అయిన టీ20ల్లో కంగారూ టీమ్‌కు షాకిచ్చింది టీమిండియా. తొలి మ్యాచ్ వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆతిథ్య జట్టు గెలిచి సిరీస్ ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే.. కాంబినేషన్‌లో మార్పులు చేసుకున్న టీమిండియా.. వరుసగా రెండు మ్యాచుల్లో కంగారూలకు చెక్ పెట్టింది. పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మలు మెరవడంతో మూడో మ్యాచ్‌లో.. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గొప్పగా రాణించడంతో నాలుగో టీ20లో మార్ష్ సేనను మట్టికరిపించింది. నిర్ణయాత్మకమైన ఐదో మ్యాచ్ వర్షార్పణం కావడంతో 2-1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియాను విజేతగా ప్రకటించారు.



### 4.5వ ఓవర్లో

నాలుగో టీ20లో భారీ విజయంతో సిరీస్‌లో ముందంజ వేసిన భారత్.. ఐదో మ్యాచ్‌లోనూ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ(23 నాటౌట్), శుభ్‌మన్ గిల్(29 నాటౌట్)లు బౌండరీలతో విరుచుకుపడి శుభారంభమిచ్చారు. అయితే.. 4.5వ ఓవర్లో భారీగా ఉరుములు, మెరుపులు కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు అంపైర్లు. ఆ కాసేపటికే వర్షం పడడంతో పిచ్‌ను సిబ్బంది కవర్లతో కప్పేశారు. కొద్ది సేపటికి తగ్గినట్టే తగ్గిన వాన మళ్లీ జోరందుకోవడంతో మ్యాచ్ నిర్వహణపై సందేహాలు నెలకొన్నాయి. సిరీస్ ఆసాంతం అద్భుతంగా ఆడిన అభిషేక్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యాడు. గత మూడేళ్లలో ఆసీస్ సొంతగడ్డపై టీ20 సిరీస్ కోల్పోవడం ఇది నాలుగోసారి. మూడు పర్యాయాలు టీమిండియా చేతిలోనూ ఆ జట్టుకు పరాభవం ఎదురవ్వడం గమనార్హం.

## ఆసియా కప్ వివాదం ముగిసినట్టే..!
## పరిష్కారానికి ప్రత్యేక కమిటీని వేసిన ఐసీసీ..!

భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ పంకజ్ ఖిమ్జీ నేతృత్వం వహించనున్నారు. గతంలో పలు వివాదాల సమయంలో ఆయన మధ్యవర్తిత్వం వహించారు. ఓ నివేదిక ప్రకారం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ చైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరించాడు. నఖ్వీ పాక్ హోం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందుకునేది లేదని స్పష్టం చేశాడు. భారత్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది.



సమావేశంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి. ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ చైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి. పాక్ సెనేట్ కీలక సమావేశం వాయిదా పడినందున.. నఖ్వీ చివరి నిమిషంలో దుబాయిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ట్రోఫీ వివాదాన్ని పరిష్కార బాధ్యతలను ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ ఖిమ్జీపై ఉండగా.. రెండుదేశాల బోర్డులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దాంతో వివాదం సమసిపోతుందని ఐసీసీ భావిస్తున్నది.

## మరోసారి రిస్కీ షాట్..
## రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడిన పంత్!



టీమిండియా టెస్టు స్పెషలిస్ట్ రిషభ్ పంత్ దక్షిణాఫ్రికా సిరీస్‌కు ముందే మరోసారి గాయపడ్డాడు. పాదం గాయం నుంచి కోలుకుని భారత ఏ జట్టు కెప్టెన్‌గా ఎంపికైన పంత్.. రెండో అనధికారిక టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రిస్కీ షాట్లతో మూల్యం చెల్లించుకున్నాడు. దక్షిణాఫ్రికా ఏ పేసర్లను ఎదుర్కొనే క్రమంలో పలుమార్లు బంతి తగిలించుకున్నాడీ హిట్టర్. సఫారీ పేసర్ సెపో మొరెకీ ఓవర్లో మూడుసార్లు పంత్ శరీరం, హెల్మెట్‌కు బంతి బలంగా తగిలడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది.

మొదటి అనధికారికి టెస్టులో మెరుపు అర్ధ శతకంతో ఫామ్ చాటుకున్న పంత్.. రెండో మ్యాచ్‌లోనూ దంచేయాలనుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ కేఎల్ రాహుల్(27) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన పంత్ తనదైన స్టయిల్లో దూకుడుగా ఆడాడు. తొలి మూడు బంతులను 4, 4 ,6 గా మలిచిన పంత్‌ను కట్టడి చేసేందుకు సఫారీ పేసర్లు షార్ట్ పిచ్ బంతులు సంధించారు. దాంతో.. పంత్ కాస్త నెమ్మదించాడు. అయితే.. సెపో మొరెకీ వేసిన 34వ ఓవర్లో బంతి మూడు సార్లు శరీరం, హెల్మెట్‌కు తగలడంతో నొప్పిని భరిస్తూనే పంత్ ఆట కొనసాగించాడు. కానీ, అతడు మరోసారి తీవ్రంగా గాయపడకుండా చూడాలనే ఉద్దేశంతో కోచ్ హ్రిశికేశ్ కనికర్, ఫిజియోలు వెనక్కి పిలిచారు. దాంతో.. రిటైర్డ్ హర్ట్‌గా పంత్ మైదానం వీడాడు. అప్పటికి ఈ డాషింగ్ బ్యాటర్ 22 బంతుల్లో 17 పరుగులు చేశాడు.

### సిక్సర్‌తో హాఫ్ సెంచరీ

డ్రెస్సింగ్ రూమ్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్న పంత్.. రాహుల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చాడు. సెంచరీ వీరుడు ధ్రువ్ జురెల్ (127 నాటౌట్)తో కలిసి ఆధిక్యాన్ని నాలుగొందలు దాటించాడు. సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించిన అతడు.. సిమండ్స్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయాడు. కానీ, టైమింగ్ కుదరక వికెట్ కీపర్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే భారత ఏ జట్టు 382-7 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. జురెల్ అజేయ శతకం.. పంత్ మెరుపు అర్ధ శతకంతో ప్రత్యర్థి ముందు 417 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది టీమిండియా. తొలి ఇన్నింగ్స్‌లో 119 కేఆ ఆరు వికెట్లు పడిన వేళ వీరోచిత శతకం(132 నాటౌట్)తో జట్టును ఆదుకున్న జురెల్ %ఔ% రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీతో చెలరేగి భారీ ఆధిక్యాన్ని అందించాడు.

# చక్కని ఆరోగ్యం

## చక్కెర ఆరోగ్యానికి హానికరమా..?

మనలో చాలా మందికి స్వీట్స్ అంటే చాలా ఇష్టం. అది చాక్లెట్ అయినా, ఏదైనా స్వీట్ అయినా.. స్వీట్ పేరు వినగానే నోటిలోకి నీళ్లు వస్తాయి. అయితే దీన్ని ఎక్కువ మోతాదులో తినడం ఆరోగ్యానికి కూడా హానికరం. ఇలాంటి పరిస్థితిలో తమను తాము ఆరోగ్యంగా ఉంచుకోవడానికి కొందరు స్వీట్లకు దూరంగా ఉంటారు. తియ్యగా ఉన్న ఆహార పదార్థాలలో మాత్రమే షుగర్ ఉంటుందని ప్రజలు సాధారణంగా నమ్ముతారు. అయితే ఇది పూర్తిగా నిజం కాదు. చక్కెర పానీయాలు, స్వీట్లు, క్యాండీలు కాకుండా చక్కెరను కలిగి ఉన్న అనేక ఆహారాలు ఉన్నాయి. కానీ మీరు వాటి రుచిని అనుభవించలేరు. స్వీట్‌లకు దూరంగా ఉండటం అంటే స్వీట్‌లు తినకూడదని భావించే వారిలో మీరు కూడా ఒకరైతే మీ అభిప్రాయం సరైనది కాదు. మీరు ప్రతిరోజూ అనేక ఆహార పదార్థాలను తింటారు. ఇందులో చక్కెర ఉంటుంది. అలాంటి కొన్ని ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తీపి పదార్థాల పేరు వినగానే ముందుగా మనకు గుర్తుకు వచ్చేది రుచికరమైన స్వీట్లు, చాక్లెట్లు, చక్కెర పానీయాలు. అయితే వీటన్నింటికీ అదనంగా చక్కెర కలుపుతారు. ఇలాంటి పరిస్థితిలో వాటిని పెద్ద పరిమాణంలో తినడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల శరీరంలో రక్తంలో చక్కెర స్థాయి పెరుగుతుంది. ఇది ప్రీడయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. మీరు బదులుగా పండ్లు, కూరగాయలు, పాల ఉత్పత్తులను తినడం ద్వారా సహజ చక్కెరను తీసుకోవచ్చు. చక్కెర కూడా మానసిక ప్రభావాన్ని కలిగి ఉంటుంది. జీర్ణమైనప్పుడు చక్కెర డోపమైన్‌ను విడుదల చేస్తుంది. మీరు ఆనందాన్ని ఎలా అనుభవిస్తారో నియంత్రించే రసాయనం ఇది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తిని కూడా పెంచుతుంది. ఇది మీ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఈ కారణాల వల్ల చక్కెర తరచుగా వ్యసనంగా పరిగణించబడుతుంది.



మనలో చాలా మంది మన రోజును బ్రెడ్‌తో ప్రారంభిస్తారు. ఈ రోజుల్లో మార్కెట్‌లో చాలా రకాల బ్రెడ్‌లు సులువుగా లభిస్తున్నాయి. సాధారణంగా తెల్ల రొట్టెలు తినడానికి ఇష్టపడతారు. అయినప్పటికీ వారి ఆరోగ్యం గురించి అవగాహన ఉన్న వ్యక్తులు బ్రౌన్ బ్రెడ్‌ను ఇష్టపడతారు. అయితే బ్రెడ్‌లో చక్కెర కూడా జోడించబడిందని మీకు తెలుసా. పిండి, నీరు, పులియబెట్టే ఏజెంట్ (సహజ పుల్లని స్టార్టర్ లేదా ఈస్ట్) దీనిని తయారు చేయడానికి ఉపయోగించినప్పటికీ రొట్టె రుచిని మెరుగుపరచడానికి చక్కెర, ఉప్పు కలుపుతారు. జోడించిన చక్కెర విషయానికి వస్తే కొవ్వు రహిత, తక్కువ కొవ్వు ఉత్పత్తులు జాబితాలో అగ్రస్థానంలో ఉంటాయి. వాటి తయారీ సమయంలో ఉత్పత్తుల నుండి కొవ్వును తొలగించేటప్పుడు ఈ ఆహారాల రుచిని మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ఈ అవసరాన్ని తీర్చడానికి కొవ్వు రహిత, తక్కువ కొవ్వు ఉత్పత్తులకు చక్కెర జోడించబడుతుంది. పాల ఉత్పత్తులు ఇప్పటికే లాక్టోస్ నుండి సహజ చక్కెరను కలిగి ఉన్నాయి. అనేక పెరుగు బ్రాండ్లు రుచిని మెరుగుపరచడానికి చక్కెరను కలుపుతాయి. ఇటువంటి పరిస్థితిలో మీరు చక్కెర లేకుండా ఉండాలనుకుంటే పాలు, పెరుగును ఎంచుకుంటే మంచిది. ఈ రోజుల్లో పిజ్జా తినే ధోరణి ప్రజలలో వేగంగా పెరిగింది. దీన్ని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా హాని కలుగుతున్నప్పటికీ పిజ్జాలో ఒక్కో ముక్క అనేక గ్రాముల చక్కెరను కలిగి ఉంటుందని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. పిజ్జాలో పెప్పరోని లేదా సాసేజ్ ఉంటే జోడించిన చక్కెర మొత్తం మరింత ఎక్కువగా ఉండవచ్చు.

## పచ్చి మిరపకాయలను తింటే ఇన్ని లాభాలు ఉన్నాయా..?

భారతీయ ఆహారంలో ఉపయోగించే అనేక మసాలాలు, కూరగాయలు ఉన్నాయి. ఇవి ఆహార రుచిని పెంచడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. పచ్చి మిర్చి వీటిలో ఒకటి. దీని రుచి కారణంగా దాదాపు ప్రతి వంటకంలో ఉపయోగిస్తారు. చిన్న పచ్చి మిరపకాయలు వాటి ఘాటుకు ప్రతి ఒకరికి కన్నీళ్లు తెప్పిస్తాయి. అయినప్పటికీ దాని ఘాటైన రుచి కారణంగా ఇది ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మిరపకాయ కారం రుచి కారణంగా మీరు వాటికి దూరంగా ఉంటే ఈ రోజు మీరు దాని ప్రయోజనాలను తెలుసుకున్న తర్వాత మిరపకాయలు వాడుతూ ఉంటారు. పచ్చి మిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ రక్తపోటును తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కొన్ని అధ్యయనాలు మిరపకాయలో ఉండే క్యాప్సైసిన్ క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉందని, ఇది క్యాన్సర్ నుండి రక్షించడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. అయితే దీనికి సంబంధించి మరింత పరిశోధన ఇంకా అవసరం. పచ్చి మిరపకాయల్లో క్యాప్సైసిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పచ్చి మిరపకాయల్లో విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా విటమిన్ సి ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే చర్మాన్ని ఆరోగ్యంగా, గాయాలను నయం చేయడంలో సహాయపడుతుంది. పచ్చి మిరపకాయలు గ్యాస్ట్రిక్ జ్యూస్‌ల ఉత్పత్తిని ప్రోత్సహించడం, పోషకాల శోషణను పెంచడం ద్వారా జీర్ణక్రియను



మెరుగుపరచడంలో సహాయపడతాయి. పచ్చి మిరపకాయల వేడి జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కేలరీలను బర్న్ చేయడం ద్వారా బరువు నిర్వహణలో సహాయపడుతుంది. పచ్చి మిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ నొప్పి, మంటను తగ్గిస్తుంది. ఇది కీళ్లనొప్పులు, మైగ్రేన్ వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందించడంలో సహాయపడుతుంది. అదనంగా దాని వేడి ఎండార్ఫిన్ విడుదలను పెంచుతుంది. ఇది నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. పచ్చి మిరపకాయలను తినడం వల్ల సెరోటోనిన్, ఎండార్ఫిన్‌ల విడుదలను ప్రేరేపిస్తుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది.

## స్పైసీ ఫుడ్ ఎక్కువగా తింటే కలిగే నష్టాలు?

స్పైసీ ఫుడ్స్ ని పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. ఎందుకంటే వాటిని అధికంగా తీసుకుంటే మీరు ఖచ్చితంగా చాలా సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కారం, మసాలా ఆహారం ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే సమస్యల గురించి ఖచ్చితంగా తెలుసుకోండి. స్పైసీ ఫుడ్ ఎక్కువ తినడం వల్ల జీర్ణవ్యవస్థకు ఇబ్బందులు ఏర్పడుతాయి. దీని వల్ల అజీర్ణం, గ్యాస్, కడుపు సమస్యలు ఎక్కువగా వస్తాయి. మన జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా పనిచేయడానికి స్పైసీ ఫుడ్స్ తీసుకోవడం పరిమితం చేయడం ముఖ్యం. ఇక స్పైసీ ఫుడ్ తినడం వల్ల మానసిక ఆరోగ్యంపై కూడా గట్టి ప్రభావం పడుతుంది. ఇది మరింత ఒత్తిడి, ఆందోళన ఇంకా



విశ్రాంతికి ఆటంకం కలిగిస్తుంది. అందుకే మానసిక ఆరోగ్యంపై ఎలాంటి దుష్ప్రభావం చూపకుండా స్పైసీ ఫుడ్‌ను పరిమితంగా తీసుకోవడం చాలా మంచిది. ఇక స్పైసీ ఫుడ్‌లో ఎక్కువ ఉప్పు, మసాలాలు ఉంటాయి. దీని కారణంగా బ్లడ్ ప్రెజర్ ఖచ్చితంగా పెరుగుతుంది. మీరు ఇప్పటికే అధిక bp ఉన్న వారు అయితే మిరపకాయలు.. మసాలాలు తీసుకోవడం ఖచ్చితంగా తగ్గించండి. లేకుంటే దీర్ఘకాలంలో ఇది గుండె జబ్బులకు ఖచ్చితంగా దారితీస్తుంది. ఇంకా స్పైసీ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం వల్ల చర్మంలోని తేమ తగ్గి, పొడిబారడంతోపాటు చర్మ సమస్యలు వస్తాయి. కాబట్టి మిరపకాయలు, మసాలాలు పరిమిత పరిమాణంలో మాత్రమే తినడం ఆరోగ్యానికి మంచిది. అలాగే ఘాటైన, మసాలా ఆహారాన్ని ఎక్కువ పరిమాణంలో తినడం వల్ల బరువు పెరుగుతారు. ఇక దీనికి కారణం ఇందులో ఎక్కువ క్యాలరీలు ఉండటమే.. దీన్ని తిన్న తర్వాత కూడా మీకు మరింత ఆకలిగా అనిపిస్తుంది. అందువల్ల బరువు మరింత పెరుగుతారు. ఇంకా ఎక్కువగా మిరపకాయలు, మసాలాలు తినే వారికి పైల్స్ తరచుగా వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీంతోపాటు మిర్చి ఎక్కువ వాడకం వల్ల సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని..కాబట్టి స్పైసి ఫుడ్ తినడం తగ్గించడం మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## రోజుకు ఆరు ఆకులు తింటే రోగాలన్నీ ఆమడ దూరం పారిపోవాల్సిందే..!


చాలా మంది మన ప్రకృతిలో దొరికే ఎన్నో ఆకులు ఇచ్చే ఆరోగ్య ప్రయోజనాలు తెలిసినా, వాటిని తినకుండా అవహేళన చేస్తుంటారు. ఆ ఆకులు భోజనంలో కనిపించాయంటే చాలు పక్కన ఏమాత్రం ఖాదర్ చేయకుండా పక్కన పడేస్తూ ఉంటాము. అవేంటో గుర్తుకు వచ్చాయి కదా అవే కరివేపాకులు. కానీ కరివేపాకులను రోజు కారు చొప్పున తీసుకున్నామంటే మాత్రం ఎన్నో రోగాలకు నివారణ కలిగించుకోవచ్చని ఆహార నిపుణులు కూడా చెబుతున్నారు. కరివేపాకులలో ఆల్కలాయిడ్స్, గ్లైకోసైడ్లు మరియు ఫినోలిక్ వంటి సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు మానవ శరీరంలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. అంతే కాక ఇందులో బీటా కెరొటీన్, విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తాయి. కరివేపాకులు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఈ ఆకులను రోజుకు ఆరు చొప్పున తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం పెరుగుతుంది. ఇందులోని సుగుణాలు అధిక కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్స్ నియంత్రణలో ఉంచడానికి సహాయపడతాయి.



కరివేపాకు రోజూ తీసుకోవడంతో మన మెదడుతో సహా మొత్తం నాడీ వ్యవస్థను ఎటువంటి రోగాల బారిన పడకుండా కాపాడుతుంది. అంతేకాక ఈ ఆకులో ఉన్న శక్తివంతమైన పదార్థం అల్జీమర్స్ వంటి వ్యాధులను దారిచేరకుండా సహాయపడతాయి. మరీ ముఖ్యంగా పిల్లలకు కరివేపాకు తప్పకుండా తినిపించాలి. ఈ ఆకులు కొవ్వును కరిగించడానికి ఇందులోని సుగుణాలు చాలా బాగా పనిచేస్తాయి. అంతే కాక మన శరీరం నుండి విషపూరిత మూలకాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. దానితో అధిక బరువు తగ్గడానికి చాలా బాగా ఉపయోగపడతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కరిఆకులను తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ ఆకులను రోజుకు ఆరు చొప్పున తీసుకోవడంతో ఇందులోని సారం రక్తంలోని అధిక చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. అంతేకాక వేప ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. చిన్నతనం నుంచే కరివేపాకులు తినడం అలవాటు చేయడం వల్ల ఇందులోని బిటాకెరొటీన్ మరియు బీట కెరొటీన్ పుష్కళంగా అంది, జుట్టు ఒత్తుగా, దృఢంగా, మెరుగ్గా పెరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ రోజుకో ఆరు కరివేపాకులు తినడం అలవాటు చేసుకోవడం ఉత్తమం.

## బంగాళదుంపమితంగా తింటే ఇన్ని లాభాలా?

బంగాళదుంప ఆరోగ్యానికి చాలా మంచిది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, పొటాషియం చాలా పుష్కలంగా ఉన్నాయి. ఇవి చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. బంగాళదుంపలో ఫైబర్, విటమిన్ B6, మాంగనీస్ ఇంకా యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇక పీచు ఎక్కువగా ఉండే బంగాళదుంపలను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల జీర్ణక్రియ, పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపడుతుంది. పొటాషియం పుష్కలంగా ఉండే బంగాళదుంపలను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల కూడా ఈజీగా అధిక



రక్తపోటు తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. బంగాళదుంపలు తినడం వల్ల శరీరానికి కావల్సిన శక్తి కూడా అందుతుంది. ఎందుకంటే బంగాళదుంపలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందుకే వీటిని తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వీటిలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. అయితే మీరు రెగ్యులర్ గా హెల్తీ డైట్ ఫాలో అవుతూ, జంక్ ఫుడ్ ఎక్కువగా తీసుకోవడం మానుకోవటం దాంతో పాటు మీ డైట్ లో బంగాళదుంపలను చేర్చుకుంటే..బరువు పెరిగే సమస్య అస్సలు ఉండదని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. బంగాళదుంపలలో ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. అందుకే వీటిని తినడం వల్ల మీ పొట్ట త్వరగా నిండుతుంది. ఇది ఆకలిని తగ్గించడానికి ఇంకా అతిగా తినడం నిరోధించడానికి సహాయపడుతుంది. బంగాళదుంపలు తినడం వల్ల శరీర ఆరోగ్యానికే కాకుండా చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మేలు కలుగుతుంది. వీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉండటం వల్ల చర్మం కాంతివంతంగా, ఆరోగ్యంగా మారుతుంది. అలాగే బంగాళదుంపలు కొవ్వు కణాలను తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి..ఇందులోని ప్రొటినేజ్ ఇన్‌హిబిటర్ 2 అనే ప్రొటీన్ ఎక్కువ ఆకలిని నియంత్రిస్తుంది. అందువల్ల బంగాళదుంపలు కొద్దిమొత్తంలో తిన్నా చాలు ఎక్కువసేపు మీకు ఆకలి కలగకుండా చూస్తుంది. దాని ఫలితంగా తక్కువ ఆహారం తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయపడుతుంది. ఇంకా అలాగే, ఎదిగే పిల్లలు, 30ఏళ్లు వయసు పైబడిన వారు తమ ఆహారంలో బంగాళాదుంపను తప్పక చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఊబకాయం, ఎసిడిటీ, మధుమేహం ఇంకా కీళ్లనొప్పులు వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారు బంగాళదుంపను తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. అయితే ఎప్పుడైనా కూడా బంగాళదుంపను తొక్క తీయకుండా వండాలని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ఎందుకంటే బంగాళదుంప పొట్టులోని పీచు పొట్టను బాగా


## అంజీరాలను ఇలా తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మేలు?

అంజీరాలను పండ్ల రూపంలో తీసుకున్నా లేదాడ్రై ఫ్రూట్స్ రూపంలో తీసుకున్నా ఎలా తీసుకున్నా కూడా మనకు చాలా మేలు కలుగుతుంది. మనకు అంజీరాలు ఏడాది పొడవునా చాలా ఈజీగా లభ్యమవుతాయి. మనం వీటిని ఎంతో కాలంగా మనం ఆహారంలో భాగంగా తీసుకుంటున్నాము. ఇంకా వివిధ రకాల తీపి వంటకాల తయారీలో కూడా వీటిని వాడుతూ ఉంటారు. ఇతర డ్రై ఫ్రూట్స్ లాగే అంజీరాలను కూడా మనం తప్పకుండా ఆహారంగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీటిలో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. అంజీరాల్లో విటమిన్ ఎ, బి6, సి, పొటాషియం, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫైబర్ ఇంకా కార్బోహైడ్రేట్స్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. అంజీరాలను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుంది. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణశక్తి బాగా మెరుగుపడుతుంది. మలబద్దకం సమస్య ఈజీగా తగ్గుతుంది. అలాగే పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు మన దరి చేరుకుండా ఉంటాయి. రక్తహీనతతో బాధపడే వారు అంజీరాలను తీసుకోవడం వల్ల ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ఎందుకంటే వీటిలో ఉండే ఐరన్ రక్తహీనతను తగ్గించడంలో దోహదపడుతుంది. అంజీరాలను తీసుకోవడం వల్ల మనం చాలా ఈజీగా బరువు కూడా తగ్గవచ్చు. అయితే రుచిగా ఉన్నాయని వీటిని ఎక్కువగా తింటే మనం ఖచ్చితంగా వేగంగా బరువు పెరుగుతాము. ఇక గొంతు ఇన్ఫెక్షన్ లతో బాధపడే వారు అంజీరాలను తీసుకోవడం వల్ల ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. అంజీరాలను పేస్ట్ గా చేసి ముఖానికి రాసుకోవడం వల్ల ముఖం చాలా అందంగా, కాంతివంతంగా తయారవుతుంది. అలాగే ఈ పేస్ట్ ను వాపులపై రాయడం వల్ల వాపులు ఈజీగా తగ్గుతాయి. అంజీరాలను తీసుకోవడం వల్ల బీపీ కూడా అదుపులో ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు ధృడంగా ఇంకా బలంగా తయారవుతాయి. అంతేకాకుండా అంజీరాలను తీసుకోవడం వల్ల పురుషుల్లో లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. ప్రతి రోజూ 2 లేదా 3 అంజీరాలను పాల్లలో వేసి రాత్రంతా నానబెట్టాలి. పొద్దున్నే ఈ అంజీరాలను తిని పాలను తాగాలి. ఇలా చేయడం వల్ల పురుషుల్లో లైంగిక సమస్యలు తగ్గి లైంగిక సామర్థ్యం అనేది పెరుగుతుంది. ఈ విధంగా అంజీరాలు మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని వీటిని తప్పకుండా అందరూ ఆహారంగా భాగంగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# అతిపెద్ద ప్లాట్‌ఫాం.. ఎస్ఎస్ఎంబీ 29 ఈవెంట్ కోసం జక్కన్న ప్లాన్ అదిరిందంతే..!




గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి మహేశ్ బాబు కలయికలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గ్లోబ్ ట్రోటర్‌గా ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్వీరాజ్ సుకుమారన్ పోస్టర్ వైరల్ అవుతోంది. జక్కన్న టీం ప్రస్తుతం క్లైమాక్స్ షూట్‌లో బిజీగా ఉన్నట్టు సమాచారం. కాగా ఎస్ఎస్ఎంబీ 29 టీం రామోజీఫిలింసిటీలో టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈవెంట్‌ను ఇదివరకెన్నడూ లేని విధంగా ప్లాన్ చేస్తోంది రాజమౌళి టీం. ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా జక్కన్న తొలిసారి ఈ స్థాయిలో గ్రాండ్ ప్లాన్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు ముందే చెప్పినట్టుగా విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని అర్థమవుతోంది. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈవెంట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో ల్యాండ్ కూడా అయింది ప్రియాంకా చోప్రా. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.





# ‘సైకో సిద్ధార్థ’గా నందు.. ఇవేం బూతులు!

టాలీవుడ్ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా ‘సైకో సిద్ధార్థ’.. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి తాజాగా టీజర్ విడుదల చేశారు. దర్శకుడు వరుణ్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక వంటి వారు నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. తాజాగా విడుదలైన టీజర్‌ను చూస్తుంటే పూర్తిగా యూత్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా బూతులతోనే టీజర్‌ను నింపేశారు. డిసెంబర్ 12న థియేటర్స్‌లోకి సైకో సిద్ధార్థ రానున్నాడు.




# ఓటీటీలో ‘కె- ర్యాంప్’.. అధికారిక ప్రకటన

టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన ‘కె- ర్యాంప్’ ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. దీపావళి పండుగ కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం అందుకుంది. ఇందులో యుక్తి తరేజా, నరేష్ వీకే, సాయి కుమార్, కామ్నా జెఠ్మలానీ తదితరులు నటించారు. తొలిసారిగా డైరెక్టర్‌గా ఛాన్స్ దక్కించుకున్న జైన్స్ నాని ప్రేక్షకులను మెప్పించాడు. ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మించారు. ‘బుర్రపాడు ఎంటర్‌టైనర్’ అంటూ ‘కె- ర్యాంప్’ పోస్టర్‌ను ఆహా తెలుగు ఒక పోస్టర్ విడుదల చేసింది. నవంబర్ 15న ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ. 50 కోట్ల మార్క్‌ను చేరుకుంది. రాజశేఖర్ నటించిన ఆయుధం సినిమాలోని ‘ఇదేమిటమ్మా మాయ మాయ.. మైకం కమ్మిందా.. ఆ ఇంద్రలోకం నిన్ను నన్ను.. ఏకం కమ్మందా’ అనే సాంగ్‌ను కె ర్యాంప్‌లో రీక్రియేట్ చేసి మెప్పించారు. ఈ ఏడాదిలో షోషల్‌మీడియాను షేక్ చేసేలా చాలామంది రీల్స్ చేశారు. గతేడాది దీపావళికి ‘క’ సినిమాతో హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం... ఈ దీపావళికి ‘కె - ర్యాంప్’తో మరో విజయాన్ని దక్కించుకున్నారు. కుమార్ అబ్బవరం(కిరణ్ అబ్బవరం) రిచ్ కిడ్. ఎంసెంట్ ఫెయిల్ అవ్వడమే కాకుండా రోజు తాగుతూ..చిల్లరగా ప్రవర్తిస్తుంటాడు. కొడుకు మీద ప్రేమతో నాన్న(సాయి కుమార్) ఒక్క మాట కూడా అనలేకపోతాడు. జ్యోతిష్యుడు సలహాతో మెడిసిన్ చదివించేందుకు కొడుకును కేరళకు పంపుతాడు. అక్కడ కూడా ఇలాగే తాగుతూ ఎంజాయ్ చేస్తున్న కుమార్.. తొలి చూపులోనే క్లాస్‌మేట్ మెర్సీ(యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు. మెర్సీ కూడా కుమార్‌ని ఇష్టపడుతుంది. ఇద్దరి ఫ్యామిలీకీ వీరి ప్రేమ విషయం చెప్పి పెళ్లి చేసుకోవాలనుకుంటారు. అదే సమయంలో మెర్సికి అరుదైన వ్యాధి పోస్ట్ ట్రామాటిక్ స్టెస్ డిజార్డర్ ఉందనే విషయం తెలుస్తుంది. ఆమెకు ఉన్న వ్యాదితో కుమార్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? మెర్సీకి ఆ వ్యాది ఎలా సోకింది? దాని పరిష్కారం కోసం కుమార్ ఏం చేశాడు? ఈ కథలో నరేశ్ పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.




# ‘చికిరి చికిరి’ సంచలనం

## 24 గంటల్లోనే ఇండియన్ రికార్డ్స్ బ్రేక్..!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ %-% బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ బడ్జెట్ చిత్రం ‘పెద్ది’ ఇప్పటికే మొదటి లుక్, గ్లింప్స్‌తోనే అంచనాలు మించేశాయి. తాజాగా రిలీజ్ అయిన ‘చికిరి చికిరి’ లిరికల్ సాంగ్ మాత్రం అక్షరాలా సంచలనం సృష్టిస్తోంది. శుక్రవారం విడుదలైన ఈ సాంగ్ 24 గంటల్లోనే 46 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యధిక వ్యూస్ అందుకున్న పాటగా కొత్త రికార్డు నెలకొల్పింది. కేవలం 13 గంటల్లోనే 32 మిలియన్ల వ్యూస్ సాధించడం మరో విశేషం. ఈ మాస్ బీట్‌కి సంగీతాన్ని అందించింది ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ.ఆర్. రెహమాన్. ఆయన స్వరాలతో పాటకు కొత్త లెవెల్ ఎనర్జీ వచ్చింది. మోహిత్ చౌహాన్ గాత్రం, బుచ్చిబాబు సాహిత్యం, రెహమాన్ సంగీతం కలసి ప్రేక్షకులను ఊపేస్తున్నాయి. ‘చికిరి చికిరి’లో రామ్ చరణ్ ఎనర్జీకి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఆయన వేసిన మాస్ హుక్ స్టెప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హీరోయిన్ జాన్వీ కపూర్ సోయగాలు, స్టైలిష్ లుక్స్‌తో ఈ పాటకు మరింత అందాన్ని చేర్చాయి. మెగా అభిమానులకే కాకుండా, మ్యూజిక్ లవర్స్‌కి కూడా ఇది ఓ విజువల్ ఫీస్ట్‌గా మారింది. ఈ సాంగ్ విజయంతో ‘పెద్ది’పై అంచనాలు మరింతగా పెరిగిపోయాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమా రేంజ్‌ను మార్చేశాయంటే అతిశయోక్తి కాదు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. మార్చి 27, 2026న ఈ భారీ పాన్ ఇండియా మూవీ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి పాటను ‘మోహిత్ చౌహన్’ పాడారు. నవంబర్ 7న విడుదలైన ఈ పాటకు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. పక్కా రూరల్ బీట్ తో రహమాన్ అందించిన మ్యూజిక్ కి ఆడియన్స్ తెగ ఫిదా అయ్యారు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాట వైబ్స్ వినిపిస్తున్నాయి. ఆలాగే, పాటలో రామ్ చరణ్ వేసిన గ్రేస్ ఫుల్ స్టెప్స్, జాన్వీ అందాలు అయితే నెక్ట్స్ లెవల్ అనే చెప్పాలి. దీంతో, ఈ పాటను రిపీట్ మోడ్లో వినేస్తున్నారు ఆడియన్స్. అయితే, ఈ నేపథ్యంలోనే సరికొత్త రికార్డ్స్ క్రియేట్ చేస్తోంది చికిరి సాంగ్. పెద్ది సినిమా నుంచి వచ్చిన మొదటిపాటకే ఈ రేంజ్ లో రెస్పాన్స్ రావడం పట్ల పెద్ది మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మెగా ఫ్యాన్స్ కూడా హ్యాపీ ఫీలవుతున్నారు.



# నా ప్రియుడి కోసం తూటాకైనా ఎదురెళ్తా..

సోషల్ మీడియాలో ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా టాక్ చూస్తుంటే రష్మిక మందన్నా ఖాతాలో మరో హిట్టు పడినట్లే కనిపిస్తోంది! మొన్నటివరకు థామా, ఇప్పుడు ది గర్ల్‌ఫ్రెండ్‌తో మంచి జోష్ మీదుంది. వీటన్నింటికన్నాముందు విజయ్ దేవరకొండ తో ఎంగేజ్‌మెంట్ న్యూస్‌తో వార్తల్లోకెక్కింది. తాజాగా ఓ చిట్‌చాట్‌లో తన భాగస్వామికి ఉండాల్సిన లక్షణాల గురించి మాట్లాడింది రష్మిక. ‘నిజాయితీగా చెప్పాలంటే నా భాగస్వామికి నన్ను లోతుగా అర్థం చేసుకునే శక్తి ఉండాలి. ప్రతి విషయాన్ని నావైపు నుంచి ఆలోచించి అవగాహన చేసుకోగలగాలి. పరిస్థితులను దాటుకుంటూ అన్నింటినీ అర్థం చేసుకుంటే చాలు. మనిషి మంచివాడై ఉండాలి. నాకోసం యుద్ధం చేయడానికి కూడా వెనుకాడనివాడై ఉండాలి. అలాంటి మనిషి కోసం నేను తూటాకైనా ఎదురెళ్తాను’ అని రష్మిక చెప్పుకొచ్చింది. డేటింగ్, పెళ్లి గురించి మాట్లాడుతూ.. యానిమేషన్ క్యారెక్టర్ నరుటోతో డేట్‌కు వెళ్తా.. విజయ్ దేవరకొండను పెళ్లి చేసుకుంటా.. అని చెప్పుకొచ్చింది. రష్మిక- విజయ్ అక్టోబర్‌లో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనప్పటికీ పరోక్షంగా దానిగురించి మాట్లాడుతూనే ఉన్నారు. వీరి పెళ్లి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఉండనున్నట్లు తెలుస్తోంది. వీళ్లిద్దరూ గీతా గోవిందం, డియర్ కామ్రేట్ చిత్రాల్లో జంటగా నటించారు.

# కృత్రిమ మేధతో విద్యలో నూతన ఆవిష్కరణలు

## -సైన్స్ క్లబ్ అధ్యక్షులు వి. వంశీ కృష్ణ



ప్రొద్దుటూరు, నవంబర్ 09, (వుదయం ప్రతినిధి): కృత్రిమ మేధతో విద్యలో నూతన ఆవిష్కరణలు సాధ్యమని సర్ సి.వి. రామన్ సైన్స్ క్లబ్ సైన్స్ క్లబ్ అధ్యక్షులు వి. వంశీ కృష్ణ తెలిపారు. ఆదివారం సర్ సి.వి. రామన్ సైన్స్ క్లబ్, ప్రొద్దుటూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వై. వి. యస్. మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రొద్దుటూరులో సైన్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన చాపాడు ఎంఈఓ-2 వంశీ కృష్ణ మాట్లాడుతూ, సైన్స్ అభివృద్ధికి కృతిమ మేధ ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. క్లబ్ గౌరవాధ్యక్షులు గోపినాథ్ రెడ్డి, విజయ భాస్కర్ మాట్లాడుతూ, ఎఐ సాంకేతికత విద్యా రంగానికి మేలుచేస్తోందని వివరించారు. రవి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి ఉపాధ్యాయుడు కృత్రిమ మేధ సాయంతో బోధనలో సృజనాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ బోటనీ, రిసోర్స్ పర్సన్ డాక్టర్ వి.వి. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ గామా యాప్, చాట్‌జిపిటి, విజిల్ ఏఐ" వంటి యాప్‌ల ద్వారా కృత్రిమ మేధను వినియోగించి బోధనను మరింత సులభంగా, అర్థవంతంగా చేయడం పై సమగ్ర అవగాహన కల్పించారు. సైన్స్ క్లబ్ సెక్రటరీ బి. అల్లా బకష్ మాట్లాడుతూ, సైన్స్ క్లబ్ కార్యక్రమాలను ప్రతి పాఠశాలలో వినియోగించుకుని, ఏఐ ఫలితాలను విద్యార్థులకు అందించాలియని అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులతో పాటు ఇతర సబ్జెక్టుల ఉపాధ్యాయులూ పాల్గొని బోధనలో ఎఐ వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. మొత్తం 50 మంది ఉపాధ్యాయులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తైక్వాండో ద్వారా ఆలోచనా విధానం, స్వీయ క్రమశిక్షణ,ఆత్మ విశ్వాసం పెంపొందించుకోవచ్చు

## -షేక్ ఫయాజ్ అహమ్మద్,హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్



కర్నూలు,నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జి, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన కర్నూలు శివారు ప్రాంతం,ఎస్.ఎన్.ఎ. నగర్,హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఆదివారం 41వ కర్నూలు జిల్లా తైక్వాండో ఛాంపియన్ షిప్-2025 పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ అహమ్మద్,కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డి.ఎంబిలాల్ బాషా హాజరయ్యారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నా రు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ షేక్ ఫయాజ్ అహమ్మద్ మాట్లాడుతూ తైక్వాండో ద్వారా విద్యార్థులకు శారీరకంగా,మానసికంగా దృఢత్వం ఉంటుందని అన్నారు. స్పోర్ట్స్ కోటాలో కూడా క్రీకడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందన్నారు. తైక్వాండో అనేది ఒక కొరియన్ యుద్ధకళ,దక్షిణ కొరియా జాతీయ క్రీడగా చెప్పవచ్చు. కొరియాలో అనేక అంతర్యుద్ధాలు,జీవిత కష్టాల కారణంగా ప్రజలు స్వీయ-రక్షణ సాధనంగా దీనిని సృష్టించారు. సిడ్నీలో జరిగిన 2000 ఒలింపిక్ క్రీడలలో ఇది అధికారిక ఒలింపిక్ క్రీడగా మారగలిగింది. ఇది కేవలం యుద్ధ కళ కంటే ఎక్కువ. కాబట్టి ఇది కేవలం చేయి,పాదా ల ద్వారా పోరాటం మాత్రమే కాదు. శరీరం ఇంకా మనస్సు మధ్య సమతుల్యత శిక్షణ ద్వారా విద్యార్థి ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ,శారీరక ఆరోగ్యం,సమన్వయం, ఆత్మరక్షణను పెంపొందించుకోవచ్చు అని వారు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డి.ఎంబిలాల్ బాషా మాట్లాడుతూ తైక్వాండో ఇతర ఆసియా యుద్ధ కళలతో అనేక సారూప్యతలను పంచుకున్న ప్పటికీ,ఇది అనేక కీలక అంశాలలో వాటికి భిన్నంగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 40మిలియన్లకుపైగా అథ్లెట్లు డైనమిక్ ఫుల్-కాంటాక్ట్ పోటీ క్రీడలో శిక్షణ పొందుతున్నారు. తైక్వాండో కిక్కింగ్ టెక్నిక్‌లకు ప్రాధాన్యతనిస్తుంది అన్నారు. ఇది దక్షిణాది శైలుల పోరాట/మార్షల్ ఆర్ట్స్ కరాటే లేదా కుంగ్ ఫూ నుండి వేరు చేస్తుంది. కరాటే దృఢమైన స్థితిగతులు,శక్తి,బలంపై ఎక్కువ దృష్టి పెడుతుంది అని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 15,16 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి హాజరైన కోచ్ లు,విద్యార్థులు,తల్లితండ్రులు,పాత్రికేయులకు అభినందనలు తెలియచేశారు. అనంతరం విద్యార్థులకు పోటీలు జరిపా రు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా కోచ్ లు,200మంది విద్యార్థు లు,తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల పర్యవేక్షణ

## -ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 25 వార్డులో 10 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన సిసి రోడ్ డ్రైనేజ్ అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పనులు నాణ్యతతో చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగిత్యాల జిల్లాకు 62.50 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని అతి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు పూర్తి చేయిస్తామన్నారు పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారంగా ప్రణాళిక బద్దంగా పనులు చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు అధికారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బేబీ జైన్ అష్రఫ్ కు గోల్డ్ మెడల్




హైదరాబాద్, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): గచ్చిబౌలి లోని ఏట్రియం మాల్ లో న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్ లో నేడు జరిగాయి. ఒక సంవత్సరపు వయస్సుగల పిల్లలకు నిర్వహించిన బేబీ క్రాలింగ్ రేసులో బేబీ సయ్యద్ జైన్ అష్రఫ్ మొదటి స్థానం దక్కించుకుని గోల్డ్ మెడల్ పొందాడు. ఈ బాబు డా.జావేద్ అష్రఫ్ మరియు డా. షాహీరాల పుత్రుడు. రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సయ్యద్ ఖాజా మొహిద్దీన్, గోల్కొండ ఏసీపి సయ్యద్ ఫయాజ్ ల మనవడు. జైన్ అష్రఫ్ బాబు గతంలో కూడ 3 నెలల వయస్సులో నిర్వహించిన వెల్ బేబీ షో లో ప్రథమ బహుమతి దక్కించుకున్నాడు. ఇతను ఆరోగ్యంగా మరియు చురుగ్గా ఉండంతో ఇతర శిశువులకు స్ఫూర్తిగా నిలిచాడు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

## -ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



చీరాల ,నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని త్వరితగతిన పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్యనూ పెండింగ్‌లో ఉంచకూడదని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశించారు. ఆదివారం ఇంకొల్లు, మార్టూరు ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఏలూరి పర్యటించారు. మండల స్థాయి అధికారుల పరిధిలో లేని సమస్యల పరిష్కారానికి తక్షణమే పై అధికారులకు పంపి చర్యలు తీసుకొనేలా చూడాలని ఆయన సూచించారు. గ్రామాలలో ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలు, అభ్యర్థనలను స్వయంగా స్వీకరించారు. స్థానికుల సమస్యలను విని వెంటనే సంబంధిత శాఖల అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి అవసరమైన సూచనలు ఇచ్చారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు , డ్రైన్ ల నిర్మాణానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజలకు చేరువగా ఉండి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను తీర్చడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. గ్రామాల్లో రోడ్లు, సైడ్ డ్రెయిన్లు, విద్యుత్, సంక్షేమ పథకాల లబ్ధిదారుల సమస్యలను పరిశీలించి తక్షణ పరిష్కారం కోసం బాధ్యులకు దిశానిర్దేశం చేశారు. ఎక్కువ సమయం తీసుకునే అర్జీలను ట్రాక్ చేసి పరిష్కారం వచ్చే వరకు ప్రజలకు సమాచారం అందించాలని అధికారులను ఆయన కోరారు. పర్యటనలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త విక్రమ్ నారాయణ,ఇంకొల్లు మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బోడెంపూడి సుబ్బారావు, కర్రి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సురభి నవీన్ కుమార్



కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా యూసుఫ్ గూడ డివిజన్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న యూసుఫ్ గూడ డివిజన్ ప్రభారీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ యూసుఫ్ గూడ డివిజన్ ప్రభారీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ తో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం కు రాజీ లేని పోరాటం

## సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్



జగిత్యాల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా 5వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన హరి అశోక్ కుమార్ ను సీనియర్ సిటీజన్స్ పెన్షనర్స్ టీబీసీ జేఏసి సంఘాల ప్రతినిధులు సన్మానించారు ఆదివారం జిల్లా సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ బిసీ ల సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పిసీ హన్మంత్ రెడ్డి కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు టీబీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్ వివిధ సంఘాల నాయకులు పి అశోక్ రావు బి రాజేశ్వర్ భూమాచారి కస్తూరి శ్రీమంజరి గంగం జలజ బొబ్బటి కరుణ సింగం పద్మ తదితరుల పాల్గొన్నారు

# కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి




చింతూరు,నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని సిఐటియు నాయకులు తెలిపారు ఆదివారం చింతూరు మండల 9వ మహాసభ కీ సిఐటియూ జెండా ని సీనియర్ నాయకులు చింత రాంబాబు జెండాను ఆవిష్కరించడం జరిగింది అనంతరం మహాసభ లో సభ్యులందరూ పాల్గొన్నారు. చింతూరు మండల 9వ మండలం మహాసభ కి ముఖ్య అతిథులుగా సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు అనంతరం మహాసభను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనం అమలు చేసే దాంట్లో . కార్మికుల పట్ల చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వ సంస్థలనే ఆదుకోవాలి. కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలి. ఇన్సూరెన్స్ కల్పించాలి. కార్మికులకు అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. సిఐటియు అఖిల భారత మహాసభలు మన రాష్ట్రం విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 1 2 3 4 తేదీలలో జాతీయ మహాసభలు జరుగుతున్నాయి దేశంలో ఉన్నటువంటి కార్మికు మేధవులందరూ కూడా ఈ మహాసభలో పాల్గొని భవిష్యత్తు కార్యచరణ చర్చించుకోవడం జరుగుతుంది అలానే ఈనెల 16 17 తేదీల్లో సిఐటియు రంపచోడవరం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కార్మికులను పిలుపునిచ్చారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ఎన్నికలు ఇక ముందు కార్మికులకు అనేక హామీలు ఇచ్చారు హామీలన్నీ కూడా అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ సంస్థలన్నీ కాపాడుకోవాలి. అన్నారు. ఈ మహాసభలో సీఐటీయూ మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్. సిఐటియు మండల కమిటీ సభ్యులు కారం సుబ్బారావు. గొర్రె లక్ష్మయ్య. రవ్వ వీరమ్మ. కుంజ రామరాజు. సోడి సుబ్బారావు. నక్క సురేష్. కుంజా లక్ష్మి. మడకం రాములమ్మ. పుల్లయ్య. తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని మండల మహాసభ ఎన్నుకోవడం జరిగింది. 29 మందితో నూతన కమిటీ ఎన్నికై ఈ కమిటీకి కన్వీనర్ గా పొడియం లక్ష్మణ్ కో కన్వీనర్ గా కారం సుబ్బారావు ఎన్నికయ్యారు.

# ఏఐఎస్ఎఫ్ బస్సు జాతకు కర్నూలు లో స్వాగతం పలికిన నాయకులు

## -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జి.వలరాజు, బందెల నాసర్ జీ



కర్నూలు,నవంబర్ 9 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న బస్సు జాత ఆదివారం కర్నూలుకు చేరుకుంది. ఈ సందర్భంగా బస్సు జాతకు ఏఐఎస్ఎఫ్ నాయకులు పూలమాలలు వేసి, స్వాగతాలు పలికారు. అనంతరం ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జి.వలరాజు, బందెల నాసర్ జీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేకంగా వార్డెన్,కుక్,కమాటి ఖాళీగా ఉన్నాయని,వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ ఛార్జీలు లేక, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందడం లేదని అన్నారు. వసతిగృహాల మెనూ చూడడానికి, చూడముచ్చట గున్న అమలు చేసేందుకు కష్టంగా ఉందని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వార్డెన్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో నారా లోకేష్ గారు మేము అధికారంలోకి వస్తే మెస్,కాస్మోటిక్ ఛార్జీలను పెంచుతామని, వసతి గృహాలో నిలపైన సమస్యలన్నీటిని కూడా పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, నేటికీ సంక్షేమ వసతి విద్యార్థుల ఆర్తనాధాలను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహాలకు సొంతభవనాలు లేక, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారని, వాటి బిల్లులు ప్రభుత్వం చెల్లించడంలో జాప్యం చేస్తుందని అన్నారు. ఏఐఎస్ఎఫ్ గా రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో పర్యటిస్తే, సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని అన్నారు. ఒకే వార్డెన్ కు అదనంగా రెండు,మూడు వసతిగృహాలకు బాధ్యతలు అప్పగించడం ద్వారా, విద్యార్థులకు సమస్యలు వస్తే, చెప్పుకునేందుకు వార్డెన్లు కూడా అందుబాటులో లేరని అన్నారు. కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మస్తాన్,ఫణీంద్ర,చలపతి, నాగభూషణం, గర్ల్స్ కమిటీ నాయకురాలు హరిత,రాష్ట్ర నాయకులు యశ్వంత్,మాధవ్, అమర్,అభి, జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సోమన్న,షాబీర్ భాష, జిల్లా కార్యదర్శి శరత్ కుమార్, నగర కార్యదర్శి అశోక్,మధు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సర్వరోగ నివారణ స్వర్ణపాశన

## -స్వర్ణ ప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు

## -చిన్నపిల్లలకు అమృతంలా స్వర్గప్రాశన పని చేస్తుంది

## -స్వర్ణప్రాశనను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లలు సద్వినియోగం చేసుకోండి

## -డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్




కోరుట్ల నవంబర్ 09 (వుదయం ప్రతినిధి) సర్వరోగ నివారణ కి స్వర్ణ ప్రాశన ఎంతగానో ఉపయోగపడుతుందని కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల కోరుట్ల ఆయుర్వేదిక్ హెల్త్ కేర్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణ ప్రాశన శిబిరాన్ని ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున నిర్వహిస్తుంటామని ఈ స్వర్ణప్రాశన చుక్కలను పుట్టిన మొదటి నెల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు వినియోగిస్తున్నారు స్వర్ణప్రాశన వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా మేధస్సు జ్ఞాపకశక్తి గ్రహించే శక్తి మెరుగుపరుస్తుందని శారీరక బలం సత్తువత పెంచుతుంది రోగ నిరోధక శక్తిని మొత్తం పెరుగుదలను పెంచుతుంది శరీర కణజాలాలను పునరుజీవింపజేస్తుంది తరచుగా వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తుంది వెచ్చదనం జీర్ణక్రియ ఆకలి ప్రోత్సహిస్తుంది ఇట్టి స్వర్ణ పాషణ శిబిరాన్ని తేదీ 11 11 2025 మంగళవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన వినియోగించుకోవడం వల్ల తరచుగా వచ్చే జలుబు దగ్గుబారిన పడటం జీర్ణక్రియ అవస్థలు ఇమ్యూనిటీ తగ్గడం ఆకలి మందగించి సరిగా ఆహారం తీసుకోకపోవడం జ్ఞాపకశక్తి మందగించడం మానసిక శారీరక ఎదుగుదల లేకపోవడం లాంటి పిల్లలకు స్వర్ణప్రాశన అమృతంలా పని చేస్తుందని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు తెలిపారు ఈ స్వర్ణప్రాశన చుక్కలు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున వేయడం జరుగుతుందని కావున ఇట్టి సదవకాశాన్ని కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గంప లక్ష్మి డాక్టర్ నరేష్ లు కోరారు

# ధర్మపురిలో వైభవంగా కార్తీక మాస గోదావరి మహా హారతి

- ప్రకృతిని దేవునిగా ఆరాధించే సంప్రదాయమే హిందూ ధర్మం
- గోదావరి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉంది
- గోదావరి మహా హారతిని తిలకించి తరించిన భక్తజనం







ధర్మపురి,నవంబర్ 09(వుదయం విలేకరి): ప్రకృతిని దేవునిగా ఆరాధించే సనాతన సాంప్ర దాయం హిందూ ధర్మంలో ఉందని ప్రకృతిని కాపా డుకునే బాధ్యత మానవాలిపై ఉందని గోదావరి మహా హారతి వ్యవస్థాపక అధ్యక్షుడు పొలసాని. మురళీధర్ రావు అన్నారు.ఆది వారం ధర్మపురి గోదావరి నది తీరాన దామెర.రాంసుధాకర్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన మహా హారతి కార్యక్రమం నిర్వహిం చగా ముఖ్య అతిధిగా శ్రీ శ్రీ శ్రీ వైరాగ్య శిఖామణి అవధూత మహరాజ్,శ్రీ శ్రీ శ్రీ మహా మండలేశ్వర్ డా.సిద్దేశ్వర నందగిరి మహరాజ్, పీఠాధిపతులు శ్రీ శ్రీ దత్తగిరి మహరాజ్,వైదిక స్మార్త జ్యోతిష్య పౌరాణికులు బ్రహ్మ శ్రీ పాలేపు.భరత్ శర్మ,పొలసాని. మురళీ ధర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ధర్మపురిలో మహా హారతిలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ప్రపంచ దేశాలలో గోవులను **పూజించే ఏకైక సంస్కృతి భారత దేశంలోనే** ఉందన్నారు.దేశంలో హిందూ దేవలయాలపై దాడులు జరుగు తున్నాయని ప్రభుత్వం వాటిని అరికట్టేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.దేశంలో ముస్లిం, క్రిస్టియన్లు హిందూ మతం నుండి మత మార్పిడి చెందిన వారే కాబట్టి రిజర్వేషన్లు తగ్గించా లని కోరారు.మురళీధర్ రావు మాట్లా డుతూ గోదావరి జీవనది అని సామాజిక సాంస్కృతిక ఆధ్యాత్మిక జీవనాన్ని పునర్ని ర్మించడమే ధ్యేయంగా హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, గోదావరి నదికి కార్తీక మాసంలో హారతి ఇవ్వడం శుభసూ చకంగా అభివ ర్ణించారు. గోదావరి హారతిని రాజకీయాలకు పార్టీలకు అతీతంగా నిర్వహి స్తున్నామన్నారు. గోదావరి నిర్మలం గా పవిత్రంగా ఉ న్నపుడే,ఔన్నత్యం కొనసాగితే , మానవాళి మనుగడ ఉంటుంద న్నారు.కార్తీక మాసంలో దీపాలు వెలిగించి హారతి ఇవ్వడం తో సత్ఫలితాలు పొందుతారని, మానవాళి నదుల ను అపవిత్రం చేయకుండా కాపాడు కోవాలని సూచించారు.2012 నుండి ప్రారం భమైన గోదావరి హారతి ప్రతీ ఏటా నిర్వహిస్తున్నా మన్నారు. గోదావరి పవిత్రతను కాపాడు కోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందని అన్నారు.ప్రతీ మండ లం లో గోశాలలను ఏర్పాటు చేసి వాటిని సంరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని కోరారు.అనంతరం ఆదివాసీ నృత్య కళా నికేతన్ కరీంనగర్ వారిచే అంత ర్జాతీయ కళాకారులు,భారత కళా ప్రపూర్ణ డా.నటరాజ రామకృష్ణ శిష్యులు కళాతపస్వి రతన్ కుమార్ బృదంచే పేరిణి నృత్యం,ప్రాచీన ఆలయ సంప్ర దాయం ప్రకారం కుంభంతో హారతి ప్రారంభించి పుష్పాంజలి సమర్పించారు.అనంతరం ఆలయ ఆగమ శాస్త్రం ప్రకారం నాట్యం చేశారు.అనంతరం సంగీత దర్శకుడు కొంటికల.లక్ష్మణ్ రచించిన గోదావరి హారతి పాటను మురళీధర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి.వీరగోపాల్,రాష్ట్ర కమిషనర్ బల్గురి.సంతోష్ రావు,రాష్ట్ర కార్యదర్శి దామెర.రాంసుధాకర్ రావు,రాష్ట్ర సంయుక్త కార్య దర్శి క్యాతం.వెంక టరమణ,బలమూరి.సంతోష్ రావు,రాష్ట్ర నాయకులు శేర్.నర్సింగరావు,బండా రు.లక్ష్మణ్, పిల్లి శ్రీనివాస్,సంగెపు.గంగారాం,బెజ్జ రపు.లవణ్,సంగి.నరసయ్య, రాంబాబు,గాజు భాస్కర్,దివిటీ శ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి. సత్తెమ్మ,పలువురు బిజెపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న

## భీమ్ భాయి ఆదివాసి మహిళా సహకార సంఘం

## ఇప్పపువ్వు లడ్డూల ఉత్పత్తితో వార్షికంగా రూ 1 27 కోట్ల టర్నోవర్

### – అభినందించిన మంత్రి సీతక్క





హైదరాబాద్, నవంబర్ 09 (వుదయం ప్రతినిధి): మహిళల ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం చేయూతగా ఉంటున్నది. అందులో భాగంగా ఆదివాసీ గిరిజన మహిళల సంపూర్ణ ఆర్థిక చేకూర్పుకు ఉట్నూర్ ఐ టి డి ఎ నైపున్యాభివృద్ధి విభాగం ద్వారా కృషి చేస్తున్నది.ఆరోగ్యసంరక్షణలో ప్రకృతిసిద్ధంగా లభించే ఆహార పదార్ధాలకు ప్రాధాన్యత పెరుగుతున్నది. అందులో ఆదివాసీ గిరిజనుల జీవన విధానంలో అత్యంత పోషక విలువలున్న ఇప్పపువ్వు కు చాలా విశిష్ఠత ఉ ంది. స్వయం సహాయక సంఘాలతో ఆదివాసీ గిరిజన మహిళలు ఆర్థిక అక్షరాస్యత సాధించారు. వారికి ప్రకృతిసిద్ధంగా లభిస్తున్న ఇప్పపువ్వు తో లడ్డూల తయారిపై మహారాష్ట్ర లోని యవత్మాల్ జిల్లాకు 12 మందిని పంపి, శిక్షణ ఇప్పించారు. ఉట్నూర్ లో రూ 40 లక్షల వ్యయంతో నెలకొల్పిన ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ కు ట్రైకార్
నుండి సబ్సిడీగా 60% ఇచ్చారు. 30% బ్యాంకు రుణం కాగా, మహిళల వాటాగా 10% భరించడం జరిగింది. ఇప్పపువ్వు లడ్డుల తయారిలో జాతీయ పోషకాహార సంస్థ నిపుణులు నిర్దేశించిన ప్రమాణాలు ప్రకారం ఇప్పపువ్వు కు పల్లీలు, నువ్వులు,బెల్లం, కాజు, ఎండు ద్రాక్ష లను కలిపి,సన్ ఫ్లవర్ ఆయిల్ తో రుచి నాణ్యత, పోషక విలువలుండే లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ పదార్ధాలను స్థానికంగా హెూల్ సేల్ షాప్స్ నుండి తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం మార్చి నెలలో లభించే ఇప్పపువ్వు ను ఉమ్మడి ఆదిలాబాద్ ముఖ్యంగా కుమరం భీం-ఆసిఫాబాద్ జిల్లా నుండి ఆదివాసీ గిరిజనుల నుండి దాదాపు 150 క్వింటాళ్ళును
సేకరించి, ఐ టి డి ఎ గోడౌన్ లో నిల్వ చేస్తున్నారు. దాదాపు వంద కుటుంబాలు ఇప్పపువ్వు సేకరణ ద్వారా లబ్ధిపొందుతున్నాయి.

గిరిజన పోషణ మిత్ర పధకం కింద పోషక విలువలున్న ఇప్పపువ్వు లడ్డులను ఉట్నూర్ ఐ టి డి ఎ పరిధిలోని 77 ఆశ్రమ పాఠశాలలకు ప్రతి నెలా 2,300 కిలోలను సరఫరా చేస్తున్నారు. ఓపెన్ మార్కెట్ లో ప్రతి నెలా 900 కిలోల లడ్డూలు విక్రయిస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలకు కిలో రూ. 320/- చొప్పున, ఓపెన్ మార్కెట్ లో కిలో రూ 360/- చొప్పున విక్రయిస్తున్నారు. హైదరాబాద్ శిల్పరామం లోని ఇందిరా మహిళా శక్తి కేంద్రం లో ఒకటి, బాలాపూర్ లో ఒక ఇప్పపువ్వు లడ్డు విక్రయ కేంద్రం ఏర్పాటుచేశారు. శిల్పారామం లో వారానికి 15 కిలోలు, బాలాపూర్ లో వారానికి 25 కిలోల ఇప్పపువ్వు లడ్డులు విక్రయం అవుతున్నాయి. ఆదివాసీ గిరిజనులే ఇక్కడ ఇప్పపువ్వు లడ్డులు అమ్ముతున్నారు. అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా దర్బార్ సందర్భంగా ఐ టి డి ఎ ప్రాంగణంలో ఒక స్టాల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పపువ్వు లడ్డూలు తయారీ,విక్రయం ద్వారా వార్షికంగా రూ. 1 కోటి 27 లక్షలు టర్నో వర్ సాధించినట్లు

భీం భాయి ఆదివాసీ మహిళా సహకార సంఘం నిర్వాహకురాలు భగూ భాయి తెలిపారు. తద్వారా తమ సంఘం కు ప్రతి నెలా రూ 3 లక్షలు లబ్ది చేకూరుతున్నట్లు ఆమె తెలిపారు. ఉట్నూర్ లో పర్యటించిన సందర్భంగా ఆదివాసీ మహిళల సాధికారతను తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీ, గ్రామీణాభివృద్ధి %ఢ% మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ( సీతక్క), ఆదివాసీ మహిళలను అభిందించారు. మహిళల కృషిని, ఆర్థిక స్వావలంబన గురించి మన్ కీ బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రస్తావించారు. గిరిజన ప్రాంతంలోని సహజ వనరుల
ఆధారిత జీవనోపాధి పెంపుదలకు, ఐ టి డి ఎ చేపట్టిన ఆదివాసీ మహిళా సాధికారతకు ఇదొక ప్రతీకగా ఎదుగుతున్నది.

# రోజూ ఈ డ్రింక్స్ తాగేస్తున్నారా..?



మన ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా చర్మాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. చెడు జీవనశైలి కారణంగా చర్మంపై అనేక రకాల సమస్యలు మొదలవుతాయి. ఈ రోజుల్లో మార్కెట్‌లో లభించే చిప్స్, బర్గర్‌లు, పిజ్జాల ట్రెండ్ బాగా పెరిగిపోయింది. కార్బోనేటేడ్ డ్రింక్స్ లేకుండా వాటి రుచి అసంపూర్ణంగా కనిపిస్తుంది. అదే సమయంలో వేసవిలో సోడా పానీయాలు, కార్బోనేటేడ్ పానీయాల వినియోగం పెరుగుతుంది. వీటి కారణంగా మన చర్మం ఆరోగ్యాన్ని విస్మరించడం ప్రారంభిస్తుంది. ఈ రోజు మనం కార్బోనేటేడ్ పానీయాల వల్ల చర్మానికి కలిగే హాని గురించి తెలుసుకుందాం..! కార్బోనేటేడ్, సోడా పానీయాలలో చక్కెర చాలా ఉంటుంది. ఇది మన ఆరోగ్యానికి ఎంత హాని చేస్తుందో మనందరికీ తెలుసు. అదే సమయంలో చక్కెర వినియోగం చర్మంపై చాలా ప్రతికూల ప్రభావాన్ని కలిగి ఉంటుంది. దీని కారణంగా చర్మం నిర్జీవంగా, వాపుగా కనిపించడం ప్రారంభమవుతుంది. కార్బోనేటేడ్ డ్రింక్స్ నిరంతరం తీసుకోవడం వల్ల చర్మం పొడిబారుతుంది. దీని నిరంతర వినియోగం వల్ల చర్మం డీహైడ్రేట్ అవుతుంది. ఇటువంటి పరిస్థితిలో సాధారణ నీటి వినియోగం మన చర్మానికి మెరుపును అందించడంలో సహాయపడుతుంది. కార్బోనేటేడ్ డ్రింక్స్‌లో ఉండే చక్కెర డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. కార్బోనేటేడ్ పానీయాల వినియోగం హార్మోన్ల ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది మొటిమలకు కారణమవుతుంది. ఇటువంటి పరిస్థితిలో కార్బోనేటేడ్ డ్రింక్స్ అధికంగా తాగడం వల్ల మొటిమల సమస్య వస్తుంది. కార్బోనేటేడ్ పానీయాల నిరంతర వినియోగం శరీరంలో మంటను కలిగిస్తుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని అడ్డుకుంటుంది. చక్కెర, కెఫిన్ రెండూ చర్మం వృద్ధాప్యానికి దోహదపడతాయి. మీరు మీ చర్మాన్ని యవ్వనంగా ఉ ంచుకోవాలనుకుంటే మీరు సోడా, కార్బోనేటేడ్ డ్రింక్స్ తాగడం మానేయాలి.

# వెల్లుల్లి ఆరోగ్య ప్రయోజనాలు..?



వింటర్ సీజన్‌లో వెల్లుల్లి తీసుకోవడం చాలా మేలు చేస్తుంది. మంచి చేసే లక్షణాలు వెల్లుల్లిలో చాలా ఉన్నాయి. ఇవి జలుబు, ఫ్లూ వంటి వ్యాధులతో పోరాడడంలో, నివారించడంలో సహాయపడతాయి. చలికాలంలో రోజూ ఒక వెల్లుల్లి రెబ్బను తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అనేక వ్యాధులను నివారిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వెల్లుల్లి తినడం వల్ల శరీరంలో యాంటీ ఆక్సిడెంట్లు పెరిగి కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. రక్తాన్ని పలుచగా చేసి ధమనులను ఆరోగ్యంగా ఉంచుతుంది. కాబట్టి శీతాకాలంలో వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలు సర్వసాధారణం. మారుతున్న వాతావరణం పిల్లలు, పెద్దలకు సంక్రమణ ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ వెల్లుల్లిని ఆహారంలో క్రమం తప్పకుండా తీసుకుంటే ఈ సమస్యలను దూరం చేసుకోవచ్చు. వెల్లుల్లి సహజంగా యాంటీవైరల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ లక్షణాల వల్ల వెల్లుల్లిని తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి చట్నీ, కూరగాయలలో వెల్లుల్లిని జోడించడం లేదా పచ్చి వెల్లుల్లి రెబ్బలు తినడం, ఇవన్నీ మీ రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా జలుబు, దగ్గును దూరం చేయడంలో సహాయపడతాయి. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉ న్నాయి. ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచి, చలిని తగ్గిస్తుంది. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకు వెచ్చదనాన్ని తెస్తుంది. జలుబు నుండి ఉ పశమనం అందిస్తుంది. అందువల్ల వెల్లుల్లిని వంటలో ఉపయోగించడం లేదా చలికాలంలో పచ్చి వెల్లుల్లి తినడం వల్ల శరీరానికి జలుబు నుండి ఉపశమనం లభిస్తుంది. చలిని నివారించడానికి ఇది సహజమైన మార్గం. చలికాలంలో శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. ఈ సీజన్‌లో వైరస్‌లు, బ్యాక్టీరియాలు యాక్టివ్‌గా మారడం వల్ల జలుబు, దగ్గు, జ్వరం వంటి వ్యాధులు వస్తాయి. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలను కలిగి ఉన్న అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఈ లక్షణాలు శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కాబట్టి చలికాలంలో వెల్లుల్లిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది.

# చలికాలంలో రన్నింగ్ చేస్తే బోలెడు ప్రయోజనాలు..!

శీతాకాలం మొదలైంది. ఈ సమయంలో వ్యాయామం కోసం మిమ్మల్ని మీరు సిద్ధం చేసుకోవడం ఒక పని అవుతుంది. శీతాకాలంలో చాలా ఆహార ఎంపికలు ఉంటాయి. వాటిని నియంత్రించకపోతే బరువు పెరగడం ప్రారంభమవుతుంది. బరువు పెరగడం అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలకు కారణం కావచ్చు. అయితే ఫిట్‌గా ఉండాలంటే జిమ్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు. రన్నింగ్, జాగింగ్, వాకింగ్ వంటి పరికరాలు లేకుండా చేసే వ్యాయామాలు మీకు ఎక్కువ ప్రయోజనాలను అందిస్తాయి. వింటర్ సీజన్‌లో రన్నింగ్ ఎలా ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం. ఒక అధ్యయనం ప్రకారం.. వేసవిలో కంటే శీతాకాలంలో థర్మల్ సెన్సేషన్ స్థాయి దాదాపు 32 శాతం ఎక్కువ. థర్మల్ సెన్సేషన్ లెవెల్ అంటే చలికాలంలో నడుస్తున్నప్పుడు మీ కంఫర్ట్ లెవెల్ పెరుగుతుంది. అంటే చలికాలంలో పరుగు సులువుగా ఉంటుంది. మీరు త్వరగా అలసిపోరు. అయితే వేసవిలో మీరు కాసేపు పరుగెత్తిన తర్వాత ఊపిరి పీల్చుకోవడం ప్రారంభిస్తారు. వింటర్ సీజన్‌లో శరీరాన్ని వేడెక్కించుకోవడానికి రన్నింగ్ కంటే మెరుగైన ఎంపిక మరొకటి ఉండదు. ఈ సీజన్‌లో చెమటలు పట్టడం తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ సమస్య ఉండదు. అయితే నడుస్తున్నప్పుడు శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల మీకు చలిగా అనిపించదు. రన్నింగ్.. గుండె తన పనిని మెరుగ్గా చేయడానికి సహాయపడుతుందని పరిశోధనలో వెల్లడైంది. రోజూ కొంత సమయం పరుగెత్తడం వల్ల కరోనరీ హార్ట్ డిసీజ్ వచ్చే అవకాశాలు దాదాపు 30 నుంచి 40 శాతం తగ్గుతాయి. స్ట్రోక్ వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయి. చలికాలంలో పరిగెత్తేటప్పుడు నిండుగా దుస్తులు ధరించాలి. చాలా చలిగా ఉన్నప్పుడు క్యాప్ మొదలైనవి ఉపయోగించాలి. నడుస్తున్నప్పుడు మీకు అనుగుణంగా ఉన్న బూట్లు మాత్రమే ధరించండి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.